కాఫీని ప్రేమించేవారికి ఒక నవ్వుసారం-
సిరిటోన్
అప్పుడు మనోహరమైన కాఫీకి
కూడ అలవ్వుతుంది!
సిరిటోన్ పుష్కలమైన
కాఫీ కూడ అలవ్వుతుంది.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

303189

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 304

విజయవాడ, శుక్రవారం 7-2-1969 THE ANDHRA PATRIKA ఉదయం ₹.** 8 పుటలు : 12 పైసలు

కె.వార్
ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
తెల్లవెంట్రుకలు రాలకుండుట
శిరస్సును చల్లగా నుంచును

ఆంధ్రసిబ్బంది సమస్యపై తెలంగాణా నాయకులతో ముఖ్యమంత్రి చర్చలు

తరలింపు లేకుండా ఉన్నవారికి కొత్తఉద్యోగాలసృష్టికియత్నం

అన్ని పార్టీలవారితో కూడా సమాలోచనలు: ముల్కీ సడలింపుకై కేంద్రాన్ని కోరే అవకాశం

హైకోర్టు తీర్పు వచ్చేవరకు తుది నిర్ణయం వాయిదా వేసినట్టు ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 6:

తెలంగాణాలో ఉన్న ఆంధ్ర సిబ్బందిని ఆంధ్ర ప్రాంతంలోకి తరలించకుండా అక్కడే కొత్త ఉద్యోగాలు వారికి ఏర్పాటు చేసే విషయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం మధ్యాహ్నం ఆరుగురు నిలయంలో తెలంగాణా నాయకులతో సమాలోచనలు చేశారు.

రాత్రి రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు బసలో తెలంగాణాలోని అన్ని పార్టీల నాయకులు యీ మాచనను మొదట ఆలోచన చేశారు.

ఆ సమావేశానికి శ్రీయుతులు రాజబహదూర్‌గౌడ్, వై. వి. కృష్ణారావు, వి. రామారావు, ఎ. లక్ష్మీనారాయణ, జి. చొక్కారావు, వెంగళరావు, నూకల రామచంద్రారెడ్డి, కె. రాజమల్లు, వి. నరసింగరావు, ఎ. వాసుదేవరావు ప్రభృతులు హాజరయినారు. నేటి ఉదయం ముఖ్యమంత్రి బసలో జరిగిన సమావేశానికి రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, సహకారమంత్రి శ్రీ విజయభాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు, శ్రీ పి. నరసింగరావు, శ్రీ ఎ. వాసుదేవరావు, శ్రీ కమాలుద్దీన్ హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు, అడ్వకేట్‌జనరల్ శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. ఏ పరిష్కారమైనా అటు పక్షనాయకులు ఇటు ప్రభుత్వం ఒప్పుకున్నట్లయితే అమలు చేయవచ్చునని, ఉభయ ప్రాంతాల ప్రజలలో సామరస్య వాతావరణం ఏర్పడాలంటే ఒక మధ్యేమార్గం అవసరం అని ఉభయ ప్రాంతాల నాయకులు గుర్తిస్తూన్న పరిస్థితి వచ్చింది. తెలంగాణాలో పని చేస్తున్న ఆంధ్ర ఉద్యోగులు తమ ప్రాంతానికే వెళ్ళి పోదలచిన పక్షంలో ఆటువంటి ఏర్పాటు అధికంగా కోరే వారికి మాత్రం చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

తెలంగాణాలో ఉన్న ఆంధ్ర ఉద్యోగులను ఆంధ్రప్రాంతానికి తరలించకుండా తెలంగాణాలోనే వారి వారి ఉద్యోగాలలో కొనసాగించే పక్షంలో ముల్కీ నిబంధనలు మార్చవలసి వుంటుందని, అందుకు కేంద్రప్రభుత్వానికి వ్రాయవలసి ఉంటుందని, అయితే వేరే ఉద్యోగాలు తెలంగాణాలోనే సృష్టించేటట్లయితే అందుకు అయే ఖర్చు ఎవరు భరించవలసి ఉంటుందనే విషయం కూడా చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

నేటి మధ్యాహ్నం జరిగిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో తెలంగాణా ప్రాంతంనుండి వెళ్లిపోవలసిన దాదాపు 4000 మంది ఆంధ్ర సిబ్బంది కుటుంబాల ఇబ్బందుల దృష్ట్యా

(మిగతా 8 వ పేజీలో)

ముల్కీ నిబంధనపై రిట్ దరఖాస్తు

హైకోర్టులో రెండవరోజు విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : తెలంగాణా ప్రాంతంలోని క్రింది తరగతి ఉద్యోగులకు అమలులో ఉన్న నివాస పరిధి నిబంధనలు రాజ్యాంగబద్ధమనీ, చట్టసమ్మతమైనవనీ రాష్ట్ర అడ్వకేటు జనరల్ నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదించారు.

తెలంగాణా ప్రాంతంలో అమలులో ఉన్న ముల్కీ నిబంధనలు, జీవోల ప్రభుత్వం జారీ చేసిన జిఓలు ఉత్తర్వులు చెల్లవంటూ దాఖలు చేయబడిన రిట్ దరఖాస్తుపై హైకోర్టులో జరుగుతున్న విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ శ్రీ బి.వి. సుబ్రహ్మణ్యం వాదించారు.

నిజాం ప్రభుత్వంలో అమలులో ఉన్న నిబంధనలు, హైదరాబాద్ రాష్ట్రప్రభుత్వంలో అమలులో ఉన్న నిబంధనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ అనంతరం వేటి వేటికి అమలులో ఉన్నాయి. వీటి ప్రకారం ఎప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో ఉద్యోగాలు కోరేవారు తెలంగాణా ప్రాంతంలో 15 సంవత్సరాలు తప్పనిసరిగా నివాసం ఉండి తీరాలి అని శ్రీ సుబ్రహ్మణ్యం వాదించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఒక్కసారిగా నిజాం ప్రభుత్వంలో ఉద్యోగులు ఉద్యోగాలు పోయి, తిరిగి నియమింపబడినట్లు కాదు. వారి ఉద్యోగాలు, తత్సంబంధ నిబంధనలు కొనసాగుతూనే ఉన్నాయి. కనుక 15 సంవత్సరాల నివాస నిబంధనకూడా చట్టసమ్మతమేనని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 35 (బి) నిబంధన ప్రకారం ఈ నిబంధనలు కొనసాగించడానికి వీలున్నదని అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

అంతకుముందు అర్జీదారుల తరపున శ్రీ పి.ఎ. చౌదరీ తమ వాదనను కొనసాగిస్తూ కొందరు నాయకులు చేసిన నిర్ణయం

(మిగతా 8 వ పేజీలో)

తెలంగాణా అభివృద్ధి కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతనే త్వరితగతి మంత్రి జె. వి. ఉదాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 6

తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిని పూర్తి చేయడం ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాతనే జరిగిందని కిసాన్ సంఘ్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తమ ఆదివారం బాడ్ పల్లి పర్యటనలో ప్రజలకు తెలియచేశారు.

మూడు నాలుగు తేదీలలో ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు సమైక్యంగా కలసి కట్టుగాను వ్యవహరించవలసిన అవసరాన్ని విశదీకరించడానికి శ్రీ నరసింగరావు ఈ పర్యటన జరిపారు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధి విషయంలో కొన్ని లోపాలు లేకపోలేదన్నారు. అయితే ఈ లోపాలను ప్రభుత్వం సర్దుబాటు చేస్తుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

గ్రామాలలో ఆంధ్రులపై ఎలాంటి ద్వేషం తమకు గోచరించలేదని ఆయన తమ పర్యటనానుభవాలను వివరిస్తూ చెప్పారు. పట్టణాలలో మధ్యతరగతి వారు కొంత చిక్కు కలుగుతున్నదన్నారు. ఉభయ ప్రాంతాల మధ్య ద్వేషం తగ్గిస్తున్నదన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో చాలామంది పరిస్థితి ప్రశాంతంగానే ఉందని ఆయన విలేకరులతో చెప్పారు. జిల్లాలోని ఆంధ్ర కుటుంబాలను సరామర్శించడమేకాక తాము స్థానిక విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు, పురప్రముఖుల సంఘ సభ్యులు, పంచాయతీ సర్పంచులు కార్మికసంఘాల నాయకుల సమావేశాలు ఏర్పాటు చేశారు. వాటిలో చాలా పరిస్థితిని వివరించారు శ్రీ నరసింగరావు అన్నారు.

జిల్లాలోని ఆంధ్ర కుటుంబాలకు ధైర్యం కలిగించారు.

కొన్ని చోట్ల అడాలమాన్న కలహాల ద్వారా అందిని తప్పుడు సమాచారంపై ప్రజలు పెడ దోవను పడుతున్నారన్నారు. అలాంటి ప్రచారం ద్వారా పెడ త్రోవన పడవద్దని ప్రజలను తాను కోరడం జరిగిందన్నారు.

పోలీసు కాల్పులకు దారితీసిన రామకృష్ణాపురం సంఘటనలను ప్రస్తావిస్తూ తమకు అందిన సమాచారం రీత్యా రామగుండంలోని కొందరు కార్మికులు [illegible] ఏర్పాటు చేసారు.

కొత్తగా ఏమీ ఒప్పుకోలేదు

అఖిలపక్ష నిర్ణయాలపై ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6: "ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం పెద్దమనుషులు చేసుకున్న ఒప్పందం విషయంలో ఉన్న షరతులు అమలు చేయడంలో 12 ఏళ్లుగా జరిగిన లోపాలు సవరించడానికి జనవరి 19న అఖిల పక్ష నాయకుల సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ఆ పెద్ద మనుషుల ఒప్పందంలో అంగీకరించిన వాటికి మించి నేను ఒప్పుకున్న రాయితీ ఒక్కటికూడా లేదు" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఖైరతాబాద్ సాయంత్రం 'ఆనంద నిలయం' లో అఖిలపక్ష నాయకుల సమావేశానంతరం పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఆ పెద్దమనుషుల ఒప్పందం జరిగిన నాటికి తాను మంత్రిగానైనా, ఆ జాబితాలో ఒకరుగానైనా లేనని ముఖ్యమంత్రి వివరించారు.

పెద్ద మనుషుల ఒప్పందంపై సంతకం చేసినవారిలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ నీలం సంజీవరెడ్డి, శ్రీ గౌతు లచ్చన్న, స్వర్గీయ అల్లూరి సత్యనారాయణరాజు, స్వర్గీయ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, శ్రీ జె.వి. నరసింగరావు ఉన్నారు.

1400 మంది అరెస్టు

తెలంగాణా బంధోళ సందర్భంగా

హైదరాబాద్, ఫిబ్రవరి 6: [illegible] సాగుతున్న తెలంగాణా ఆందోళన సందర్భంలో ఇప్పటికి సుమారు 1400 మందిని అరెస్టు చేసినట్టు రాష్ట్ర పోలీసు కేంద్రం [illegible] ద్వారా తెలియజేస్తోంది.

[illegible] జిల్లాలో మరి రెండు పోట్లు [illegible] హైదరాబాద్, డోర్నకల్‌లలో నిషేధ ఉత్తర్వులు జారీ చేశారు. ఆందోళన సాగుతున్న ప్రాంతాలకు [illegible] నిషేధాజ్ఞలు అమలులో వున్నాయి.

పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ [illegible] జలగం వేణు శ్రీక్షేత్రం వెళ్ళారు. అక్కడ ఈ సమస్య [illegible] జరిగాయి. ఆయన అక్కడి పరిస్థితిని సమీక్షించి, తిరుపతి [illegible]

[illegible] తదితర అల్లరినాయకులు తిరు [illegible] భద్రతా ఏర్పాటు [illegible] చేసారు.

రాష్ట్రం మొత్తం మీద సుమారు రెండు వారాల్లో ఎక్కడా ఏలాంటి సంఘటన జరగలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు నేడు విలేకరులతో చెప్పారు.

రాష్ట్ర ఉన్నతాధికారుల సమావేశంలో రాష్ట్రంలో పరిస్థితిని ప్రధాన కార్యదర్శి నేడు సమీక్ష చేశారు.

శ్రీ కామరాజ్ బెంగుళూరు ప్రయాణం

మద్రాసు, ఫిబ్రవరి 6 : శ్రీ కామరాజ్ రేపు ఉదయం కొరంగుళూరు వెళ్ళి సాయంకాలానికి మద్రాసుకు తిరిగి వస్తారు. ఆయన శ్రీ విజలింగప్పతో తాను కేంద్ర మంత్రి వర్గంలో చేరగల అవకాశాలను గురించి సమాలోచనలు జరుపుతారు.



ఆమరణ నిరాహార దీక్ష: భుట్టో నిర్ణయం

అత్యవసర పరిస్థితి రద్దుకు విజ్ఞప్తి

లాహోర్ (పాకిస్తాన్), ఫిబ్రవరి 6.

1965 లో భారతదేశంతో యుద్ధం జరిగినప్పటినుండి పాకిస్తాన్‌లో అమలులో వున్న అత్యవసర పరిస్థితిని తొలగించిన్నట్లయితే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ జె. ఎ. భుట్టో నిర్ణయించుకొన్నారు.

శ్రీ భుట్టో పార్టీకి చెందిన ప్రముఖ సభ్యులొకరు ఈ విషయాన్ని గత రాత్రి ఇక్కడ వెల్లడించారు.

వామపక్ష పీపుల్స్ పార్టీ అధ్యక్షుడయిన శ్రీ భుట్టో అత్యవసర చట్టాలక్రింద సరిహద్దులనుంచి నిర్బంధంలో వున్నారు.

పాకిస్తాన్ అధ్యక్షపదవికి తాను గట్టి ప్రత్యర్థినని అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ భయపడినందువల్లనే తనను నిర్బంధించడం జరిగిందని శ్రీ భుట్టో లాహోర్ హైకోర్టులో వాదించిన కొద్ది గంటలకే ఆయన నిరాహార దీక్ష ఉద్దేశం వెలిబడిచేయబడింది.

శ్రీ భుట్టో హైకోర్టుకు ఒక అఫిడవిట్‌ను అందచేస్తూ 1965 భారత్, పాక్ యుద్ధం సమయంలోనూ, ఆ తర్వాతనూ తనకూ, అధ్యక్షునికి మధ్య తీవ్ర విభేదాలు ఉత్పన్నమైనాయని పేర్కొన్నారు.

తాను మంత్రివర్గంలో నుంచి వైదొలగే ముందు అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తనను పిలిచి పారిస్‌లో లేదా యితరత్రా రాయబారిగా వేస్తానని చెప్పారని అందుకుతాను నిరాకరించానని, దనిపై రాజకీయాలలో దిగితే చిక్కులకు లోనుకాగలవని హెచ్చరించారని శ్రీ భుట్టో తెలిపారు.

యుద్ధ పరిమాణ, తాష్కెంట్ ప్రకటనలను రాజకీయ సమస్యగా రూపొందించకుండా తనను నిరోధించడానికి, 1970 లో అధ్యక్ష పదవికి పోటీ చేయబోనని నాలుగు సంవత్సరాల క్రితమే హామీని పొందడానికి ఈరెండున్నర సంవత్సరాలలో ప్రభుత్వం దీర్ఘకాలంగా ప్రయత్నం చేసిన అనేక చర్యలు తీసుకొన్నదని ఆయన చెప్పారు.

పశ్చిమపాకిస్తాన్‌లో అల్లర్లను తాను ప్రోత్సహించానన్న అధికార ఆరోపణను ఆయన ఖండించారు.

పీపుల్స్ పార్టీ నాయకుడు డాక్టర్ ముబాషిర్ హాసన్ లాహోర్‌లో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిని రద్దు చేసేందుకు అయూబ్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం నిరాహార దీక్ష చేసే విషయాన్ని గురించి శ్రీ భుట్టో తీవ్రంగా ఆలోచిస్తున్నారన్నారు.

శ్రీ భుట్టో ఆమరణ నిరాహారదీక్షకు నిర్ణయించుకొన్నారని మొదట చెప్పిన శ్రీ హాసన్ ఆ తర్వాత వివరణ యిస్తూ శ్రీ భుట్టోయింకా ఈ విషయమై పరిశీలిస్తున్నారన్నారు.

తాను జైలులో వుండగానే అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో రాజ్యాంగ సంస్కరణలకు సంబంధించిన కోర్కెలపై ఇతర రాజకీయ పక్షాలు ఒక అంగీకారానికి రావడానికే వీలు లేకుండా చేయడానికి శ్రీ భుట్టో ఒత్తిడి ఉద్దేశించబడినట్లు అనుమానాలు భావిస్తున్నారు.

62 సంవత్సరాల వయస్సు గల అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పర్యటనకు సేనిన ప్రతిపాదన ప్రతిపక్షంలో నీలిక్కలు తేవడానికి ఉద్దేశించబడిందని డాక్టర్ హాసన్ పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

(3 వ కాలం తరువాయి)

మధ్యేమార్గం ఏమైనా వున్నదా అని ఆలోచించారు.

హైకోర్టు తీర్పు వచ్చేవరకు ఎట్టి నిర్ణయం చేసుకొనడానికి వీలుపడదని ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

నేటి సమావేశం గురించి తాను చెప్పగలిగింది ఏమీలేదని ముఖ్యమంత్రి విలేకరులకు చెప్పారు.

మధ్యాహ్నం సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితోపాటు మంత్రులు శ్రీయుతులు వి. బి. రాజు, జె. వి. నరసింగరావు, ఎన్. వెంకటరామారావు, కె. విజయభాస్కరరెడ్డి, కొండాలక్ష్మణ్ బాపూజీ, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు, శ్రీ జలగం వెంగళరావు, శ్రీ ముకర్రం ముహిద్దీన్, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ నందూరి సుబ్బారావు, శ్రీ అళ్ళ వాత సూర్యారావు, శ్రీ పి. రామారావు, శ్రీ లింగారావు, శ్రీ పి. నర్సారెడ్డి, శ్రీ [illegible], శ్రీ మూలబలరామచంద్రారెడ్డి, శ్రీ [illegible] అహమ్మద్, శ్రీ కోట పున్నయ్య, శ్రీ పి. నరసింగరావు, శ్రీ వనిశెట్ల గోపాలకృష్ణయ్య ప్రభృతులు హాజరైనారు.

సమావేశం దాదాపు 3 గంటలపాటు కొనసాగింది.

విద్యార్థులతో సమావేశం

విద్యార్థి సంఘ ప్రతినిధులు [illegible] కలుసుకుంటే, ఏ సమస్యనైనా పరిష్కరించడానికి తాము సిద్ధమేనని ముఖ్యమంత్రి [illegible] తెలిపారు.

కృష్ణా - గోదావరి లోయలో చమురు గనులు

బరోడా, ఫిబ్రవరి 6: క్రిష్ణా గోదావరి లోయలలో చమురు లభ్యమయే అవకాశాలు విశేషంగా ఉన్నట్లు ఇటీవల ఇక్కడ జరిగిన పెట్రోలియం విషయాలమీద పరిశోధనలకు సంబంధించిన సమావేశంలో [illegible] పెట్రోలు, సహజ వాయువుల సంపదను నిన్న [illegible] వివరించారు.

ఈ సమావేశానికి సాంకేతిక నిపుణులు, భూగర్భశాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు హాజరైనారు.

ఈ ప్రాంతాల్లో భూగర్భ పరిశోధనల వివరాలను గురించి, అంకలేశ్వర, కాంబే, కలోల్, మెహసానా చమురు గనుల ప్రాంతాల్లో రిజర్వాయర్ అంచనాలను గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు.

జైపూర్, ఫిబ్రవరి 6: విదేశాలకి రహస్యాలు అందజేస్తున్నారన్న ఆరోపణలపై భాటిండాకు సమీపంలో గత సోమవారంనాడు ఒక స్త్రీతో సహా ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారినుంచి అనేక పంతనులు, సమాచారాలు, రహదారులకు సంబంధించిన పటాలను పోలీసులు వశపరుచుకున్నారు.

పరిశ్రమలకు సాంకేతిక సలహా

దేశీయ సంస్థలనుంచే పొందాలని మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:

దేశంలోని ఏ పరిశ్రమలో నైనా భాగస్వాములుగా వుండే విదేశీ సహకారులకు వీలయినంతవరకు కీలకమైన సలహాదారుల ఉద్యోగాలను యివ్వరాదన్న ప్రభుత్వం కృతనిశ్చయాన్ని పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

సలహా సంప్రతింపుల సేవలలో స్వయం సమృద్ధి అనే అంశంపై పార్లమెంటు మూడు గంటల గోష్ఠికి శ్రీ అహ్మద్ ప్రారంభోపన్యాసం చేశారు.

ఆయా పథకాలలో విదేశసంస్థలతో పాటు భారతీయం సహించే భారతీయ సంస్థలు పథకం అమలుకోసం ఇంజనీరింగు సంబంధమైన సలహాలను పొందడానికి భారతీయ సలహా సంప్రతింపు సంస్థల సేవలనే వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు.

విదేశసంస్థ సలహా, సంప్రతింపులు అవసరమైన సందర్భాలలో కూడా ప్రాథమిక స్థాయి దాటులు భారతీయులే అందుబాటులో వుండాలని ఆయన ప్రకటించారు.

భారత ఇంజనీరింగ్ సంస్థ నిర్వహిస్తున్న ఈ గోష్ఠికి విధాన రచయితలు, పరిశ్రమల నిర్వాహకులు, శాస్త్రజ్ఞులు, సలహాదారులు పాల్గొన్నారు. సంస్థల ప్రతినిధులు 150 మంది హాజరయ్యారు.

శ్రీ అహ్మద్ తన ప్రసంగంలో మాట్లాడుతూ ఒక కార్మికునికి కనీసం పరికరాలతో కర్మాగారాలు, కర్మాగారం స్థాపనలో సహకరించేందుకు ఇంజనీరింగ్ సంస్థలు స్థానికకార్మికులకు అవసరమైన సమాచారాలను అందజేసినట్లయితే దేశం లాభపడుతుందని, తద్వారా దేశానికి పొదుపు, పరిస్థితి బాగా వుండగా కర్మాగారాలకు కావలసిన పెట్టుబడి యంత్ర సామగ్రి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న సందర్భాలు వున్నాయని అన్నారు.

అత్యవసరమైన సందర్భాలలో సాంకేతిక సహాయాన్ని విదేశాలనుంచి పొందవలసిన అవసరం వున్నదని ఆయన అంగీకరిస్తూ దేశీయమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని దెబ్బకొట్టే విధంగా అవసరమైన దోరణిలో విదేశీ సాంకేతిక సహాయాన్ని పొందడం పూర్తిగా భిన్నతర కరమన్నారు. ఇంజనీరింగు పరిజ్ఞానానికి సంబంధించి పరిశోధనా దేశీ సహాయాన్ని పొందినట్లయితే, అనేక దశాబ్దాలుగా పేరుపొందిన విదేశీ సంస్థలకు అనుమతి ఇచ్చినట్లయితే, దేశంలో ఏర్పడిన సెక్కు భారతీయ సాంకేతిక సలహా సంస్థల మనగడ కష్టం కాగలదని ఆయన అన్నారు.

అరువు తెచ్చుకున్న సాంకేతిక పరిజ్ఞానం మూలంగా ఏ దేశమూ పరిపక్వమైన స్వయం పోషకమైన పారిశ్రామిక విధానాన్ని ఏర్పరచుకోజాలదని ఆయన చెప్పారు.

భారతీయ పరిశోధనా సంస్థలు, ఇంజనీరింగ్ సలహా సంస్థల తమ పరిపక్వతనూ అనుభవాన్ని పరిశీలించుకోవేందుకు ఒక కార్యక్రమ పథకాన్ని, ఏర్పాటుచేయాలని మంత్రి సూచించారు.

దేశంలో సలహా సంస్థల [illegible] వాటి సేవల వినియోగానికి మర్యాదగల [illegible] ప్రస్తావిస్తూ తమ సేవలను [illegible] [illegible] ఆయన అన్నారు.

[illegible] ఆయన అన్నారు.

ఆరువు తెచ్చుకున్న సాంకేతిక పరిజ్ఞానం మూలంగా ఏ దేశమూ పరిపక్వమైన స్వయం పోషకమైన పారిశ్రామిక విధానాన్ని ఏర్పరచుకోజాలదని ఆయన చెప్పారు.

భారతీయ పరిశోధనా సంస్థలు, ఇంజనీరింగ్ సలహా సంస్థల తమ పరిపక్వతనూ అనుభవాన్నీ పరిశీలించుకోవేందుకు ఒక కార్యక్రమ పథకాన్ని, ఏర్పాటుచేయాలని మంత్రి సూచించారు.

దేశంలో సలహా సంస్థల [illegible] వాటి సేవల వినియోగానికి మర్యాదగల [illegible] ప్రస్తావిస్తూ తమ సేవలను [illegible] [illegible] ఆయన అన్నారు.

[illegible] ఇంజనీరింగ్ సంస్థలు [illegible] ఉపకరణాలకు [illegible] [illegible] ఇంజనీరింగ్ సంస్థలు [illegible] రావాలనుకోడా వారు అడగిస్తున్నారని పేర్కొనబడింది.

అయితే ప్రస్తుత పరిస్థితులు [illegible] రాజ్యాంగపు అనుసరించి పార్లమెంటుకు [illegible] ఉన్నది. అందువల్ల [illegible] [illegible] దత్తం చేసిన తీరాలి ఉన్నది.

పశ్చిమాసియాపై 4 ఉగ్ర రాజ్యాల సమావేశం

ఫ్రాన్సు ప్రతిపాదనకు అమెరికా సమ్మతి

న్యూయార్క్‌లో లాంఛనంగా సంభాషణలు

న్యూయార్క్, ఫిబ్రవరి 6:

పశ్చిమాసియా సమస్యపై సోవియెట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్సులతో అమెరికా నిన్న లాంఛనంగా సంభాషణలు ప్రారంభించినదని అమెరికా వర్గాలవారు చెప్పారు.

పశ్చిమాసియా పరిస్థితి [illegible] దానికి భద్రతామండలి పరిధిలో [illegible] రాజ్యాల సమావేశపులు జరపాలని ఫ్రాన్సు చేసిన ప్రతిపాదనను అమెరికా నిన్న సూత్రప్రాయంగా ఆమోదించింది.

ఫ్రెంచి ప్రతిపాదనకు అమెరికా ప్రభుత్వ సమాధానాన్ని విదేశాంగవ మంత్రి [illegible] రోజర్స్ నిన్న వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి చార్లెస్ లూసెట్‌కు అందజేశారు.

భద్రతామండలిలో అమెరికా ప్రతినిధి శ్రీ యోస్టు [illegible] మాట్లాడుతూ సమస్యా పరిష్కారంలో సంబంధిత పక్షాలు [illegible] ఏర్పరచుకోవాలని [illegible] సమావేశం ఏర్పాటు [illegible] [illegible] అన్నారని తెలియచేశారు.

[illegible] ప్రధానమంత్రి ఉఫాలట్, ఆయన ప్రత్యేక దూత డర్ గుస్టార్ జారింగ్ [illegible] వచ్చారని, వారి డాక్టర్ జారింగ్ [illegible] చర్చలలో పాల్గొనాలని [illegible] [illegible] ఆహ్వానించారు.

[illegible] ఆయన ప్రకటించారు.

[illegible] ఆయన అన్నారు.

[illegible] ఆయన అన్నారు.

[illegible] ఆయన అన్న

రిజిస్ట్రేషన్

ట్రేడ్ మార్కులు— పేరు — పేటెంట్లు— డిజైనులు— కళల —పాటలు నిటి బ్యూంటి కాంపిటిషన్లకై ఆల్ ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకు మాతో సంప్రదించండి. వివరములు ఉచితముగా తెలిపెదము.
L. R. SWAMI Teynampet, Madras—18 తేదీ 443629

హోమియోపతి
ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి సైద్ధాంతికపై పుస్తకాలు బ్యూనస్ ఇవ్వబడును. సైద్ధాంతికయుక్తమైన ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషన్‌ను సంపాదించి నంసిద్ధులగుట కలదు. యిది మిక్కిలి ఉపయోగమైనది. వివరములకు తెలుగు ప్రాస్పెక్టస్ కొఱకు ఈ క్రింద యడ్రసు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, 6, స్ట్రింగర్ వీధి, మద్రాసు-1.

భారత ప్రభుత్వము
తంతి తపాలా శాఖ

విజయవాడ యందలి హెచ్‌పిఓ కాంపౌండ్‌నందు సైకిల్ షెడ్ మరియు వసతి శాఖను నిర్మించుటకై అయిటము రేటు కీడ్ టెండర్లు ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్, (పి & టి) హౌస్, నెం. 3—4—829, బర్కట్‌పుర, హైదరాబాద్—27 (ఆం. ప్ర) వారిచే 11—2—1969 తేదీ వరకు దాఖలు చేయుకోరబడుచున్నవి. ఎస్టిమేటు అరిదు రు. 52,945. టెండరు ఫారము అరిదు రు. 5/—. ఇతర వివరము కు తేదీ 5—2—1969 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ మాడగోరడమైనది.
davp -710(614)/68

ఆంధ్ర ప్రదేశ్
స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

ఈ క్రింద వివరించినవనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి మా పరింటెండింగు ఇంజనీరు, ట్రాన్సమిషన్ లైన్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, కడప వారిచే ట్రిప్లికేటులో సీల్డు టెండర్లు ఆండుకొనబడును సదరు కవరు పైన "ఉక్కు టవరు భాగములు మరియు, ఎ. సి. ఎస్. ఆర్. (డబ్బులు వగైరా వంటి ఇతర లైన్ సామగ్రి రవాణా పనులకు టెండరు—ఆఖరుతేది 20 2—69 ధరావతు వివ. నెం.——తేది——గల (దాఖలు బరచబడినది. టెండర్లను తెరిచు సమయములో టెండర్లు నిబంధనలు పాటించబడినవి మాత్రమే అని వ్రాసి పంపవలెను.

(1) మూర్చల డిపార్టుమెంటు స్టోర్సు నుండి కడప డిపార్టుమెంటు స్టోర్సుకు (సుమారు బరువు 370 మెట్రిక్ టన్నులు.)

(2) సైలాన్ కాపర్ (నాగార్జునసాగర్) స్టోర్సు నుండి కడప డిపార్టుమెంటు స్టోర్సుకు (సుమారు బరువు 20 మెట్రిక్ టన్నులు.)

టెండర్లు పంపుకొనుటకు టెండరు స్పెసిఫికేషన్ కాపీలు, సెట్టు ఒకటికి రు. 5-15 (సెట్టు చొప్పునే) కొనుగా లేక ఎం.ఓ.గా పిఓ అకౌంటెంట్, ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఎల్. సి. వర్కిల్, కడప, వారిచేత వెల్లించి, యీ ఆఫీసునుండి పొందినచ్చును. ఇతర విధముల చేయబడు చెల్లింపులు అంగీకరింపబడవు. తేది 18 2-69 వరకు మాత్రమే పనిదినములందు ఆఫీసు పనివేళలో పొందవచ్చును. సదరు తేది దాటిన తరువాత దాఖలగు టెండరు స్పెసిఫికేషన్ అభ్యర్థనలు నిరాకరింపబడును.

పోస్టల్ ఆలస్యములోనూ, టెండరు స్పెసిఫికేషనులు టెండరరు పొందుటలో కలిగిన ఆలస్యము కు యీ ఆఫీసు యేమాత్రం బాధ్యత వహించదు.

టెండర్లు తేది 20-2-1969 సా॥ 3 గంటలవరకు మాత్రమే అందుకొనబడును. ఆదేదినము సా॥ 4 గంటలకు ఆ సమయములో హాజరైయుండు టెండరర్లు లేక వారి అధికారముపొందిన ప్రతినిధులెయెదుట టెండర్లు తెరువబడును.

పైన తెలిపిన ఆఖరు తేదీ, మరియు వేళకు తరువాత దాఖలగు టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

శంభో మోహన్‌లాల్,
పోస్ట్: 221 సూపరింటెండింగ్ ఇంజనీరు,
తంతి: 'Tralicon' టి.ఎల్.సి.వర్కిల్, కడప.

యండగండి గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు

R O C No 250/68 Dated 4 2 1969

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం తాలూకా యండగండి గ్రామ పంచాయితీ పరిధిలో దిగువ సదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు యండగండి గ్రామ పంచాయితీ ఆఫీసువద్ద 14—2—1969వ తేదీ మధ్యాహ్నం 2—00 గంటలకు యీ దిగువ సంతకము చేసినవారిచేగాని వారిఅనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. సదరు టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షములో అదేరోజున మధ్యాహ్నము 3—00 గంటలకు తెరువబడును. మిగిలిన వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు	ధరావత్తు
		రు.	రు.
1.	యండగండి గ్రామ పంచాయితీ ఆఫీసు భవన నిర్మాణము.	38,000/—	950/—
2.	తూర్పు చెర్వు అవుట్ లెట్‌ను R. C C. తూరలుతో బిగించి బాగు చేయుట.	1,000/—	25/—

గిడుతూరి మాధవ రావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
యండగండి గ్రామ పంచాయితీ.

జ్యోతిషము

12 వెలకు జాతకము రు. 2. ప్రశ్నలు 3 రు. 2. పూర్తి పేరు, జాబు వ్రాసిన చైనా, తేది తెలిసిన పాటును.
హనుమాన్ జ్యోతిషాలయము, 2వ లైన వల్లూరి వారి తోట, గుంటూరు—2.

మినహాయి అనుమతము

మోడి—మెషినులు హైర్—వర్కర్స్ పద్ధతుల మీద లభించును. ముందుగా మొదటి వాయిదాచెల్లించవక్కర్లేదు. "అయిదు ఏండ్లు" కాలములో— వెలకు/మూడు వెలకు/ ఆరు వెలకు ఒక మారు వంతున చెల్లించవచ్చును. అన్ని సెక్యూరిటీ అవసరము— లేదు— వెల్డింగ్ ట్రాన్సుఫార్మర్లు— డ్రిల్లింగులు— గ్రైండర్లు, పింటింగు, కటింగు, బాండ్‌సా మెషినులు శ్రేష్టమైనవి। పరమైన ధరలలో గలవు. వేంకటాంధ్ర 'మోడి' మెషినులు ఏండ్ల తరబడిగా దక్షిణ ఇండియా దుంతట పనిచేయుచున్నవి. అయిదు ఏండ్ల గ్యారంటీ ఇవ్వబడును. ఉచితంగా యంత్రము పడిపిచూపబడును. వెంటనే డిలివరీ చేస్తాము
MODI AGENCY
145/8, Broadway, Madras—1

తంతి తపాలా శాఖ

గుంటూరు, నెల్లూరుగ రెండు జోన్లుగా విభజింపబడిన గుంటూరు ఇంజనీరింగ్ డివిజన్ యందు 1969—70 సంవత్సరములో తంతితపాల భవనములకు ఒక్కొక్కటికి రు. 5000/— విలువ కల పెట్టివర్క్స్ మరియు వార్షిక మరామతులు నిర్వహించుటకు గుర్తింపబడిన రాష్ట్ర పి.డబ్ల్యు.డి., రోడ్సు అండ్ బిల్డింగ్స్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి. & టి సివిల్‌వింగ్, సిఆండ్‌టి ఇంజనీరింగ్, రైల్వేలు, ఎంఇఎస్ లోని కంట్రాక్టర్లనుంచి సీలువేసిన టెండర్లు 1—3—69 తేదివరకు భారత ప్రెసిడెంటు తరపున డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, గుంటూరు వారిచే కోరబడుచున్నవి. కాంట్రాక్టుకు సంబంధించిన టెండరు ఫారములు, షరతులు పెట్టు ఒకటికి రు. 2—00 లను స్వయంగా లేదా మనిఆర్డరు ద్వారా అని పనిరోజులలోను 26—2—69 లోగా చెల్లించి డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, గుంటూరువారినుంచి పొందవచ్చును.

DAVP 710 (613)/68

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల కలప వేలం నోటీసు

1. సామిల్లు డివిజను కలప వేలం నోటీసు నిబంధనలనుసరించి రాజమండ్రి (కూరెలు) ధనిశేశ్వరం కలపడిపోలో నిల్వయుంచబడిన సుమారు 900 ఘ. మీ. మారుజాతి కలప లాట్లు వారిగాను మరియు సామిల్లులో యుంచబడిన 1,000 ఘ.మీ. మారుజాతి సైజులు ఉదయం 10 గంటలకు యీ దిగువ పుదహరించబడిన తేదీలలో అవసరమైనచో మరుసటి రోజులలో జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి వారిచేగాని వారి అనుమతి పొందిన మరొకరిచేగాని వేలం చేయబడును.

2. వేలంలో పాడదలచినవారు పాటకు పూర్వం రూ. 300/— ధరావతు కట్టవలెను. ఒకలాటుకు హెచ్చుపాటు బయయినచో మరియొకలాటు పాడదలచిన, లాటుకు రూ 300/— ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారు ఆ వేలంలో పాట ముగింపు అయినవెంటనే ధరావతుగాక పాట మొత్తంలో 1/10 వ వంతు సొమ్ము చెల్లించవలెను పాట సొమ్ము ధరావతుకు మించినచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయినవెంటనే వారను చేయబడును. మొత్తము పాట సొమ్ముపై సేల్సుటాక్సు వెంటనే కట్టవలెను. ఇతర షరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు రాజమండ్రి, సామిల్లు డివిజను లేక రేంజి ఆఫీసరు ప్రభుత్వ కలపడిపో రాజమండ్రిలో గాని తెలుసుకొనవచ్చును.

గవర్నమెంటు టింబరు డిపో,
రాజమండ్రి: 19—2—69
గవర్నమెంటు సామిల్లు
రాజమండ్రి. 10—2—69

సం.) ఎ హెచ్ మూస్సీ,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
సామిల్లు డివిజను, రాజమండ్రి.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య సామరస్యం
శాంతిసంఘాలఆవశ్యకత.శ్రీకాకానిఉద్బోధ

విజయవాడ, ఫిబ్రవరి 6 : ఆంధ్రప్రాంతంలో తెలంగాణావారిపై ఏవో దవుర్జన్యాలు జరిగాయనే తెలంగాణా ప్రజల ఆపోహలకు అవకాశం యివ్వకుండా ఒక సామరస్య వాతావరణం సృష్టించటానికి ప్రతిజిల్లాలోను శాంతిసంఘాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెసు నిర్ణయించిందని, ఆ ప్రకారం కృష్ణాజిల్లాకునియమించబడిన తాము ఈరోజు యిక్కడికి వచ్చినట్లుగానే ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలోని 22 జిల్లాలలోను సుప్రాధాన్యతలుగలిగే సేందుకు శాంతిసంఘాలు ఏర్పడుతున్నాయి అని శ్రీ కాకాని వెంకటరత్నం యిక్కడ ప్రకటించారు.

విజయవాడ సిటీకాంగ్రెసు కార్యాలయం ఆంధ్రరత్న భవనంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, రాష్ట్రకాంగ్రెసు తీర్మానాన్ని వివరించారు

విజయవాడవట్టణ శాంతిసంఘంలో శ్రీయుతులు జి. ఎస్. రాజు (కన్వీనరు), టి. వి. ఎన్. చలపతిరావు (ఎం. ఎల్. ఎ), మరుపిల్ల చిట్టి (ఎం. ఎల్. ఎ), కేంద్రమంత్రి డా. కె. ఎల్ రావు సభ్యులు. ఇంకా కొంతమంది సభ్యులను కూడా కలిపివ్వు చేసుకొని యీ సంఘం శాంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

విజయవాడ పశ్చిమప్రాంత శాంతిసంఘానికి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కన్వీనరుగా చల్లపల్లి రాజా ఎం. ఎల్. సిలు, ఎం. ఎల్. సిలు, ఎంపిలు సమితి అధ్యక్షులు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు, పురపాలకసంఘ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఆలిఖాన్ సభ్యులు, పశ్చిమకృష్ణాజిల్లా శాంతిసంఘానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రేబాల బుచ్చి రామశేషయ్య(శేష్ (కన్వీనరు), శాసనసభ్యులు సమితి అధ్యక్షుల సభ్యులుగా వుంటారు.

ఈశాంతిసంఘ సభ్యులుయీ ప్రాంతాలలోని విద్యార్థులను, యువజనులను, వ్యాపారస్థులను, న్యాయవాదులను, కాంగ్రెసు కార్యకర్తలను కలుసుకొని జిల్లాలో శాంతి నెలకొల్పి, ఆంధ్ర, తెలంగాణా ప్రజలలో సౌజన్య వాతావరణం సృష్టించటానికి కృషి చేస్తారు.

జిల్లాకాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ రేబాల బుచ్చిరామశేషయ్యశేష్ స్వాగతం చెప్పి, సమావేశ అవసరాన్ని ప్రముఖ్యాన్ని వివరించారు. తెలంగాణాలకి దవుర్జన్యకాండ రెచ్చిపోతోందని, ఎగర ప్రాంతాలనుండి పల్లెప్రాంతాలకు తరలుతోందని వివరించారు.

శ్రీ జి.ఎస్. రాజు ప్రసంగిస్తూ, ఆంధ్రలో తెలంగాణావారిపై దవుర్జన్యాలు జరుగుతున్నాయని, తెలంగాణా ప్రాంతంలో పుకార్లు ప్రచారంలో వున్నాయని, వాటి నిజానిజాలను తెలుసుకునేందుకు తెలంగాణా మంత్రులను యిక్కడికి ఆహ్వానించి ఆ పుకార్లకు ఆధారం లేదని వారిచేతనే అంగీకరింపజేయటం అత్యంత అవసరమని, అప్పుడు యిరుప్రాంతాలలో శాంతి సామరస్యాలు పెంపొందటానికి తగిన వాతావరణం ఏర్పడుతుందని సూచించారు.

డా. టి. వి. ఎన్. చలపతిరావు ప్రసంగిస్తూ, సిబ్బందికోసం ఏటా 50 కోట్ల రూపాయలు ఖర్చుచేసే ప్రభుత్వానికి ఎవరెవరు అత్యాచారాలు చేస్తున్నారో అంతా తెలుసునని, అయితే అధికారులే యీ చర్యలను ప్రోత్సహిస్తున్నారు అని శరదార్థులు ఆరోపిస్తున్నారన్నారు. శాంతి నెలకొల్పాలని అందరూ అంటున్నారుకాని, యిక్కడ శాంతియాత్రల అవసరం ఏమిటి అని ప్రశ్నించారు. తెలంగాణాలో సైనికుల రూటుమార్చి అవసరంగాని, ఇక్కడ ఎందుకని కూడా ఆయన ప్రశ్నించారు.

శ్రీ జి. ఎస్. రాజు సూచనను డా. టి. వి. ఎన్. బలపరుస్తూ, రెండు ప్రాంతాలలోను ఆంధ్ర, తెలంగాణా మంత్రులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు, తెలంగాణా ప్రాంతీయసంఘ అధ్యక్షులు కలిసి సంయుక్తంగా పర్యటించటం సమంజసం అని విశదం చేశారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, యిక్కడ అరాచకపర్యటనలేమీ జరగటం లేదని, తెలంగాణా ప్రాంతంలో యింకా నివసిస్తున్న ఆంధ్రులకు (ప్రాణరక్షణ, ఆస్తిరక్షణ కలిగించాల్సి వుంటుందని సూచించారు. ఈ ప్రాంతంలో మంత్రులు పెద్దగా పర్యటించవలసిన అవసరం లేదని, తామే యిక్కడి పరిస్థితులను సరిదిద్దుకోగలమని అభిప్రాయం ఎంతో గాఢంగా ప్రజలలో నాటుకుపోయిందని స్పష్టం చేశారు.

శ్రీ మరుపిల్ల చిట్టి ప్రసంగిస్తూ, తెలంగాణా మంత్రులు యిక్కడికివచ్చి మనకు చెప్పవలసిన అవసరం లేదని, వారాలిలో మహాత్మాజీ ఒక్కరు ప్రవేశించినట్లే తెలంగాణా ప్రాంతంలో ఒకరు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్కారుజిల్లాలవిషయమై ఆందోళన అనవసరం అన్నారు. ఇరుప్రాంతాలలో శాంతి నెలకొల్పటానికి యీ కృషి చేయాలని సూచించారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు ఎం. ఎల్. ఎ. ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ క్షేమంపుష్టి మీద దేశాలకు తోసుకొని ఆంధ్రప్రజలు ప్రశాంతంగా, పోర్చుపహించి వుండాలని, పరస్పరం నిందారోపణలవల్లగాని, తగవులాటలవల్లగాని ప్రయోజనం వుండదని, రాష్ట్రం అభివృద్ధి కాదని స్పష్టం చేశారు.

శ్రీ రాజు తన ప్రసంగంలో శ్రీకాకుళం నుండి నెల్లూరువరకు ఒక్క తెలంగాణాప్రాంతీయునిపైనా ఒక్కదెబ్బకూడా తగలకపోయినా, తెలంగాణాలోని ఆంధ్రులపై నిత్యం ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నా, ఆంధ్రప్రజలు ముఖ్యంగా విద్యార్థులు అత్యంత శాంతంగా వ్యవహరిస్తున్నందుకు హర్షం ప్రకటించారు. అయితే తెలంగాణావారి ఆపోహలు, అనుమానాలు వమ్ము చేయటానికి ఆంధ్రులు యింకా శాంతియుతంగా వ్యవహరించుకుంటుంటే దవుర్జన్యకాండకు ప్రేరేపించిన వారిపక్షమై నిన్నతీసి ఆడగడచ్చని, అందువల్ల కాంగ్రెసు వారు వివిధజిల్లాలలో శాంతిసంఘాలుగా ఏర్పడి సామరస్య వాతావరణం సృష్టించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి వందన సమర్పణ చేశారు.

ఆనంతరం శ్రీ కాకాని, యితర కాంగ్రెసు ప్రముఖులతోసహా శ్రీ కాకరపర్తి భావనారాయణ కళాశాలవద్ద రిలే నిరాహారదీక్ష చేస్తున్న విద్యార్థులను కలుసుకొని, ప్రస్తుత పరిస్థితులలో ఉభయ ప్రాంతాలలో శాంతి వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకతను నిరూపించి, తెలంగాణాలో నివసిస్తున్న లక్షలాది ఆంధ్రుల క్షేమందృష్ట్యా సమస్త అల్పంగా శాంతియుతంగా వ్యవహారం చేసుకోవాలని, యీలా విద్యార్థులు నిరాహారదీక్షకు సాగిస్తూంటే ప్రజలలో తెలంగాణావారిపై ద్వేషం రెచ్చిపోతుందని, ఆంధ్రప్రదేశ్ సంక్షేమందృష్ట్యా అది సమంజసం కాదని, అందువల్ల విద్యార్థులు నిరాహారదీక్ష విరమించటం సమంజసం అని సూచించారు.

ఈరోజు నిరాహారదీక్ష సాగించిన విద్యార్థులు నేడు విద్యార్థుల సమావేశం జరిపి, యీ విషయమై నిర్ణయిస్తామనిసమాధానంచెప్పారు.

వెంటి కంపెనీకి యెదురుగా ఉపవాసప్రదేశం ప్రారంభించిన శ్రీ ఎం. రామమోహనరావును, అక్కడ రిలే ఉపవాసాలు చేస్తున్న యువకులను కూడా శ్రీ కాకాని యీరోజు కలుసుకొని తమ ఉపవాసాన్ని విరమించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తెలంగాణాలో ఆంధ్రులకు ఏమాత్రం రక్షణ లభించటంలేదు కాబట్టే, శ్రీ కాకాని విజ్ఞప్తిని తాము అంగీకరించజాలమని వారు శ్రీ కాకానికి స్పష్టంగా సమాధానం చెప్పారు.

జిల్లాలలో పర్యటనకు కొందరు మంత్రుల ప్రయాణం
పి. సి. సి. కార్యవర్గ తీర్మానం ఇంకా తగినంత చురుకు పుట్టించని స్థితి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 6:

సమైక్యతను, ఆంధ్రప్రదేశ్ సమగ్రతను నొక్కి చెప్పేందుకు మంత్రులు నిన్న నుంచి తమ తమ జిల్లాలలో పర్యటించాలని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంఇచ్చిన ఆదేశంమంత్రులలో తక్షణం తగినంత చురుకు పుట్టించలేదు.

కొంతమంది మంత్రులు తమ తమ జిల్లాలలో పర్యటించడానికి బయలుదేరి వెళ్లారు. మరికొందరు నేడు బయలుదేరి వెళ్లనున్నారు. మిగతావారి కార్యక్రమాలు ఇంకా ఖరారు కాలేదు.

పంచాయతీరాజ్యమంత్రి శ్రీ పోట రామస్వామి, న్యాయశాఖామంత్రి శ్రీ టి. వి. రాఘవులు, పిటిపారుదలమంత్రి శ్రీ ఎస్. సిద్దారెడ్డి, ఎక్సైజుమంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ వరుసగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, గుంటూరు జిల్లాలలో పర్యటనకు బయలుదేరి వెళ్లారు. నిన్నటివరకు తూర్పుగోదావరిలో పర్యటించిన దేవాదాయమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు మద్రాసు వెళ్లినట్లు ఇక్కడకు అందిన సమాచారం తెలుపుతోంది.

కార్మికమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, కరీంనగరం జిల్లాలో అల్లర్లకు గురియైన ప్రాంతాలలో పర్యటనకునేడుబయలుదేరి వెడుతున్నారు. రేపుర్రాత్రికి వారు తిరిగి వస్తారు. ప్రస్తుతం ఇక్కడవున్న వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి 8 వ తేదీన మద్రాసు వెడతారు. రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు కూడా ఇక్కడే వున్నారు. ఆయన ఇంతవరకు తమ పర్యటన కార్యక్రమాన్ని రూపొందించుకొనలేదు. కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుకూడా పర్యటనకు బయలుదేరలేదు.

సమాచారశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తమ పర్యటన కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా నల్లగొండ జిల్లాకాంగ్రెసు సంఘానికి, జిల్లాపరిషత్తుకు వ్రాశారు. దానికోసమై ఆయన నిరీక్షిస్తున్నారు. 9 వ తేదీన ఆయన జిల్లాలో పర్యటనకు బయలుదేరి వెళ్లవచ్చునని అనుకుంటున్నారు. పురపాలకసంఘాల మంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు రెండురోజులలో నెల్లూరు వెడుతున్నారు. సహకారశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి కూడా తమజిల్లాలో పర్యటనకై బయలుదేరి వెళ్లలేదు. సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ అరిగే రామస్వామి. నిన్న నిరాహారదీక్షకు బయలుదేరి వెళ్లారు.

రాష్ట్రంలోని పెక్కుపట్టణాలలో 144వ సెక్షన్ అమలులో ఉండటం మంత్రులు పర్యటనకు వెళ్లకపోవడానికి ఒక కారణం. కొన్ని రోజులు గడిచిన తరువాత పర్యటించవలసిందని జిల్లా అధికారులు కూడా వారికి సలహా ఇచ్చారు

———:o:———

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : సర్వశ్రీ కె. వెంకటరెడ్డి, ఎ. సత్యనారాయణరావునార్లు తూర్పు గోదావరిజిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేట్లుగా నియమింపబడ్డారు.

* * *

శ్రీ కె. రామమూర్తిని వరంగల్లు జిల్లాలో మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

* * *

శ్రీ ఎస్. రామమూర్తిని వరంగల్లుజిల్లాలో మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

రంగాచార్యులు కుటుంబానికి సహాయం
గన్నవరం బ్లాక్ కాంగ్రెస్ సన్మానం

గన్నవరం, ఫిబ్రవరి 6 : గన్నవరం బ్లాకు కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ మూల్పూరు వెంకటేశ్వరరావు, గన్నవరం సర్పంచి, పి.సి.సి. సభ్యులు శ్రీ బాస్తి వెంకటేశ్వరరావు, గన్నవరం ఛైర్మన్ మార్టుగేజి బ్యాంకు కోశాధికారి శ్రీ గూడవల్లి రాధాకృష్ణారావునారలు ఇటీవల నల్గొండలో దురాగతానికి గురై మరణించిన దివ్యూటీ ఎడ్యేయరు శ్రీ పాతులూరి వెంకట రంగాచార్యులు గృహాన్ని కానుమోలు వెళ్లి చూశారు. అయనకు ఒక పూరిల్లు తప్ప మరేట్టి ఆస్తి లేదు. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య, ముదుసలి తల్లి ఆయనపై ఆధారపడి ఉన్నారు. వారి కుటుంబానికి సానుభూతిని వీరు తెలిపారు. శ్రీ రంగాచార్యులు కుటుంబానికి ఆర్థిక సహాయము చేయడానికి మూర్గాలను అప్పగించే నిమిత్తము ఫిబ్రవరి 7వ తేదీ బుధవారం మధ్యాహ్నం 1 గంటకు గన్నవరంలో బ్లాకు కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేశారు. దీనికి కార్యకర్తలందరు హాజరై శ్రీ రంగాచార్యులు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ రంగాచార్యులు కుటుంబానికి నేరుగా సహాయము చేయదలచినవారు ఆయన సతీమణి శ్రీమతి సాతులూరు వెంకటమ్మ పేరిట కానుమోలు పోస్టు, కృష్ణాజిల్లా అడ్రసుకు పంపానికూడా వారు తమ ప్రకటనలో కోరారు.

భారత విధానాలు పూర్తిగా సవ్యం
అంతర్జాతీయ ధోరణులవల్ల బుజువు
ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

ఖమ్మం, ఫిబ్రవరి 6

భారత్ అనుసరిస్తున్న ఆర్థిక, విదేశాంగ విధానాలను గట్టిగా బలపరుస్తూ అంతర్జాతీయ పరిణామాలలో వర్తమాన ధోరణుల ఎత్తిచూపుతూ ఈ విధానాలు పూర్తిగా సమర్థనీయమైనవి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న స్పష్టం చేశారు.

ఖమ్మం ప్రచార సందర్భంగా ఇన్‌బాద్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని విమర్శించడం ప్రతిపక్షాలకొక విలాసమై పోయిందని, కాని అమెరికా, చైనాలు ఏదో ఒక విధంగా సంభాషణలు ప్రారంభించడానికి ఆలోచిస్తున్నవన్న వాస్తవం, ఏ దేశమూ మరే ఇతర దేశంతో శాశ్వతంగా శత్రుభావంతో ఉండజాలదని సూచిస్తున్నదని ఆమె పేర్కొన్నారు.

భారత్‌పట్ల కర్తృత్వంగల పొరుగు రాజ్యాలను గురించి ప్రస్తావిస్తూ, ఈ దేశాలు జోడాలమారి వైఖరి అవలంబిస్తున్నప్పటికీ యుద్ధాలవల్ల మనుష్య వినాశకారి కాదని భారత్ ఇప్పటికీ విశ్వసిస్తున్నదని ఆమె వివరించారు.

భారత్ ఆర్థిక విధానాన్ని సమర్థిస్తూ, భారత్ ఇప్పుడు ఆర్థిక ప్రగతి, సౌభాగ్యాల పథంలో ముందుకు సాగిపోతున్నదని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైనదేనని ప్రస్తుత దోరణులు సూచిస్తున్నవని ఆమె చెప్పారు.

విదేశీ దురాక్రమణలు, దుర్భిక్షాలు, వరదలు, క్షామాలకారణంగా భారత్ బ్రహ్మాండమైన సమస్యలు ఎదుర్కొనవలసి వచ్చిందని ఆమె అన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రస్తుతం కనీవినీ ఎరుగని దుర్భిక్షం అనంతరం భారతప్రభుత్వం అనుసరించిన విధానం వ్యవసాయిక విప్లవాన్ని సాధ్యం చేసిందని ప్రధాని చెప్పారు. దేశం దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని అంతమొందించడానికి గాను ఆహారం, పారిశ్రామిక వస్తువులలో స్వయం సమృద్ధి సాధించాల్సనది దేశం లక్ష్యమని ఆమె తెలిపారు. భారత ఆర్థిక విధానంలో ఇదే కీలకాంశమని ఆమె చెప్పారు.

బీహారులో జనసంఘం, కమ్యూనిస్టులు, ఓ.కె.డి.ల పాత్రను ఆమె నిశితంగా వివర్శించారు. జనసంఘం బహిరంగంగానే దవుర్జన్యం మతతత్వానికు అంకితమైన పార్టీ అని, ఈ మతతత్వ క్రియవల్ల ఢాంచోని వోటియా వంటి ప్రాంతాలల్లో మత కల్లోలు సంభవించి పారిశ్రామికోత్పత్తి దెబ్బతినిసామాన్యమానవునికి నష్టం కలిగిందని ఆమె చెప్పారు.

———:o:———

రనడేచే సమాజ సంస్కరణ ఉద్యమం

సంగ్లీ (మహారాష్ట్ర), ఫిబ్రవరి 6— దేశంలో రాజకీయ పరిస్థితి తమకు యింకా అవగాహన కానందున, ప్రస్తుతం తాము వయోజనవిద్య, మతతత్వ నిర్మూలనవంటి సామాజిక కార్యక్రమాలను చేపట్టదలచినట్లు గోవామ్ముపయోధుడు శ్రీ రనడే చెప్పిన ఇచ్చట పేర్కొన్నారు.

విలేకరులతో శ్రీ రనడే దాదాపు గంటసేపు ప్రసంగిస్తూ, పోర్చుగల్ కైదులో తమ్ము అనుభవాలను వివరించారు

1968 మేనెలలో తమను పాక్షికంగా స్వేచ్ఛనివ్వాలని ఒక దరఖాస్తు పంపుకొన్నప్పుడు దానిని పోర్చుగీసు అధికారులు తిరస్కరించారనీ, అయితే అంతర్జాతీయ ఒత్తిడివలన పోర్చుగిల్ తమను వదలిపెట్టిందనీ ఆయన చెప్పారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశకార్యక్రమం
శాసనాలపై చర్చఎక్కువగా జరగని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : పార్లమెంటు బడ్జెట్ సమావేశం మూడు మాసాలపాటు జరిగినప్పటికీ, శాసనాలకు సంబంధించిన కార్యక్రమం అతి స్వల్పంగా జరుగుతుందని తెలుస్తున్నది.

రైల్వే సాధారణ బడ్జెట్‌లు, వివిధ మంత్రిత్వ శాఖల పద్దులు, ఫైనాన్స్ బిల్లుల పరిశీలనలో పార్లమెంటు సమగ్రం రోజులే దీనికి కారణం.

ఆరంభంలో ఫిబ్రవరి 17వ రాష్ట్రపతి ప్రసంగం జరుగుతుంది. దానిపై చర్చకు పార్లమెంటు పెక్కు రోజులు పట్టించవచ్చని ఉంటుంది.

అందువల్ల శాసనాలకు సంబంధించిన చర్చల పరిశీలనకు ఎంతదినంకి ఏది రోజుల వ్యవధి మాత్రమే ఉండగలదని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు. పార్లమెంటు సమావేశం మే 16వరకు జరుగుతుంది.

పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో జరుగవలసిన కార్యక్రమం గురించి ప్రధానిక రూపొందించడానికోసం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రివర్గ సంఘం ఫిబ్రవరి 12వ ఇక్కడ సమావేశం అవుతున్నది. ఈ సంఘానికి శ్రీ చవాన్ అధ్యక్షుడు.

నాగభూమిలో ప్రశాంతంగా ఎన్నికలు: చురుకుగా పోలింగ్

కొహిమా, ఫిబ్రవరి 6:

నాగాభూమిలో ద్వితీయ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ నేటి ఉదయం ప్రారంభమయింది. పోలింగ్ చాలా చురుకుగా, ప్రశాంతంగా జరుగుతున్నదని పెక్కు చోట్ల పురుషుల కంటె స్త్రీలు అధికంగా పోలింగ్‌లో పాల్గొంటున్నారని వార్తలు వచ్చినవి

రంగు రంగుల శాలువలు కప్పుకొని ఆదివాసీలు వేల సంఖ్యాకంగా గ్రామీణులు పోలింగ్ స్టేషన్లకు బయలుదేరి రావడం యు.ఎన్.ఐ. విలేకరి గమనించాడు

ఉత్తర అంగామి నియోజక వర్గంలోని చిచేమా పట్టణగల పోలింగ్ బూత్ నేటి ఉదయం తెరవడానికి చాలాసేపు ముందునాటి సుమారు 200 మంది వోటర్లు బారులుతీర్చి నిలిచారు. కొహిమా గ్రామంలో 99 సంవత్సరాల వృద్ధురాలైన తన మనుమరాలు సహాయంతో పోలింగ్ స్టేషన్‌కు వచ్చి మొట్టమొదటి వోటు వేసింది.

మొదటి నాలుగు గంటలలోను పోలింగ్ చాలా చురుకుగా సాగింది, మధ్యాహ్నానికి పెక్కు పోలింగ్ కేంద్రాలలో 50 శాతం వోటర్లు పైగా వోట్లు వేశారని తెలియవచ్చింది.

రాష్ట్ర దక్షిణ ప్రాంతాన వున్న ఒవింగ్ నియోజక వర్గంలో అధికంగా పోలింగ్ జరిగిందని, మధ్యాహ్నానికి 60 శాతానికి పైగా వోటర్లు తమ వోట్లు వేశారని వార్తలు వచ్చినవి. ఆ నియోజక వర్గంలో ఏడుమంది అభ్యర్థులు పోటీ చెస్తున్నారు.

38 నియోజక వర్గాలలో పోలింగ్ నేటి ఉదయం 7 గంటలకే ప్రారంభమైనది. పోలింగ్ మెకోక్‌చుంగ్ నియోజక వర్గంలో నేడు ఇంఫాల్, ఉత్తర అంగామి, కొరిడాంగ్ నియోజక వర్గాలలో శనివారం, మిగతా 36 నియోజక వర్గాలలో ఫిబ్రవరి 10న పూర్తి అవుతుంది.

మూడు జిల్లాలకు కొహిమా వా, కోక్‌చుంగ్ జిల్లాలలో మాత్రమే పోలింగ్ జరుగుతోంది. 52 మంది సభ్యులు కల శాసన సభకు ట్యుయెన్‌సాంగ్ జిల్లానుంచి 12 మంది సభ్యులు నామినేట్ అవుతారు. నేటి ఉదయం కొహిమా జిల్లాలోని పెక్కు ప్రాంతాలలో మంచుపట్టంగా వ్యాపించింది. కాని క్రమేణా వాతావరణం మెరుగైనది.

అజ్ఞాత నాగా కార్యకలాపాలకు కేంద్రాలైన ఖానోమా, జెట్‌సోమా, అబూజావంటి ప్రదేశాలు గల పశ్చిమ అంగామి నియోజక వర్గం కూడా నేడు పోలింగ్ జరిగిన వాటిలో కలదు. (యు. ఎన్. ఐ)

సూపర్ బజార్ బహుమతులు

జంటనగరాలలో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని సూపర్‌బజారులలో కొనుగోలుదారులను ప్రోత్సహించడానికి ఒక పథకం ప్రవేశపెట్టారు. రెండవ తేదీన బహుమతులు యిచ్చారు. సికిందరాబాద్‌లో శ్రీమతి పేజర్ గురుస్వామి, హైదరాబాద్‌లో శ్రీపతి పురుషోత్తమరాయులు బహుమతులు అందజేశారు. నెలలో ఎక్కువ శిరీదు చేసిన వారికి బహుమతి అందజేశారు.

125 రూపాయల విలువగల వస్తువులు గ్రాహి శిరీదు చేసినవారికి కూడా నూటరూపాయల విలువగల ట్రాన్సిస్టర్ బహుమతిగా లభించింది. కొనుగోలుదారులు తమ బిల్లులను భద్రపరచి పోస్టు పిల్చినవలసిందిగా శ్రీ పురుషోత్తమరాయులు కోరారు.

నెలలో శిరీదుచేసిన వాటితాలూకు బిల్లులను ఫిబ్రవరి పదునాలుగవ తేదీలోగా పంపినట్లయితే 15 లోగా వాటిని హైదరాబాద్, సికిందరాబాద్‌లలోని సూపర్‌బజార్ అధికారి దగ్గర చేర్చగలరు. ఎక్కువ మొత్తం శిరీదు చేసిన వారికి బహుమతిగా సూపర్‌బజారు ట్రాన్సిస్టరు లేదా ధర్మవరం పీటె లేదా విద్యుత్ పరికరంగాని బహుమతిగా యిస్తారు.

సూపర్‌బజార్ అధికారి శ్రీ వి. నాగరాజ్ వందన సమర్పణ చేశారు.

తెలంగాణా సంఘటనలు

న్యాయవిచారణకు

విజయవాడ వర్తక వాణిజ్య సంఘాల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 6 : నష్టకరమైన న్యాయాధికార నివుణులతో ఒక విచారణ సంఘాన్ని నియమించి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రులపట్ల జరుగుతున్న అరాచక చర్యలను విచారించాలి యిక్కడ విజయవాడలోని వర్తక వాణిజ్య సంఘాల వారు తీర్మానం చేశారు. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని అటువంటి విచారణ సంఘాన్ని నియమించాలని ఆదేశించవలసిందిగా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఇటువంటి విచారణ ద్వారా తెలంగాణా ప్రాంతంలో నివసిస్తున్న ఆంధ్రులకు ప్రాణ రక్షణ, ఆస్తి రక్షణ కలిగించగలదని వారు అంటారు.

ఈ తెలంగాణా ఆందోళనోద్యమంలో ప్రతి వ్యక్తి ఎంత నష్టపోతారో ఎవరూ ఊహించలేరు.

వారికి ప్రభుత్వం నష్ట పరిహారం యివ్వాలని ఆ తీర్మానంలో సూచించారు. తెలంగాణాలోని ఆంధ్రులకు రక్షణ యివ్వటంలో చేయబడిన ఏర్పాట్లు, చెట్లు తమ అసంతృప్తిని వెల్లడించారు.

విజయవాడ ఛేంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ సర్వసమావేశం జరిపి ప్రజలలో ఆసమానాలు పోగొట్టే విశ్వాసం ప్రదర్శించాలని ప్రాంతాల ప్రజలలో శాంతి సామరస్యాలు పెంపొందించటానికి ఒక ప్రాంతపు మంత్రులు మరో ప్రాంతంలో పర్యటించాలని కోరుతూ తీర్మానించారు.

శ్రీ పిడతల రంగారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : శాసనసభ్యులు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి మొన్న సాయంత్రం గిద్దలూరు వెళ్ళారు. నేడు, రేపు అక్కడ ఉంటారు. ఆరవ తేదీన బంగారుపాళెం, కుప్పం, తొడపల్లి, 7 వ తేదీన అనంతపురం, 8 వ తేదీన తిరుపతి, 9 సాయంత్రం కోడూరు, 10 గిద్దలూరు మీదుగా, 11 వ తేదీకి హైదరాబాద్ వస్తారు.

71 మార్బుల్ ఫరాక్కా బ్యారేజి నిర్మాణం

బహ్మాండమైన యంత్రాల సహాయంతో 0 వేల కార్మికుల కృషి

కలకత్తా, ఫిబ్రవరి 6 :

రెండు వందల యాభై మందికి పైగా ఇంజనీర్ల ఆధ్వర్యంలో 10 వేల మంది కార్మికులు బహ్మాండమైన యంత్రాల తోడ్పాటుతో ఫరక్కా బ్యారేజిని నిర్మిస్తున్నారు.

కలకత్తా రేవును పరిరక్షించటానికీ, పశ్చిమ భారతదేశపు వాణిజ్యాన్ని యితోధికం చేయటానికే గాక, యిరుగు పొరుగు రాజ్యాలు కూడా కలకత్తా రేవును వినియోగించుకొనుటానికి ఫరక్కా బ్యారేజి తోడ్పడుతుంది.

గంగానదిపై 155 కోట్ల రూపాయల ఖర్చుతో యీ ఫరక్కా బ్యారేజ నిర్మిస్తున్నారు. హుగ్లీనదిలో పేట నివారణకు, అలల ఉధృతాన్ని తగ్గించటానికి యీ ఫరక్కా బ్యారేజి తోడ్పడుతుంది.

ప్రస్తుతం హుగ్లీ నది ఒండ్రు తవ్వటానికి సంవత్సరానికి 7.5 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. ఫరక్కా బ్యారేజి నిర్మాణం వలన యీ ఖర్చు తగ్గుతుంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిన తరువాత పెద్ద పెద్ద వోడలు సంవత్సరం పొడవునా యీ రేవులో రాకపోకలు సాగించటానికి వీలు కలుగుతుంది. ప్రస్తుతం సంవత్సరానికి 70, 80 రోజులలో మాత్రమే పెద్ద వోడలు రాకపోకలకు వీలు కలిగినంత నీరు వుంటున్నది.

ఫరక్కా బ్యారేజి నిర్మాణం పూర్తి అయిన తరువాత కలకత్తా నగరవాసులు వేసవిలో కూడా మంచి నీటిని పొందటానికి వీలు కలుగుతుంది. ఇప్పుడు వేసవిలో వారికి వున్న నీరే లభ్యమవుతున్నది.

దేశంలోని యితర ప్రాజెక్టులు ఎలాగైతే యీ ప్రాజెక్టు అనుకున్న దానికంటే తొమ్మిది నెలలు ముందుగా అంటే 1971 మార్చిలో నిర్మాణం పూర్తి అవుతుంది. (యు.ఎన్.ఐ)

మార్చి 3 నుండి శాసనసభా సమావేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : ఇదివరకు ప్రకటించినట్లు ఫిబ్రవరి 14వ తేదీనుండి గాకుండా మార్చి 3వ తేదీనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశం ప్రారంభం కాగలదని శాసనసభ సచివాలయం నేడొక ప్రకటన జారీ చేసింది.

ఆదిలాబాద్, వరంగల్లు ప్రాంతాల్లో ప్రశాంత స్థితి

రాష్ట్రమంత్రి శ్రీ నరసింగరావు వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 6 : రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడిక్కడ మాట్లాడుతూ తెలంగాణా ఆందోళన ఫలితంగా పట్టణాలలో నివసిస్తున్న ప్రజలు, విద్యార్థులు మాత్రమే నష్ట పోయారని, గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు ఆంధ్ర ప్రజల పట్ల ఏలాంటి వ్యతిరేక భావం లేదని చెప్పారు.

శ్రీ నరసింగరావు ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించి నేడిక్కడకు తిరిగి వచ్చిన సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంత పరిస్థితి క్రమంగా నిర్మడుతున్నదని, ఆందోళనకు మూడు తాలూకాల జూరంగా ఉన్నదని ఆంధ్ర ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో పోలీసు గస్తీ ఏర్పాట్లు కట్టుదిట్టం చేయబడినవని, పోలీసు దళాలు రాత్రింబగళ్ళు అప్రమత్తంగా ఉంటున్నారని చెప్పారు.

విద్యార్థులు, ఉద్యోగులు, మునిసిపల్ కౌన్సిలర్లు, పంచాయతీ అధ్యక్షుల ప్రతినిధులను కార్మిక నాయకులను, పౌరులను తానుకలుసుకున్నానని జిల్లాలో దాదాపు 10 వేల ఆంధ్రులు నివసిస్తున్నవారేనని స్వయంగా సందర్శించానని ఆయన తెలిపారు.

వాస్తవ ఘటనలకంటే, పదంతుల 'కారణంగా భయాందోళనలు వ్యాపించినవని తప్పుడు లెక్కలతో తెలంగాణా అభివృద్ధిపై నిడుదలైన పత్రాలు పరిశీలించి గందరగోళాన్ని సృష్టించినవని మంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణాలో అభివృద్ధి పథకాలు ఏ రీతిగా క్రమతరం చేయబడినదీ, లోపాల సరిదిద్దడానికి ప్రభుత్వం ఏ విధంగా ప్రయత్నించిందీ తాను ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు వివరించానని శ్రీ నరసింగరావు పేర్కొన్నారు.

రామకృష్ణపురం కాల్పుల సంఘటన

రామకృష్ణపురంలో మొన్న పోలీసు కాల్పుల సంఘటనను మంత్రి ప్రస్తావించి, రాజుగుడెంలో జరిగిన 'కాల్పులతో' తప్పించుకున్న కొందరు దుండగులు రామకృష్ణపురానికి వచ్చి అక్కడి ప్రజలను రెచ్చగొట్టారని దీని ఫలితంగా పోలీసులు కాల్పులు జరుపవలసి వచ్చిందని తమకు సమాచారం వచ్చిందని చెప్పారు.

పరిస్థితిని శీఘ్రంగా అదుపు చేయడంలో జిల్లా కలెక్టర్ చేసిన కృషి చర్యలను మంత్రి ప్రశంసించారు. ఇప్పుడు తెల్లంపల్లి, రామకృష్ణపురం ప్రాంతాలనుంచి అంధ్ర కుటుంబాలవారు తిరిగి వెళ్ళడం లేదని కూడా చెప్పారు.

శ్రీ నరసింగరావు వరంగల్లు పట్టణాన్ని కూడా సందర్శించారు. వరంగల్లు జిల్లాలో గూండాలు గృహ దహనాలు, లూటీలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ దీనివల్ల దాదాపు అయిదు లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం సంభవించినదని, ఇప్పుడు సాధారణ పౌరులు, సైనికులు అధికారులు అప్రమత్తంగా గస్తీ చర్యలు నిర్వహిస్తున్నందున మామూలు పరిస్థితి పునరుద్ధరణ అయినదని, ఆ ప్రాంతంనుంచి కూడా, ఆంధ్రుల కుటుంబాలవారు తిరిగి వెళ్ళడం లేదని తెలిపారు. ఇప్పటికే లూటీ అయిన వాటిలో రెండు లక్షల రూపాయల విలువ గల వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఆయన చెప్పారు.

గోదావరి ఖని ప్రాంతంలో ప్రశాంతి

ప్రత్యేక సబ్ కలెక్టర్ నియామకం

బందరు ఫిబ్రవరి 6. కరీంనగర్ జిల్లా కలెక్టరు పంపిన లేఖ నమస్కరించి కృష్ణాజిల్లా కలెక్టరు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

గోదావరిఖని 'రామగుండం' ప్రాంతంలోని ఆంధ్ర ఉద్యోగుల రక్షణకు భద్రతకు సహాయ కార్యక్రమాలకు ప్రత్యేకంగ ఒక సబ్‌కలెక్టర్‌ను ఏర్పాటు చేశారు. అదనపు పోలీసు సిబ్బందిని కూడా నియమించడం జరిగింది.

పోయిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసేందుకు, శాంతిభద్రతలను అరికట్టేందుకు గట్టి ఏర్పాట్లు చేయబడినాయి. పరిస్థితి ప్రస్తుతం బాగా వుంది. పై ప్రాంతం నుంచి వెళ్ళిన ఆంధ్రులందరు తిరిగి తమ ప్రాంతానికి వెళ్ళేందుకు సహాయపడ్డ ప్రతినిధి అనుకూలత చంపుతున్నారు. పై ప్రాంతం నుంచివచ్చిన వారిలందరిని తిరిగి వెళ్ళవలసిందిగా కోరడమైనది.

9న డి.ఎం.కె. కొత్త నాయకుని ఎన్నిక

మద్రాసు, ఫిబ్రవరి 6 : డి. ఎం. కె. శాసనసభ పార్టీ ఫిబ్రవరి 9వ తేదీ ఉదయం 8.30 గంటలకు సచివాలయంలోని పాత లెజిస్లేటర్స్ హాస్టల్‌లోని డి. ఎం. కె. పార్టీ గదిలో సమావేశమవుతుందని, ఆ రోజున పార్టీ నాయకుని ఎన్నుకుంటుందని పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ టి. పి. అలగముత్తు, కార్యదర్శి శ్రీ కె. వెంకటేవడేల్ నుంచి వచ్చిన పత్రికా సమాచారం తెలుస్తున్నది. ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా పార్టీ సభ్యులందరికి టెలిగ్రామ్‌ల ద్వారా పత్రికా సమాచారం పంపారు.

వ్యవసాయ కళాశాలలు

ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : హైదరాబాద్, బాపట్ల, తిరుపతిలోగల వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాలలు ఫిబ్రవరి 19 (బుధవారం) నుండి తెరుస్తారని వ్యవసాయ విశ్వవిద్యాలయం నేడు ఒక ప్రకటన జారీ చేసింది.

రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల కళాశాలలు ఫిబ్రవరి 17న గాని, ఆ తరువాతగాని తెరుస్తున్నందున ఈ చర్య గైకొంటున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంటున్నారు.

—:o:—

మంత్రి శ్రీ జె. వి.

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు 7వ తేదీన లింగాపూర్ వెడతారు. 9న ద్వారక వెళ్లి 11వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

వ్యవసాయశాఖ పరీక్షాఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1968 నవంబరులో నిర్వహించిన వ్యవసాయశాఖ పరీక్షలో ఉత్తీర్ణులైన వారి తాత్కాలిక నెంబర్ల జాబితా ఇది :

నెంబర్లు : 15057 59 140 141ఎ 261ఎ 380 382ఎ 383 385ఎ 388 16384 నుంచి 389 392 నుంచి 394 396 నుంచి 398 400 402 403 404ఎ 405 నుంచి 410 412 నుంచి 414 923 నుంచి 928

17086 నుంచి 89 91 92 94 235 236 423 425 426 430 431 477 479 621 622 624 నుంచి 629 662 663 820 821 830 831 897 898 901 902

18100 101 102 291 295 నుంచి 297 299 302 303 388 389 447 449 451 452 454 529 531 532 806 808 నుంచి 810 814.

17824 నెం. ఫలితం తర్వాత ప్రకటిస్తారు.

—:o:—

తెలంగాణా నుంచి వచ్చిన ఉద్యోగులు

రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 6 : ఆందోళన సందర్భంగా తెలంగాణానుంచి తరలివచ్చిన ఉద్యోగులనుద్దేశించి రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బి.బి.ఆర్. కృష్ణారావు ఈ దిగువ ప్రకటన చేశారు.

తెలంగాణానుంచి తరలి వచ్చిన ఉద్యోగులకు తపాలా ద్వారా జీతాలు చెల్లించాలని, ఉదారంగా భత్యం చెల్లించాలని తాము ప్రభుత్వాన్ని కోరామన్నారు.

దవుర్జన్యంవల్ల కార్యాలయాలకు హాజరు కాకుండా ఉన్న కాలాన్ని విధి నిర్వహణలోనే ఉన్నట్టుగా పరిగణించాలనికూడా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అందువల్ల తెలంగాణా నుంచి వచ్చిన ఉద్యోగులు ఈ దిగువ సమాచారాన్ని సమీపంలోగల జిల్లా శాఖకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పేరు, తరలి వచ్చిన కుటుంబ సభ్యుల సంఖ్య, హైదరాబాదులోగడ చిరునామా, నెలసరి జీతం, బయలుదేరి వచ్చిన తేది, పోగొట్టుకున్న, పాడయిన, వదలి వచ్చిన ఆస్తుల వివరం, విలువ, ప్రస్తుత చిరునామా.

—:o:—

వరంగల్లు జిల్లాకు కొత్త కలెక్టరు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : వరంగల్లు జిల్లాకు ప్రభుత్వం కొత్త కలెక్టరును నియమించింది. శ్రీ వెదాంతం స్థానే పరిపాలనా శాఖలో డిప్యూటీ సెక్రటరీ శ్రీ దొరైస్వామిని ఈ పదవికి నియమించారు.

మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ఈ మధ్యన ఈ జిల్లాను సందర్శించి వచ్చారు. జిల్లాలో పరిస్థితులు త్వరితంగా మామూలు స్థితికి వస్తున్నవని, లూట చేసిన ఆస్తిలో 2 లక్షల రూపాయల ఆస్తి పట్టుబడిందని కూడా ఆయన చెప్పారు.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: దక్షిణ మధ్యరైల్వే ఏర్పాటైన తర్వాత దక్షిణ రైల్వే శాఖ చిన్నదైనది. 1967—68 లో యీ రైల్వేకి 14 కోట్ల నష్టం వచ్చింది.

ఈ నష్టానికి ముఖ్యమైన కారణం దక్షిణ రైల్వేలో ప్రారంభమయ్యే మార్గాలు దక్షిణ మధ్య రైల్వేకి పోయాయి. అంతేగాక దక్షిణ రైల్వేలో కడపటి స్టేషన్‌లు మిగిలాయి. బ్రాడ్‌గేజి మార్గాలు నిడివి తగ్గి, మీటర్‌గేజి మార్గాలు ఎక్కువైనాయి. మీటర్‌గేజి మార్గాల నిర్వహణ నష్ట దాయకమైనది. నష్టానికి యివే కారణాలు గాని దక్షిణరైల్వే నిర్వహణలో లోపం లేదు అని రైల్వేమంత్రి శ్రీ పూనాచా అన్నారు.

అనైక్యతా ధోరణులను అరికట్టేందుకు నిర్దిష్ట చర్యలు

డాక్టర్ కె. ఎం. మున్షి విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 6 : దేశంలోని అనైక్యతా ధోరణులను అరికట్టేందుకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యాభవన్‌కులపతి డాక్టర్ కె. ఎం. మున్షి నిన్న విజ్ఞప్తి చేశారు.

82 సంవత్సరాల ఎలుబ్బ గల శ్రీ మున్షి తన జన్మదినోత్సవ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ, వివాహ పవిత్రతను, సాధ్య ప్రజలైన గృహ ప్రభావాలను పునరుజ్జీవింప చేయడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆత్మ సంయమనం, ఆత్మ విగ్రహానికి అవకాశం కల్పించే స్వేచ్ఛ సంస్థే మతపరమైన ఆయన అన్నారు. కేవలం భవిష్యత్ విలువలనే ప్రాధాన్యత ఇచ్చి మనుమీయులనలక్ష్యం చేయం. వివాహ పవిత్రతను, కుటుంబం యొక్క అవిచ్ఛిన్నతను నాశనం చేశాం. మతాన్ని, నైతిక సూత్రాలం గొప్పదనాన్ని నిర్లక్ష్యం చేశాం. అని ఆయన అన్నారు.

ప్రాచీన, ఆధునికత్వాల మధ్య ఐకమత్యాన్ని నిర్మించే దృక్పథంలోను, భారతీయ సిద్ధాంతాలను పెంపొందించే భవిష్యత్తులోను భారతీయ విద్యాభవన్ స్థాపించబడినదని డాక్టర్ మున్షి నిన్న తెలిపారు.

ప్రాంతీయ, వర్గీయత్వాలు ప్రబలి పోయే పరిస్థితి కొనసాగితే కొంత కాలానికి భారతీయులు అనేవారే వుండరని, ఆంధ్రులు, బెంగాలీలు, గుజరాతీలు, హిందీ ప్రాంతంవారు, కన్నడిగులు ముస్లిములు వారే వుంటారుకాని భారతీయులు అంటూ వుండరని ఆయన హెచ్చరించారు.

శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి గాన ప్రార్థన గీతంతో ప్రారంభమైన శతాబ్దినంబంధన సభలో మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చరియన్, కార్టినాల్ గ్రాసియస్ (బొంబాయి ఆర్చిబిషప్) గుజరాత్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ టి.మా శంకర్‌జోషి, పార్లమెంటు సభ్యులు శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి, స్వామి శ్రీ లక్షంధాంజీ ముస్లిములు ప్రసంగిస్తూ భారతీయ సమాజంలోని వివిధ అంగాలలో ముస్లిం సోదరులు గురించి, భారతీయ సంస్కృతి పురోభివృద్ధికి, భారతీయ సంస్కృతి పురోభివృద్ధికి ఆయన చేసిన కృషిని గురించి వివరించారు.

ఉత్సవ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ సభికులను స్వాగతించారు. సంఘం తరపున మహారాష్ట్ర గవర్నర్ శ్రీ పి. వి. గిరి భారతీయ విద్యాభవన్ కార్యక్రమాలకు విరాళాలు వచ్చినవి సగటు మొత్తం 36.64 లక్షల రూపాయలు డాక్టర్ మున్షికి బహూకరించారు.

ఆకాశవాణి

శనివారం, ఫిబ్రవరి 8

హైదరాబాద్—ఎ

ఉ. 6.30 వందేమాతరం 6.40 భక్తి రంజని 7.15 సంగీతశిక్షణ 7.30 వయోలిన్ 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.12.30 కార్మిక కార్యక్రమము 1.00 వయోలిన్ 1.40 చిత్రసీమ 2.30 బాలానందం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామ సీమల 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 8.00 కే.హెచ్. భాస్కర్ 9.15 సమస్యా పూరణం 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11.05 జనగణమన.

హైదరాబాద్—బి

ఉ. 6.30 వందేమాతరం 6.45 ప్రాదేశిక్ సంగీత్ 7.00 భక్తిగీత్

మ. 2.00 చిత్రపట్‌సే

రా. 8.00 కె.ఎమ్ బేగ్ 8.15 రేడియో న్యూస్ రీల్ 8.25 కె. ఎమ్ బేగ్ 9.00 చిత్రపట్‌సే 10.30 జనగణమన.

విజయవాడ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ 7.30 సాంవెల్లి 8.30 వీణ

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వాద్యబృందము

సా. 5.30 వీణ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 సంప్రదాయ సంగీతం 6.30 కచ్చేరి 7.15 వంటసీమలు 7.45 'హాలాహలంలో అమృత బిందు' 8.00 విజ్ఞాన సమీక్ష 8.15 రేడియో న్యూస్ రీల్ 8.25 ప్రాదేశిక్ సంగీతం 9.15 సమస్యా పూరణం 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాసు—ఎ

ఉ. 6.00 వందేమాతరం 7.30 మైథిలి షెడ్రి 8.00 వీణ 9.15 మైథిలి షెడ్రి 9.45 కాంచిపురం కె. నాగేశ్వరం 10.15 వాద్య సంగీతం: వీణ 10.30 మధుర గీతం

మ. 12.00 కె. నాగేశ్వరం 12.30 వేణువు 1.00 బాల నారాయణమూర్తి 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 5.00 వేణువు 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 నాటిక 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11.00 జనగణమన.



కనరా బ్యాంక్ బరహంపూరు బ్రాంచి

మీకు సేవలు చేయుటకై

శుక్రవారం, తేదీ 7 ఫిబ్రవరి, 1969 నాటి నుండి

నెం 421 మెయిన్ రోడ్

పోస్టుబాక్స్ నెం. బరహంపూరు (గంజాం జిల్లా)

యందు ప్రారంభింపబడును.

మేనేజరు : శ్రీ ఎస్ మాధవనాయక్

కనరా బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితము : 1906)

రిజిస్టర్డ్ ఆఫీసు : మంగుళూరు | అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు : బెంగుళూరు | ఇండియా ప్రథమ తరగతి షెడ్యూల్డ్ బ్యాంకులలో 6 వది

డిపాజిట్లు : రూ. 146 కోట్లు * ఇండియాలో 302 బ్రాంచిలు * ప్రపంచ మంతటా కరస్పాండెంట్లు గలవు.

మా తటుక బ్రాంచి తేదీ 11 ఫిబ్రవరి, 1969 నాటికి ప్రారంభింపబడును.



పనిలో పదిలము—నిర్వహణ సులభము

ఎల్‌టి—ఎల్‌కె తెగ స్విచ్—ఫ్యూస్ యూనిట్‌లో రెండు సదుపాయాలు ఉన్నాయి. స్విచ్‌వేయు పిడి కంటికి కనపడేటట్లు స్విచ్‌బాక్స్ మూతతో బిగింపబడింది. దీనివలన, స్విచ్ వేసియున్నప్పుడు ఫ్యూస్ బాక్స్ తెరవడం వీలుపడదు. అంతే కాకుండ, క్రొత్త ఫ్యూస్‌లు సులభంగా మార్చుకోవచ్చు. అంటే, పనికి ఆటంకము, ఉత్పత్తిలో నష్టము కలుగవు. 500 వోల్ట్స్ ఏసి 50-సి/ఎస్ (సైక్లిక్స్) 63 ఏ ఇంకా. 100 ఏ ప్రామాణిక రేటింగులలో దొరుకుతాయి. ఐఎస్ 1567 : 1960 ప్రమాణానికి కట్టుబడినది.

ప్రత్యేక అంశములు :

డిజైను : త్వరగా వేసి, త్వరగా అర్పివేయగల డబ్ల్ బ్రేక్ స్విచ్‌లు.

ముందు అమర్చిన బస : నడుపు యంత్రము ముందు అమర్చబడినది. వేయు చేతివేళ్ళు అచ్చుపోసిన జేక్‌లైట్.

ఎచ్‌ఆర్‌సి ఫ్యూజులు : గుణము చెడని, వగలని శక్తిగలిగిన డబుల్ బ్రేక్, లేక కోడింపబడ తెగకు చెందినవి. దీనిని సులభంగా మార్చుకోవచ్చు.

కవచ పెట్టె : ఇమిడికయైనది. తక్కువ స్థలము తీసుకుంటుంది. విశేషమైన పైపూత వేయబడినది. ఆకర్షకంగ కన్పట్టుతుంది.

అదనిక : కేబ్ల్ పెట్టెలు, లేక వట్టి ప్లాంజులు అమర్చుటకు అనువుగా ఇరువైపుల ప్రామాణిక ప్లాంజ్ ద్వారములు. గోడమీదగాని, స్విచ్ బోర్డుల మీదగాని బిగించుటకు అనుకూలమైనవి.

స్విచ్‌గేర్ డివిజన్

లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్

పి. ఓ. బాక్స్ 278, బొంబాయి-1. □ పి. ఓ. బాక్స్ 618, కలకత్తా-16. □ పోస్టు బాక్స్ 5247, మద్రాస్ 2. పి. ఓ. బాక్స్ 323, న్యూ ఢిల్లీ 1

ఆంధ్ర డీలరు స్టాకిస్టులు —

విజయవాడ :— శేఖర్ అండ్ రావ్

సికింద్రాబాద్ & విశాఖపట్నం :— యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

అనంతపురం :— శ్రీ రామా మోటార్ అండ్ జనరల్ స్టోర్స్

★ అడ్రసు మార్పు ★

నేషనల్ సీడ్స్ కార్పొరేషను లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ) యొక్క విజయవాడ ప్రాంతీయ కార్యాలయమును నల్లారావీధి, గాంధీనగర్ విజయవాడ—3 నుండి 5 ఫిబ్రవరి, 1969 వ తేదీన 30-1-4/1 కూర్మయ్యవీధి, అరండల్ పేట విజయవాడ సీడ్సు యూనిట్ విజయవాడ-2కు మార్చబడినది. వాతావరణ సంబంధమైన పై అడ్రసు మార్పును గమనించ ప్రార్థన. టెలిఫోన్ నెంబరు 4002 లో మార్పులేదు.

రీజినల్ మేనేజరు

మరణం

మా తండ్రిగారి యిష్ట

శ్రీ చుండూరి యానాదిశెట్టి

(వయస్సు 64 సంవత్సరాలు) 28-1-69 రాత్రి 10 గం. 10 ని. లకు భార్య 3 కుమారులు, 3 మనమలు, 1 మనవరాలు మరియు ముగ్గురు మనుమరాళ్లను వదిలి స్వర్గస్థులైనారు. గత 50 సంవత్సరాలుగా వీరు చీరాలలో మెడికల్ షాపు నిర్వహిస్తుండినార

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. మాఘ బ. పంచమి శుక్రవారం

1969 సం. ఫిబ్రవరి 7 శుక్రవారం లక్ష: పంచమి: రా. 8.34, హస్త: సా. 5.6 వర్జ్యం: రా. 1.3 మొదలు 2.39 వరకు.

1969 సం. ఫిబ్రవరి 8 శనివారం తిథి: షష్ఠి: సా. 7.44, చిత్ర: సా. 4.58, వర్జ్యం: రా. 10.26 మొదలు 12.0 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన
నరవర యప్రియము తన మనంబునకును ద
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. మాఘ బ. పంచమి శుక్రవారం

మంచి సలహా

సాంకేతిక నైపుణ్యంలో స్వయం సమృద్ధిని గురించి మాట్లాడుతూ భారత్ ఇంజనీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సుసెక్ కొన్ని ముఖ్యమైన మాటలు చెప్పారు. స్వయం సమృద్ధి అన్నదానిని సాధించడం అవసరమే అయినా, ఆ సమృద్ధి సాధించడంలో సర్వ సంపన్నమైన సమగ్రతను సాధించుకోనేదాక అనగా సాంకేతిక నైపుణ్యాన్ని ఎటువంటి కొరతా లేకుండా దేశం, దేశానికి సమకూర్పు కొనగల స్థితి ఏర్పడేదాకా, దేశంలోనికి ఇతర దేశాలనుంచి సాంకేతిక విజ్ఞానం, నూతన సాంకేతిక విజ్ఞానం దిగుమతిని అరికట్టరాదని ఆయన అభిప్రాయపడుతున్నారు.

ఆధునిక విజ్ఞానం, నూతన సాంకేతిక విజ్ఞానం నిముషాల మీద పెరిగిపోతున్న ఈ ప్రపంచంలో స్వయంసమృద్ధి పేర మడికట్టు కొంటామంటే సరిపోదు. ఏ ఒక్క దేశం ఆధ్యస్థితి అయినా, ఆ దేశంయొక్క సమాజ సంపదలమీద, దానిని వినియోగంలోనికి తీసుకురావడం అన్నదానిమీద ఆధారపడి ఉంటుందన్న మాట నిజమే అయినా, ఇచ్చట ప్రధ్యాధారాలు అన్నదానికన్నా, ఆ సంపత్తిని వినియోగంలోనికి తీసుకురాగల నైపుణ్యాదికం ప్రస్తుత స్థితిలో ఉన్నప్పుడు, ఆ సంపత్తి దరితార్థమై, దేశంయొక్క ఆధ్యస్థితికి మూలకందం అవుతుంది.

ప్రపంచంలో ప్రతి దేశమున్నూ, ప్రతి ఇతర దేశం నుంచి ధనాదికం కన్నా ఈ రోజుల్లో నైపుణ్యాన్ని అధికంగా ఆకాంక్షిస్తున్నది. ఒక దేశం నుంచి నిపుణులైనవారు ఇతర దేశాలకు వస్తుంటే ఉన్నప్పుడు, ఆ ఎక్కువ దేశం అంతే మేరకు పూర్వం కన్నా అధ్యమున్నూ, ఆ పోగొట్టుకున్న దేశం దరిద్రమున్నూ అవుతున్నాయి ఇటీవల చెకోస్లొవేకియాలో రష్యా ఆక్రమణ తర్వాత పరిస్థితిని గురించి వ్యాఖ్యానిస్తూ, ఒకే పేత్తి పరిస్థితి ఇదే అన్నారు. ఇంతవరకు రష్యా ఆక్రమణ తర్వాత చెకోస్లొవేకియా నుంచి కొన్ని లక్షలమంది నిపుణులు వలారి అయినారని, అందువల్ల ఆ దేశం ఇప్పుడు ఉన్న ఆర్థిక రూపమైన ఇబ్బందులతోపాటు ఇంకా ఎక్కువ అయిన ఇబ్బందులకు లోనుకావలసిన పరిస్థితి ఏర్పడబోతున్నదని అన్నారు. మరి ఆ ఆక్రమణ నుంచి తప్పించుకు పారిపోయిన నిపుణులను ఇతర దేశాలు కండ్లకు అద్దుకు తీసుకొంటున్నాయి

ఇట్లా కాకుండా, అనేకమైన ఇతర కారణాలవలన సంభవం అవుతున్న సుధావుల వలన ఉంది. ఈ మేధావుల వలస సమస్య ప్రపంచ విస్తృతంగా ఉండి, ముఖ్యంగా వర్ధమాన దేశాలకు విపరీతమైన ఇబ్బంది కలిగిస్తున్నది. దేశం వారు పెద్ద చదువులు, గొప్ప వైపుణ్యాలు సంపాయించి ఇతర దేశాలకు పోతూఉండటం ఈ వలసలోని ముఖ్యాంశం. ఇందు మూలంగా వలస జరుగుతున్న దేశాలకు తీవ్ర నష్టమున్నూ, వలస చేరుతున్న దేశాలకు మంచి లాభమున్నూ, ఒనగూడి వస్తున్నాయి.

ఇది ప్రపంచంలో పరిస్థితి. కాని ఈ పరిస్థితికన్నా విపరీతమైన పరిస్థితి ఇంకొకటి ఉంది. దాని స్వరూపము, పద్ధతిగూడా విపరీతమైనవే. ఆ వైపరీత్యం సంకుచితమైన భావాలతో, మనస్తత్వంతో ప్రాదుర్భవించి, నైపుణ్యాన్ని, అభివృద్ధ సాధనకుగాను వచ్చిన పెట్టుబడులను సహింపలేక వెళ్లగొట్టేస్తూ ఉండటం జరుగుతున్నది. ఇప్పుడు ఆఫ్రికా దేశాలనుంచి ఆసియన్లను వెళ్లగొట్టడానికి జరుగుతున్న సన్నాహాలలో ఉన్న వైపరీత్యం ఇటువంటిదే. ఎందుచేతనంటే, ఇప్పుడు అక్కడనుండి వెళ్లగొట్టబడుతూ ఉన్న, హింసింపబడుతూఉన్న నైపుణ్యంగల మనుష్యుల వంటి నైపుణ్యంగల మనుష్యులు ఇంకా అద్భుత ఉండరు. అప్పుడు ఈ నైపుణ్యాలను వెడల నిడిపి నందువల్ల ఆ వెడల నడుపబడిన వారికన్నా, ఆ వెడల నిడిపిన దేశానికే లేక ప్రాంతానికే ఎక్కువ నష్టం వాటిల్లుతున్నది. అదివరకు ఆ నైపుణ్యాలు అద్భుత ఉండ, అని సాధిస్తూ వస్తున్న అభివృద్ధి విశేషం ఒక్కసారిగా కుంటితమై పోతుంది; దల్లవడి పోతుంది. ఒక విపరీత ధోరణి వల్ల పాడుచేసుకొన్న ఈ పరిస్థితిని తిరిగి స్వయంగా ఉద్ధరించుకోవాలంటే చాలాకాలం పడుతుంది పైగా ఏ నైపుణ్యశక్తులను వెళ్లగొట్టడం జరిగిందో అటువంటి శక్తులను ఇతరత్రా సంపాదించుకోవలసి ఉంటుంది. కనీసం ఆ రకం దేశాలు, లేక ప్రాంతాలు ఆ స్థాయిని సాధించే అంతవరకు అయినా అదితప్పదు.

అదీగాక సాంకేతిక నైపుణ్యం అన్నది ఎప్పటికీ అప్పుడు పెరిగిపోతూ ఉన్నది. కొన్ని దేశాలు ఈ వ్యవహారంలో ముందు ఉంటూ, కొన్ని వెనుక ఉంటున్నాయి. ఈ వెనక ఉన్న దేశాలు ఎంత ముందుకు పోయినా, ఆ ముందు ఉన్న దేశాలు ఇంకా ముందుకు పోతాయి ఇవ్వాళ అంతా కొత్త అనుకున్నవి రేపటికి పట్టి పాతవి అయిపోతున్నవి. ఈ పరిస్థితిని గుర్తెరిగి, వ్యవహరించ లేని జనం ఉన్నచోట, తమ నీడ యొక్క పరిధిని దాటి మాడి లేని జనం దురభిమానం అవిష్టం అయిన చోట, రెండు దేశాల మధ్యనే కాదు; ఒకే ప్రదేశంలో రెండు ప్రాంతాల మధ్య గూడా విపరీత పరిస్థితులు ఏర్పడ గల ప్రమాదం ఉంటుంది. ఇది పాత కొత్తల సంఘర్షణ వంటిది. ఇటువంటిది ఉన్నచోట, మేధావులు, నాయకులు ఈ పాత కొత్త మేలి కలయిక కోసం వలసినవి అవుతూ ఉంటాయి.

భారత్,జపాన్‌మధ్య ఆర్థిక సహకారం

టోక్యోలో 3 రోజుల చర్చలు సమాప్తి

టోక్యో, ఫిబ్రవరి 6:

భారత, జపానులమధ్య ఆర్థిక, శాస్త్రసాంకేతిక, సాంస్కృతిక రంగాలలో సహకారాన్ని పెంపొందించుకునే అనేక విషయాలపై ద్వైపాక్షిక చర్చలలో ఏకీభావం నుదిరిందని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న ఇక్కడ చెప్పారు.

భారత్, జపాన్ రాష్ట్ర ప్రతినిధులు సహకారానికి సంబంధించి మూడురోజులపాటు ఇక్కడ జరిగిన సమావేశాలతో ముగిసింది. ఈ సందర్భంలో ఒక సంయుక్త ప్రకటనకూడా వెలువడింది

జపాన్ ప్రతినిధివర్గ నాయకుడు విదేశాంగ శాఖ ఉపమంత్రి అయిన షినిచిరో మాట్లాడుతూ, గత మార్చిలో జరిగిన సమావేశాలలో ఉభయ దేశాల సమస్యలపై ప్రభావంగా చర్చించామని, ఆర్థికసహకారం వాణిజ్య విస్తరణ సమస్యలపై ముఖ్యంగా చర్చించామని తెలిపారు.

రెండు దేశాలమధ్య ప్రతి స్థాయిలోను, ప్రతి రంగంలోను పరస్పర చర్చలు, మార్పిడిలు జరగాలన్న అంశంపై ఉభయ ప్రతినిధి వర్గాలమధ్య అంగీకారం కుదిరింది.

ద్వైపాక్షికమైన అనేక సమస్యలపై ఈసారి సమావేశాలలో చర్చించామని శ్రీ టి. ఎన్. కౌల్ ప్రకటించారు, ప్రతిసారి జరిగిన సంప్రతింపుల సమావేశాల ఫలితంగా భారత్, జపాన్‌లమధ్య సదభిప్రాయ పరిధి లోతు అవుతున్నదని ఇద్దరు నాయకులు అన్నారు.

ఆసియాలో ప్రస్తుత పరిస్థితిపై కూడా చర్చలు జరిగినట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది. శ్రీ కౌల్‌తో ఈ సమావేశాలలో టోక్యో లోని భారత రాయబారి శ్రీ ఎస్. కె. జెకర్టీ, మరి ఆరుగురు అధికారులు తోడ్పడ్డారు.

శ్రీ కపుల్ బృందం జపాన్ విదేశాంగ మంత్రి శ్రీ కిసి అయిచిరో, ప్రధాని సాటోను కలుసుకొన్నారు. ఈ బృందం జపాన్‌లో రెండు రోజులపాటు పర్యటిస్తుంది.

ఆసియాలో ముఖ్యంగా ఆగ్నేయాసియాలో సైనికసంధుల ప్రమేయం గలిగిన ఎలాంటి ప్రాంతీయ ఆర్థిక సహకారంతోను తాము సంబంధం పెట్టుకోబోమని భారత్, జపాన్ ప్రతినిధివర్గ నాయకులు పత్రికాగోష్ఠిలో చెప్పారు.

32.5 కోట్ల డాలర్ల మేరకు, బహుళ చెల్లింపు వాయిదాను అంగీకరించే ఒప్పందంపై భారత రాయబారి శ్రీ ఎస్. కె. జెకర్టీ, జపాన్ ఎగుమతి, దిగుమతి వాణిజ్యబ్యాంకు చైర్మన్ సంతకాలు చేశారు.

—:o:—

తురుమామిడి హత్య కేసు

అయిదుగురు ముద్దాయిలకు ఉరిశిక్ష: జిల్లా జడ్జి తీర్పు

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 : చింతపల్లి ఏజెన్సీలోని తురుమామిడి హత్య కేసులో అయిదుగురు ముద్దాయిలు కొర్రామణి, కొర్రా దేవుడు, కొర్రాసింహం, కొర్రా లింగోం, వంటుల పన్నులకు మరణశిక్ష విధిస్తూ జిల్లా సెషన్సు జడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావు తీర్పు చెప్పారు.

ఏజెన్సీ ప్రాంతంలోని తురుమామిడిలో గత సెప్టెంబర్ 30 రాత్రి నలుగురిని హత్యచేయడం జరిగింది.

భూస్వామి మొండివల్లి సోమన్న, కుమారుడు, చిన్నయ్య, వొకరు పెద్దన్న గ్రహాపీ బుల్లెమ్మలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్యకావించారు. వారుగు రోజులు ఆలస్యంగా చింతపల్లి పోలీసు స్టేషనుకుఫిర్యాదు చేరింది.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. తరబ్బర్ దర్యాప్తు వ్యక్తిగత పర్యవేక్షణలో జరిగింది. పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ కె. హనుమంతరావు గొప్పదుగానాలకు చెందిన నేరస్తుల జాడ తీశారు. ముద్దాయిల నుంచి వెయ్యిరూపాయల విలువగల ఆస్తులు ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. (వ్య. వి.)

—:o:—

ఏలూరులో అన్నాదురై మృతికి సంతాపం

ఏలూరు, ఫిబ్రవరి 6: ఆదాయవ్యయ అంచనాలను చర్చించే విమిత్తం శ్రీ టి.ఎల్.ఎన్. సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమైన ఏలూరు, పురపాలక సంఘంవారు. అన్నాదురై మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించి, సమావేశాన్ని వాయిదా వేయడానికి తీర్మానించారు. (వ్య. వి.)

అవిరళ కృషి చేయని పక్షంలో దేశం ఆ పరిస్థితిచేత బాధ పడవలసిన స్థితి ఏర్పడిపోతుంది. ఇటువంటి సందర్భాలలో వస్తు నిష్ఠమైన తాత్విక దృష్టితో సాంకేతిక నిపుణులైనవారు ఇచ్చే సలహాలు పాటించి, పాలించబడవలసినవి అవుతూ ఉంటాయి.

బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు

ఫిబ్రవరి 10నుంచి ప్రారంభం

కలకత్తా, ఫిబ్రవరి 6— పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతరపు ఎన్నికల సందర్భంగా వోట్ల లెక్కింపు ఫిబ్రవరి 10 నుంచి నాలుగురోజులపాటు జరుగుతుంది. మొదటి రోజున కలకత్తాలోని దాక్షారియా, భాలిగంజి నియోజక వర్గాల వోట్లను లెక్కిస్తారు. ఫిబ్రవరి 11న 18 నియోజక వర్గాలలో వోట్లను, 12 వ తేదీన 114 నియోజక వర్గాలలో, వోట్లను 13 వ తేదీన 36 నియోజక వర్గాలలో వోట్లను లెక్కిస్తారు. పరిశీలన ఫిబ్రవరి 9 వ జరుగుతుంది.

—:o:—

చైనాపై ముఠాకట్టే భావం భారత్‌కు లేదు

విదేశాంగ కార్యదర్శి వివరణ

టోక్యో, ఫిబ్రవరి 6 : చైనాకుగాని, మరే దేశానికి గాని వ్యతిరేకంగా ముఠాకట్టడం భారతదేశం అభిమతం కాదని భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్నటున పేర్కొన్నారు.

పాన్ విదేశాంగ కార్యాలయంలో శ్రీ కౌల్ విలేకరులతో ప్రసంగిస్తూ పై విషయం తెలిపారు.

ఆగ్నేయాసియాలో శాంతిస్థాపనకై చైనా యితరదేశాలతో చేరగలదని భావిస్తున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా ప్రస్తుత విధానాన్ని మార్చు కొని నేనాటికైనా చైనా శాంతి కొరకు కృషిచేస్తుందనే తాము భావిస్తున్నట్లు శ్రీ కౌల్ అన్నారు.

—:o:—

అమెరికా సెనెటర్ల జీతాలు పెరుగుదల

వాషింగ్టన్, ఫిబ్రవరి 6: అమెరికా సెనెటర్లు నిన్న సెనెట్ సమావేశంలో తమ వేతనము 40 శాతానికి పెంచుతూ వోటుచేశారు. ఈ తీర్మానం ప్రకారం ఏడాదికి ఒక్కొక్కరికి 318750 రూపాయల చొప్పున జీతం లభిస్తుంది.

నేపాల్ వాణిజ్య బృందం భారత పర్యటన ప్రారంభం

అట్మండూ, ఫిబ్రవరి 6 : భారత ప్రభుత్వం ఆహ్వానంపై భారత్‌లో పర్యటించిన ఎనిమిది మంది సభ్యుల కల నేపాల్ వాణిజ్య ప్రతినిధి వర్గం నిన్న ఇక్కడకు తిరిగి వచ్చింది. వారికి స్వాగతం చెప్పినవారిలో భారత్‌రాయబారి శ్రీ రాజబహదూర్ కూడా ఉన్నారు.

భారత్‌ఎగుమతుల పెంపుదల కృషి

పరపతి సౌకర్యాల విషయంలో రిజర్వు బ్యాంకు తోడ్పాటు: ఎల్.కె. ఝా హామీ

బొంబాయి, ఫిబ్రవరి 6: పరపతి సౌకర్యాల కొరత కారణంగా భారతీయ ఎగుమతులు దెబ్బతినకుండా చూడాలని తాను ఆతురత చెందుతున్నానని రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. జా నిన్న ఇక్కడ అఖిలభారత ఎగుమతి దారుల మండలికి హామీ ఇచ్చారు.

పెద్ద మొత్తాలకు ఎగుమతులకు ఆర్డరు వచ్చినప్పుడు, భారతీయ ఎగుమతి దారుడు వాయిదాల చెల్లింపు పద్ధతిపై ఆ వస్తువులను సప్లయి చేయలేనప్పుడు రిజర్వు బ్యాంకు, పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు వారికి సహాయపడడానికి ప్రయత్నించగలదని ఆయన చెప్పారు. అయితే ఎగుమతి వాణిజ్యంలో సుస్థిరత ప్రధానమైన అంశమని ఆయన చెప్పారు.

గత పంచవత్సరం ఎగుమతులు బాగా పెరిగినవి ఎత్తుపైగా సంతోషపడడం విజ్ఞతకాదని, 1951– 52 పరిస్థితితో పోలిస్తే భారత ఎగుమతులలో పెద్ద మార్పు రాలేదని జపాన్ వంటి దేశం ఎగుమతులు తొమ్మిది రెట్లు పెరిగినవని గవర్నర్ అన్నారు.

ఎగుమతులు స్థాయి పెంపొందడానికి వీలుగా జపాన్ ఆర్థిక వ్యవస్థ శీఘ్రంగా అభివృద్ధి చెందడం దీనికి మచ్చుకి కారణమని, అదే విధంగా భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినప్పుడే ఎగుమతులు పెంపొందగలవని ఆయన తెలిపారు.

పశ్చాత్తరవంటి సంప్రదాయపు వస్తువులలో పెద్ద ఎగుమతిదారు అయిన జపాన్, వీటి పరిమాణాలను గుర్తించి రసాయనిక పదార్థాలు ఇంజనీరింగ్ ఉత్పత్తులు, భారీ యంత్రాల వంటి వాటి ఎగుమతులను కూడా పెంపొందించాలని ఆయన తెలియ జేశారు.

భారత సంప్రదాయ పద్ధతిగా ఎగుమతి చేసే వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమలకు సహాయపడవలసిన అవసరం పున్నదనడంలో ఎంతమాత్రం సందేహం లేదని, అయితే ఇతర వస్తువుల ఎగుమతులకు విదేశాలలో గల గిరాకీని కూడా గుర్తించాలని కోరారు.

ఇటీవల ఏర్పడిన అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ ద్రవ్య నిధి కింద కరెన్సీ ఏర్పాట్లలో మార్పు అవశ్యతపై మండలి అధ్యక్షులు శ్రీ చిమాభాయ్ జవేరి చేసిన ప్రస్తావనను గురించి ఆయన పేర్కొంటూ పెద్ద మార్పులకు ఏదైనా అవకాశం వుంటుందని తాము అనుకోవడం లేదన్నారు.

ప్రపంచ వ్యాపితంగా పెద్ద ఎత్తున భారత వస్తువుల సప్లయికి ఏర్పాట్లు చేస్తున్నట్లు 1969– 70 లో ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతికి పెద్ద లక్ష్యాన్ని రూపొందిస్తున్నారు.

1968– 69 భారత ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు అంతకు ముందు సంవత్సరంలో కంటే రెట్టింపు పెరిగాయి. ప్రస్తుత సంవత్సరం ఎగుమతుల విలువ 90 కోట్ల రూపాయల దాకా వుండగలదని భావించబడుతున్నది. అదేమరి 1969– 70లో ఎగుమతులు లక్ష్యం 100కోట్ల రూపాయలు దాటగలదని అంచనా.

ఇంజనీరింగ్ పరిశ్రమల ప్రతినిధులు ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతుల అభివృద్ధి మండలి ప్రతినిధులతో చర్చించేందుకు వాణిజ్య మంత్రిత్వ శాఖ పరయుక్త కార్యదర్శి శ్రీ ఎ. పి. దేవర్జీ నిన్న కలకత్తాలో జరుగుతున్నారు.

పాక్ ప్రతిపక్షాలకు అయూబ్ ఆహ్వానం

రావల్పిండిలో 17న చర్చలకై

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : పాకిస్తాన్ ప్రతిపక్షాల కోరికలను గురించి చర్చించడానికి, దేశంలో రాజకీయ పరిస్థితి సమీక్షించడానికి ఫిబ్రవరి 17వ రావల్పిండిలో తమను కలుసుకొనవలసిందని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నిన్న ప్రతిపక్షాలకు ఆహ్వానం పంపారు.

పాకిస్తాన్ ఉభయ పార్శ్వాలలోను జరిగిన ఆందోళన కారణంగా గత రెండు వారాల్లోను కనీసం 32 మంది మరణించడం, 2 వేల మంది అరెస్టు కావడం జరిగింది.

ప్రజాస్వామిక కార్యాచరణ సంఘం కన్వీనర్ నవాబ్‌జాదా నస్రుల్లాఖాన్‌కు వ్రాసిన లేఖలో అయూబ్ తమ ఆహ్వానం పొందువారవారని, ఆ లేఖ లాహోర్‌లో నిన్న ఆయనకు అందజేయబడిందని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది. (యు.ఎన్.ఐ.)

ప్రతిపక్ష నాయకుల సమావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— పాకిస్తాన్‌లో ప్రస్తుతం నెలకొనివున్న రాజకీయ పరిస్థితిపై ప్రజాస్వామ్య కార్యాచరణసంఘ నాయకులు నవాబ్‌జడ నసరుల్లాఖాన్, చౌదరి మహమ్మద్‌అలీలు మొన్న ఎయిర్‌మార్షల్ అస్కర్ ఖాన్‌తో సుదీర్ఘమైన సంభాషణలు జరిపారు.

శ్రీ నసరుల్లాఖాన్ యిటీవల కైదులో వున్న శ్రీ భుట్టోతోగూడా సుదీర్ఘ సంభాషణలు జరిపారు.

ప్రతిపక్ష నాయకులతో సంభాషణలు జరపటానికి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రతిపాదనపై తూర్పుపాకిస్తాన్‌లోని ప్రజాస్వామ్య కార్యాచరణ సంఘం అభిప్రాయం తెలుసుకొనటానికై శ్రీ నసరుల్లాఖాన్ ఢాకా బయలుదేరి వెడుతున్నారు.

ఇది యిలా వుండగా, తమ ప్రస్తుత ఆందోళనను కొనసాగించటానికే తూర్పు పాకిస్తాన్ ప్రజాస్వామ్య కార్యాచరణ సంఘం నిర్ణయించినట్లు పాకిస్తాన్ అసోసియేటెడ్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఇటలీలో 2 కోట్ల కార్మికుల సమ్మె

పెక్కుచోట్ల పోలీసులతో ఘర్షణ

రోమ్, ఫిబ్రవరి 6: ఇటలీలో నిన్న జరిగిన సార్వత్రిక సమ్మెలో రెండుకోట్ల మంది కార్మికులు పాల్గొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఇటలీలో ఇంత పెద్ద సమ్మె ఎన్నడూ జరుగలేదు.

పొదుపు పెన్షన్ కోసం ఈ సమ్మె జరిగింది. పెద్దనగరాలలో అల్లర్లు, దుర్భాషల కాండ జరుగుచున్నప్పటికీ ఆందోళనలో పోలీసు అధికారులు కిట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. కార్మికులు అన్నిపెద్దనగరాలలోను పెద్దఎత్తున ప్రదర్శనలు జరిపారు. గత 10 రోజులలోను పేపర్స్ పాండు మొదలైన పెక్కునగరాలలో పోలీసులకు ప్రదర్శనలకు మధ్య తీవ్ర సంఘర్షణలు జరిగాయి.

ఇటలీలో నిన్న పారిశ్రామిక రంగం యావత్తు స్తంభించి పోయింది.

—:o:—

కొరియామా, ఫిబ్రవరి 6: టోక్యోకు 210 కిలోమీటర్లదూరంలోగల కొరియామానగరంలో ఒక మూడుఅంతస్తుల హోటలు భవనానికి అగ్ని ప్రమాదం సంభవించి భవనం కూలిపోయిన ఫలితంగా 15 మంది మరణించారు.

లేఖలు :

ఆంధ్ర - తెలంగాణా సమస్య

నేటి రాష్ట్ర రాజకీయములు

ఆర్యా !

భారత దేశమే బానిస దేశమై నానా జాతులు వారిచే తన్నులు తింటూ శతాబ్దముల తరబడి శవప్రాయముగా పడియున్న జాతి యొక్క మహోత్సవ నాయకత్వము క్రింద మేల్కాంచి, 'సూర్యుడు అస్తమించని సామ్రాజ్యము' అని ప్రసిద్ధి వెందినదాని చెరనుండి బయటపడి 'మా జాతి పిఠ' శత వార్షికోత్సవము జరుపుకొనుచున్నామని బడాయిలు కొట్టుచు లక్షల కొలది ధనము వెచ్చించుచున్న నాయకమ్మన్యుల ఆధ్వర్యము క్రిందనేకదా యీ తెలంగాణా వాక్కులు, ప్రత్యేక తెలంగాణా, ఆంధ్రులు తిరోగమించవలెను. ఆంధ్రుల ప్రాణములకు, ఆస్తులకు భద్రత లేక వెర్రి నినాదములతో పిచ్చిచేష్టలతో, దోపిడీకాండతో జరుగుచున్న పైశాచిక రాజకీయములు గాని, నాయకత్వము గాని దేశమును ఏ స్థితికి తీసుకునిపోవునో గమనించెదరు గాక!

తెలంగాణావారు, తెలంగాణా మంత్రులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో లేరా? ఈ ప్రభుత్వము ప్రారంభమై ఎంతకాలమైనదో? ఈ తెలంగాణా మంత్రులు ప్రజల రక్షణ కొరకే కదా యధ్యక్షత నున్నది. ఎంతమంది మంత్రులున్నారు? వీరేమి చేయుచున్నారు? కంచెయే చేను మేయుచున్నదా? ఇంతకు తెలంగాణా వారెవరు? ఆంధ్రులెవరు? బ్రిటిష్ ప్రభుత్వముతో ప్రత్యేక తెలంగాణా కొరకు పోట్లాడిన వీరులెవరేవాయున్నారా? ఆ సేతు హిమాచల పర్యంతము కలిపి పోట్లాడగా కదా స్వరాజ్యము వచ్చినది. ఇప్పుడీ ప్రత్యేకత. యింతవరకు దొరికితే యుగలదు! అప్పుడే యిది దోపిడీల క్రింద దిగినదే! ఇది ప్రజల తప్పా? నాయకుల తప్పా? సత్యము బయటపడదని యే భావించుచున్నారా? ఏ ప్రజలు కాని, యే నాయకులు కాని బోకిరింపులతో యెంత కాలము బ్రతుకు గలరు? స్వరాజ్యము వచ్చి ఇరవై రెండు సంవత్సరములు కాలేదే? ఒక దెయ్యము పోతే యిప్పుడు యెన్ని దెయ్యములో ప్రజలను పీడించుచున్నది. ఆసేతు హిమాచల పర్యంతం ఒక ప్రజకు మరియొకరికి పోరాటమున్నదా? అటువంటి పోరాటమే వుంటే జీవితము నడువగలదా! ప్రజలు మిత్రముగా వుండుట కొరకే కదా రాజ్యాంగము ఏర్పడినది? కట్టె వంకపాయి తీర్చుకుముందే నాయకులు పేల్కాంచి తమ పదవులకు చక్కదిద్దుకొని ప్రజలకు క్షేమము చేకూర్చెదరు గాక!

(తిరుక మందిగింటి జగన్నాథశాస్త్రి.

సోదరులకు మనవి

ఆర్యా !

తెలంగాణా ప్రజల హక్కుల రక్షణకై అన్ని రాజకీయ పక్షాల నాయకులు సమిష్టిగానే చేసిన విజ్ఞప్తిని అవలు జరపడంలో ఆంధ్ర ప్రాంత ప్రజానీకానికి అన్యాయం జరుగకుండా ప్రభుత్వం తగు జాగ్రత్త వహించడంలోనే ముక్కోటి ఆంధ్రుల సమైక్యతా అభివృద్ధి ఆధారపడి ఉన్నాయి.

నేడు సాగుచుండిన అరాచక చర్యలు నాటి దేశ విభజన కాలములో జరిగిన దారుణ హత్యా కాండను గుర్తుకు తెస్తుంది. ఈ హింసాకాండను అరికట్టి తిరిగి రాష్ట్రములో శాంతి భద్రతలను నెలకొల్పటానికి పోలీస్ మరియు సైనిక సహాయము అవసరమే అయినా, కొందరి ప్రోద్బలంతో సోదరాంధ్రుల మధ్య నేడు అనుదినము పెరుగుచుండిన పరస్పర భయాందోళనలను సమూలముగదూరుపుమాసి,ముక్కోటి ఆంధ్రులు ఒకటేనన్న నిశాల సమైక్యతా దృక్పథాన్ని కలిగించుటకై మన నాయకులు తక్షణం కృషి ప్రారంభించవలసి వుంది. దీనికి నాందిగా మన నాయకులు వెంటనే నేటి కల్లోల ప్రాంతాలలోని ప్రజల మధ్యకు వెళ్లి ఉద్రిక్తతను తగ్గించు కృషిలో మేము కూడ పాల్గొని కార్యకర్తలమగా మా సహాయ సహకారాన్ని సంపూర్ణముగా ఇవ్వగలమని మనవి చేస్తున్నాము.

నాటి రక్తకాసారం దుండగాలకు గురియై ప్రాణాలతో బయట పడిన తెలంగాణా ఆంధ్రులను సోదరాంధ్రులు తమ బంధువుల కంటె మిన్నగా అభిమానించి,ఆదరించి రక్షించిన విషయం మన తెలంగాణా సోదరులు ఒకసారిగుర్తుకు తెచ్చుకొని, నేడు తమ ప్రాంతములోని సోదరాంధ్రులపై జరుపుచున్న అత్యాచారములను విరమించగలరని విశ్వసిస్తున్నాము. ఎచ్చట కల్లోలము జరిగినా కష్ట నష్టాలకు గురికావలసింది మనమేనన్న నిజాన్ని ఆంధ్రప్రజలు గుర్తించి, తమ ప్రతి చర్యలను విరమించవలసిందిగా కోరుచున్నాము.

(దీరా) ప్రగడ కోటయ్య (ఎం.ఎల్.సి)
వి. పి. కేశవరావు (ఎం. ఎల్. సి)

• • •

అసలు విషయాలు

ఆర్యా !

కేవలంఆంధ్రులపై పగతో తెలంగాణావాక్కుల రక్షణోద్యమంమొదలుకాలేదుఆద్యమాన్నిఅభివర్ణించి నిర్ణయించు ప్రకారం ఉపసంహరించడం జరిగింది. తెలంగాణావారికి ఉద్యోగాలు కావాలనీ, తెలంగాణా నిధి ఎంతకు ఖర్చు చేయబడలేదని, ఎన్నో ఇతర విషయాలలో జరిగిన అన్యాయాల గురించి ఉద్యమం సడుపు కొనటంలో ఆంధ్రుల వాక్కులకు ఎక్కడ భంగం వాటిల్లిందో కాని నాకు అర్థంకావడం లేదు. పైగా ఆ తెలంగాణా ఉద్యమానికి ప్రతిగా ఆంధ్రలో ఉద్యమం లేపారంటే అక్కడి నాయకులు, పెద్దలు, ఎంత స్వార్థపరులో, అక్కడి విద్యార్థులు నాయకులచేతు ల్లోనికీలుబొమ్మలుగానడుస్తున్నారో, తెలంగాణా గ్రామాలపై దుర్మార్గం ప్రకటించినట్లు శత్రువులమాదిరిగా,30లారీలలో విజయవాడనుండి బయలుదేరడమంటే ప్రముఖుల ప్రోత్సాహం లేకుండా ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగబోవని ఎవరికైనా అర్థమవుతుంది. ఆంధ్రులు, తెలంగాణావారు అనే భేదంలేదు. ఇప్పటికీ కమ్మంజిల్లాలోకాని, ఈ గ్రామాలలో కాని ఎంతో మంది ఆంధ్రులు హాయిగా, నిర్భయంగా జీవిస్తున్నారు. పైగా అక్కడ జరిపే అక్రమాలు, దాడులను వారు నిమర్మించడమే కాక, ఇక్కడి ఆంధ్రుల రక్షణకు ఆ చర్యలు ఏ విధంగా ఉపకరిస్తాయని ప్రశ్నిస్తూ, ఇక్కడ ఇంకా ఉద్రిక్తమవుతుందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని పెద్దలు, పత్రికా ప్రముఖులు ఈ ప్రాంతాలను దర్శించి వాస్తవాన్ని అందరికీ తెలియపరచమని, నేను అర్థిస్తున్నాను. కాని, ఈ విధంగా తెలంగాణా, ఆంధ్రలను చీల్చాలని ప్రయత్నించడంగాని, ఆంధ్రులు తెలంగాణులు వేరనిగాని ప్రయత్నించే స్వార్థపరులు, ఉద్యమం పేరుతో దోచుకునే రవుడీమూకలు, దుష్టుల చర్యలే తప్ప, ఈ అక్రమాలకు ఏ విధమైన అర్థం లేదని స్పష్టపడుతోంది. స్వార్థపరుల ప్రయోజనాల కోసం ఈ ఉద్యమం ఆంధ్రలో మొదలయింది. అక్కడి పోలీసులు తగు చర్యలు తీసుకోకపోవడంవల్ల అనేక అక్రమాలు తెలంగాణా వారిపై ఆంధ్రలో జరగడం, ఆవార్తలు, ఇక్కడి వాస్తవాన్ని ఏ వార్తా పత్రికా ప్రకటించకపోవడం శోచనీయమనీ, ఆంధ్రులగురించి మాత్రమే పత్రికలు వ్రాయడం అన్యాయమనీ, వాస్తవాన్ని ప్రకటించడానికి పత్రికలు ప్రాంతీయతత్వాన్ని వదిలేసి సమర్పించవలయనీ, పత్రికా ప్రముఖులకు సవినయంగా మనవి చేస్త

తెలంగాణాలో ఆంధ్రులకు రక్షణ లేని పరిస్థితులు

రాష్ట్రంలో పెక్కుచోట్ల నిరసన: హర్తాళ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 : బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ అనంతరావు అధ్యక్షతన పౌరసభ జరిగింది. పెద్ద మనుషుల ఒప్పందాన్ని అమలు పరచవలసిన అవసరం ఏర్పడిందన్న అంశంతో ఏకీభవిస్తూ ఫిబ్రవరి 12 లోగా వివిధములయిన అభిప్రాయాలు గల వారితో విస్తృత సమావేశాన్ని ఏర్పరచవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు. ఫిబ్రవరి 28లోగా ఆయిదువేల మంది ఆంధ్రులను తెలంగాణా నుంచి పంపివేయాలన్న అంశాన్ని పరిశీలించడానికి అవసరమన్నారు.

అయితే వారిని తెలంగాణా నుంచి పంపివేయడానికి సమావేశం వారు అంగీకరించలేదు.

ప్రతి విశ్వ విద్యాలయంలో నాలుగింట ఒక వంతు స్థానాలు యితర విశ్వవిద్యాలయాల నుంచి వచ్చేవారికోసం ఉంచాలన్నారు. ఒకే చోట పరిశ్రమలు నెలకొల్పకుంటే రాష్ట్రం అంతటా పరిశ్రమలు నెలకొల్పాలని సమావేశం వారు తీర్మానించారు. ఉద్యోగాల నుంచి తగ్గించేందర్భంలో సాంకేతికపరిజ్ఞానం కలవారిని ముల్కీతో సంబంధం లేకుండా ఉద్యోగాలలో ఉంచాలన్నారు. (స్వ. వి.)

ఒంగోలులో హర్తాళ్

ఒంగోలు, ఫిబ్రవరి 6: తెలంగాణాలో ఆంధ్రులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ఇక్కడి విద్యార్థులు నిన్న హర్తాళ్ చేశారు. దుకాణాలన్నీ మూసివేశారు.

నిన్న సాయంత్రం జరిగిన అఖిలపక్షసభకు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ తాతాలక్ష్మి సరిసింహస్వామి అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ చింతా రామచంద్రారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ వి. సి. శేషారావు, శ్రీనివాసన్ వెంకటస్వామి కం. శ్రీ సి. వి. సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ నందిరాజు (శ్రీ హరిరావు జ. సం) శ్రీ కిరవాది వెంకటేశ్వర్లు 'కం, శ్రీ వి. కృష్ణారెడ్డి (విద్యార్థి సంఘం) శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు (విద్యార్థి సమాఖ్య) శ్రీ డి. వి. రమణారెడ్డి (వి. కా.ం) శ్రీ బి. రామిరెడ్డి (వి. వి.) శ్రీ యం. వివేకానంద, శ్రీ కె. ఆదినారాయణ (విద్యార్థులు) శ్రీ పిరిపల్లి వెంకటేశ్వర్లు (నాయీ బ్రాహ్మణ సంఘం) లు ప్రసంగించారు. తెలంగాణాలో అత్యాచారాలకు గురయిన ఆంధ్రుల పట్ల సానుభూతిని వ్యక్తపరచారు. అరాచక శక్తులను అణచివేయవలసిందిగా కోరారు. శ్రీ రంగా కార్యులు మృతికి సంతాపం వ్యక్తపరచారు. శ్రీ పి.వి. సుబ్రహ్మణ్యశాస్త్రి వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

కర్నూలులో హర్తాళ్

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 6 : తెలంగాణాప్రాంతంలోని ఆంధ్రులకు ప్రభుత్వం రక్షణ యివ్వలేక పోవడాన్ని ఖండించుతూ, స్వప్రయోజనం ఆశించే రాజకీయ నాయకుల చేతుల్లో తెలంగాణా విద్యార్థులు కీలుబొమ్మల్లా ఆడడం మంచిదికాదని స్థానిక వైద్య, ఉస్మానియా, ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల కార్యావరణ సమితి ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో విద్యార్థులు తీర్మానం చేశారు. కొండారెడ్డి బురుజువద్దా నంలో జరిగిన బహిరంగసభకు శ్రీ జి. తిమ్మారెడ్డి (విద్యార్థి) అధ్యక్షత వహించారు. బహిరంగ సభకు దాదాపు పదివేలమంది హాజరైనారు

కర్నూలు పట్టణంలోని దుకాణాలు, కాఫీ హోటళ్లు, రైళ్లు, బస్సులు, శాంతియుతంగా హర్తాళ్ జరిపినవి.

తర్వాత ప్రత్యేక తెలంగాణా కోసం ఆందోళన చేస్తున్న తెలంగాణా విద్యార్థుల చర్యలను ఖండించుతూ మరొక తీర్మానం చేశారు.

శ్రీయుతులు బి. రామమోహనరెడ్డి (ఉస్మానియా) ఎం. స్వామిరావు (బి. టి. కళాశాల) ఎల్. కృష్ణరాజు (ఉస్మానియా) సి. ఎల్. రామానుజం (ఉస్మానియా) బంకిన్న (మెడికల్) వి. వి. సుబ్రహ్మణ్యం (మెడికల్) ఎస్. ప్రభాకర రెడ్డి (ఉస్మానియా) షబీరు ఆలీ, ఇమ్యూనల్ (ఉస్మానియా) మాట్లాడారు.

ఉస్మానియా కళాశాల విద్యార్థుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. శ్రీనివాసరెడ్డి వందన సమర్పణం చేశారు.

కర్నూలు పట్టణంలో ఎలాంటి ఆందోళనలు, అల్లరులను కలుగకుండా జిల్లా పోలీసు అధికారి శ్రీ పి. వి. రంగయ్య నాయుడు, డి. ఎస్. పి. శ్రీ ఆర్. వి. కృష్ణారావు, పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ వాజీజాన్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. వెంకట శివయ్య, తహసీలుదారు శ్రీ పి. వి. శేషయ్య, సబ్ ఇన్స్పెక్టరు శ్రీ చంద్రశేఖరరెడ్డి, జయపాలు, తులసీరాం, టి. వి నాయుడు చాల జాగ్రత్తగా ఏర్పాట్లు చేశారు.

కర్నూలు పట్టణంలోని న్యాయ వాదులు సంఘ తీర్మానం ప్రకారం న్యాయవాదులు కూడా కోర్టులకు హాజరు కాలేదు.

సంధ్యాల

సంధ్యాల పట్టణంలో కూడాపూర్తిహర్తాళ్ జరిగినది స్థానిక కళాశాల హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు అలాగే డోన్ గ్రామంలో కూడా హర్తాళ్ జరిగినది

కర్నూలు కళాశాల విద్యార్థులు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై పరిణామానికి సానుభూతి ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెల్పారు (స్వ. వి.)

చీపురుపల్లి

చీపురుపల్లి, ఫిబ్రవరి 6: స్థానిక జిల్లా పరిషదున్నత పాఠశాల విద్యార్థి సంఘం ఆధ్వర్యాన తెలంగాణా హక్కుల రక్షణకు నిరసనగా విద్యార్థి బృందం శ్రీ ఆర్. క్రిష్ణ, యస్. లక్ష్మణరావు, కె. నాగరాజు నాయకత్వంలో సమ్మె జరిపారు. స్థానికంగా ఉన్న పాటశాలలను, దుకాణాలను మూయించారు. విద్యార్థులందరూ సుమారు 500 మంది పుర వీధులలో కాసు బ్రహ్మానందరెడ్డి గడ్డి బొమ్మను పూర్తిగింది పట్టణ మధ్యలో దహనం చేశారు.

ఆ సందర్భంగా ఆంధ్ర ప్రభుత్వం ప్రాంతీయ దృక్పథాన్ని విడనాడాలని, తెలంగాణాలోని ఆంధ్రులకు రక్షణనీయాలని, అరాచకాలకు నిలయముకానీయకఆంధ్రప్రదేశ్ సమైక్యతను కృషి చేయాలని నినాదాలు చేస్తూ ప్రశాంతంగా పురవీధులలో తిరిగారు.

ఆర్. ప్రభుదాస్, కె. రామకృష్ణ, కె. జగదీశ్వరరావు, యస్. రామారావు, ఆర్. లక్ష్మీనాయుడు, క్రమశిక్షణతో విద్యార్థులందరూ వర్తించేలా బాధ్యత వహించారు.

కొత్తపేటలో హర్తాళ్

అంబాజీపేట, ఫిబ్రవరి 6 : కొత్తపేటలో పూర్తి హర్తాళ్ జరిగింది. వ్యాపార సంస్థ, సినిమా హాలులు, హోటళ్లు మూసివేశారు. తాలూకా కార్యాలయం ముందు బ్రహ్మానంద రెడ్డి ది స్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆర్. టి. సి. బస్సుల ప్రయివేటు బస్సుల రాకపోకలను విద్యార్థులు కొనసాగనీయలేదు.

విద్యార్థుల ఆందోళన ప్రశాంతంగా సాగుతున్నది. (స్వ. వి)

పొబ్బిలిలో హర్తాళ్

పొబ్బిలి, ఫిబ్రవరి 6 : తెలంగాణాలో ఆంధ్రులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా పొబ్బిలిలో పూర్తి హర్తాళ్ జరిగింది. దుకాణాలు, సినిమాలు, కాఫీహోటళ్లు అన్నీ కట్టివేశారు. ప్రశాంతంగా హర్తాళ్ జరిగింది. రెండు వేల మంది పట్టణంలో నిన్న పూలేగింపు జరిపారు.

కందుకూరు న్యాయవాదుల నిరసన

కందుకూరు, ఫిబ్రవరి 6: తెలంగాణాకు సంబంధించిన పెద్ద మనుషుల ఒప్పందాన్ని 1969 తదుపరి కూడా పాటించే ప్రభుత్వ వైఖరికి కందుకూరు న్యాయవాదుల సంఘం వారు విచారం వెలిబుచ్చారు.

తెలంగాణాలో ఉన్న ముల్కీలకు వారిపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వ అవదానివైఖరికి ఆందోళన వెలిబుచ్చారు.

తెలంగాణాలో అత్యాచారాలవల్ల పట్టపడిన వారికి ప్రభుత్వం సహాయం చేయాలన్నారు.

సుంటూరు పురపాలక సంఘం వారు జనవరి 24వ తేదీ సభను పురపాలక సంఘం వారు సమావేశమిస్తున్న జపాన్ వాణిజ్య ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ తకేషి ఒకుమురా. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ చేబోలు హనుమయ్యగారు కూడా వి ఉంగో కూడ చ్చు

తెలంగాణా ప్రాంతం నుంచి మరో 1000 మంది రాక

విజయవాడ, ఫిబ్రవరి 6 : నిన్నటి ఉదయం నుండి యీ రోజు ఉదయం వరకు తెలంగాణా ప్రాంతంలో వివిధ జిల్లాల నుండి యిక్కడికి రైళ్లలోను, బస్సులలోను సుమారు వెయ్యి మంది ఆంధ్ర శరణార్థులు వచ్చారు. అందులో సుమారు 300 మంది నేరుగా వెళ్లిపోయారు. మిగతావారు ఇక్కడ కొంతవిశ్రాంతి తీసుకొని తమ తమ గ్రామాలకు వెళ్లిపోయారు.

తెనాలి తాలూకా అమృతలూరులోని జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు, యువజన సాహితీ సమితి సభ్యులు కూడా యీ రోజు వారికి కాఫీ టిఫిన్, భోజన సౌకర్యాలు అందచేశారు.

రక్షణ క్యాంపులు

తెలంగాణా ఆందోళనోద్యమంలో మొన్నటి నుండి సూతన పరిణామం ఏర్పడింది ఒక మూల ఉద్యమ నిర్వాహకులు 'ఆంధ్రులు వెళ్లిపోవాలి', ఆంధ్రాన్ గోబాక్ అనే ఉద్యమం ప్రారంభించి ఆంధ్రులను వెళ్లకొట్టేస్తూంటే ఆంధ్ర ఉద్యోగులెప్పుడూ తెలంగాణా ప్రాంతం వదిలి వెళ్లకూడదు అని కలెక్టర్లు ఆదేశించినట్లు వారు చెపుతున్నారు.

ఆంధ్రులకు రక్షణ యిస్తామని, వారెప్పుడు వెళ్లనవసరంలేదని చెప్పుతూ వారి కుటుంబాల వారందరిని ఒకచోట చేర్చి రక్షణ ఏర్పాట్లు చేస్తున్నారట.

భయపడ్డయిన తరువాతనే ఉద్యోగ కార్యాలయాలకు వెళ్లవచ్చని చెప్పి అక్కడే భోజన సౌకర్యాలు కలుగ జేస్తున్నారట. అయితే బయటికి రావటానికి యింకా భయంగా ఉండటం వల్ల ఆ క్యాంపులలో ఉండటం యిష్టం లేక ఒకరొక్కరే వస్తున్నారు అని వారు చెపుతున్నారు.

ఈ విధంగా కరీంనగర్‌లో సుమారు 600 మంది మూడు రోజులపాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో పోలీసు రక్షణలో వున్నారట. అలాగే యింకా కొన్ని ప్రాంతాలలో కూడా జరుగుతున్నట్లు ఆంధ్రులు వెళ్లిపోవాలన్న పిలుపులేకుతున్నట్లు చెబుతున్నారు. దీనికి తోడు మూడు రోజులపాటు అక్కడ బస్సులు నడవలేదట. నిన్నటే బస్సులు మరల ప్రారంభమైనాయని యింకా చాలా మంది రావాలని ఆదుర్దా పడుతున్నారని వారు చెబుతున్నారు.

బెల్లంపల్లి, రామకృష్ణాపురం

ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి రామకృష్ణాపురం గ్రామాలనుండి యీ రోజు చాలా మంది వచ్చారు. బొగ్గుగనుల అండర్ మేనేజరు ఇళ్లు లూటీ చేశారుట. ఆయన యీ రోజు ఉదయం వచ్చారు. అసిస్టెంటు ఇంజనీయరుయిళ్లు లూటీ చేస్తుండగా పోలీసులు కాల్పులు చేశారట. అక్కడ 150 ఆంధ్ర కుటుంబాలున్నాయట. వారందరిని ఒకచోట చేర్చి రక్షణ కల్పిస్తున్నారట. అలాగే మందమర్రిలోని 50 కుటుంబాలను కూడా ఒకచోట చేర్చి రక్షణ కల్పిస్తున్నారట. కాని వెళ్లిపోయి రావటానికి అవకాశం యివ్వలేదట.

కరీంనగర్

కరీంనగర్‌లో నిరాహారదీక్ష సాగిస్తున్న పండర్పంలో విద్యార్థుల గుంపులపై 3 వ తేదీన లాఠీఛార్జి జరిగిందని దానిలో ఆంధ్రులను యింకా తీవ్రంగా బెదిరిస్తున్నారని వారు చెపుతున్నారు. జిల్లా పరిషత్ హైస్కూలులో రక్షణ క్యాంపులలో వుంచుతున్నారుట.

కరీంనగర్, వరంగల్ జిల్లాలలో జిల్లా కేంద్రాలలో హైస్కూళ్లు నియమించిన తాలూకా గ్రామ ప్రాంతాలలో మాత్రం ఆంధ్రులకు రక్షణ ఏర్పాట్లు లేవట. ఆ ప్రాంతంలోని ముస్లిం, సలబ్ మంది ఆంధ్ర లెక్చరర్లు కూడా భయపడి వచ్చారుట.

పెద్దపల్లి పెద్ద విజిటర్ (మహిళ) చామన పల్లిలోని ఒక ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి రాఫ్ వర్క్స్‌లో పని చేసే వ్యక్తి కూడా యిక్కడికి వచ్చేశారు.

కరీంనగర్‌లోని ఎస్. ఎస్. ఎస్. ఇన్‌స్పెక్టరు తన కుటుంబంతో పాటు మరో 6 కుటుంబాలను కూడా తరలించి తీసుకొచ్చారు.

ఒక్క కరీంనగర్ నుండి నిన్నటి రోజు 200 మంది వచ్చేశారు. నిజామాబాదు జిల్లాలోను, మరో 100 మంది హైదరాబాద్ మీదుగా వచ్చేశారు.

సూర్యాపేట

సూర్యాపేటలో మాత్రం పరిస్థితి కొంత మెరుగుగానే వున్నట్లు కనిపిస్తోంది. స్థానిక పెద్దలు, అధికారులు కూడా ఆంధ్రులకు రక్షణ హామీలు యిచ్చి ఆందోళనలు కలుగకుండా రక్షణ యిస్తున్నారట.

నిన్నటిరోజు లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ అగ్రికల్చరల్ అసిస్టెంటు (మూసి ప్రాజెక్టు) శ్రీ తాటేపల్లి సూర్యనారాయణమూర్తి యూరోపు ఉదయం "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ, జనవరి 29 న విద్యార్థులు కొందరు తమ యింటికి వచ్చి 24 గంటలలోపుగా ఖాళీ చేసి పోవాలని హెచ్చరించిపోయారని, యింటి యజమానినికూడాబెదిరించారని, అయితే 30 వ తేదీన తాము పురపాలకసంఘ అధ్యక్షుని, సభ్యులను, పోలీసు అధికారులను, గ్రామ పెద్దలను కలుసుకోగా వారందరూ కూడా తమ సంపూర్ణమైన హామీ యిచ్చారని, పోలీసు అధికారులు కూడా రోజూ రాత్రిళ్లు తమ యింటికి గస్తీ నిర్వహిస్తున్నారని, అలాగే అక్కడున్న మరి కొన్ని ఆంధ్ర కుటుంబాలకు కూడా రక్షణ నిస్తున్నారని తెలియజేశారు. అయినా కుటుంబంలో అక్కడ వుండటం అంత శ్రేయస్కరం కాదని ఆంధ్రులు భావించటం వల్ల తాము సెలవు పెట్టి వచ్చేశామని అన్నారు.

నిరాహార దీక్షలు

శ్రీ. వి. ఎస్. కళాశాలకు చెందిన విద్యార్థులు రిలే నిరాహార దీక్షలు సాగిస్తూనే వున్నారు. ఈ రోజు శ్రీయుతులు మిర్యాల సుబ్బారావు, పరిటాల వెంకటస్వామి, యు. నారాయణరెడ్డి, కొప్పుల వెంకటరమణారావు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

అలాగే బెంజి కంపెనీ ఎదురుగా నిరవధికంగా నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ ఎం. రామమోహనరావుకు సానుభూతిగా నిన్నటి రోజు యిద్దరు, ఈ రోజు యిద్దరు యువకులు 24 గంటల రిలే నిరాహారదీక్ష సాగించారు.

తెలంగాణా ఉద్యోగాలు

డా. టి.వి.ఎస్. ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 6 : ఆంధ్రలోకాని, తెలంగాణాలో కాని మరీచోటగాని విద్యావంతులలో నిరుద్యోగం వంటి మహత్తర సమస్య ప్రాంతీయ ప్రాపంచిక మీద పరిష్కారంకాదని జాతీయ సమైక్యతకు అది దోహదం చేయదని శాసన సభ్యులు డా. టి. వి. ఎస్. చలపతిరావు ఒక పత్రికా ప్రకటన చేస్తున్నారు. ఒక ప్రాంతం వారికి మరో ప్రాంతంవారికి నష్టం కలిగించే విధంగా ఉద్యోగ అవకాశాలు కలిగించటం జబ్బును తీవ్రతరం చేసే పరిష్కారంలాంటిదన్నారు. ఈ విషయాన్ని ప్రస్తుత ఆంధ్ర తెలంగాణా పరిస్థితులు రుజువు చేస్తున్నాయని. నాయకత్వంలో పరిపాలనా అసమర్థత దూరాలు చూపుతక పోవటం వల్లనే యిటువంటి ఆసాధారణ పరిస్థితి దాపురించిందని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

అఖిలపక్ష ఒప్పందం యీ విషయాన్ని గుర్తించకుండా సరైన లెక్కలు లేకుండా తొందరపాటు నిర్ణయం చేయటం వల్లనే యీ పరిస్థితి ఏర్పడింది.

ఇప్పుడు మరల హైదరాబాదులో శ్రీ వి. బి. రాజు గృహంలో కొందరు రాజకీయ పార్టీల ప్రతినిధులు కలసి తెలంగాణా నుండి ఆంధ్రులను మూకుమ్మడిగా బదిలీ చేయటానికిబదులు ప్రత్యామ్నాయ పరిష్కారానికి అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. అది మంచిదే. బదిలీఅయేవారు ఎక్కువగా ఉపాధ్యాయులని తెలుస్తోంది. తెలంగాణాలో వివిధ శ్రేణులకు చెందిన యోగ్యతగల ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారో వెంటనే ప్రభుత్వం తెలుసుకొని రాష్ట్రంలో వున్న ఖాళీలలోను రాబోయే ఖాళీలలోను నియమించవచ్చు. ఇదివరకే రాష్ట్రంలో నెలకొని ఉన్న సమైక్యతను యీ చర్య పెంపొందించగలదు.

పొదుపువర్యగా యు. టి. అనే కొంత మంది ప్రభుత్వోద్యోగులను లగ్గించివేసి యిప్పుడు అదనపు ఉద్యోగాలను కలిగించటం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుందని. ఆయన హెచ్చరించారు.

తెలంగాణా ఆందోళన ప్రారంభమై ఇప్పటికి 15 రోజులు అయినా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యింత వరకు కల్లోలిత ప్రాంతాలలో పర్యటన చేయక పోవటం విచారకరం అని ఆంధ్రప్రదేశ్ యువక న్యాయవాదుల సంఘ కన్వీనరు శ్రీ నాదెళ్ల భాస్కరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భారతప్రధాని అడుగుపెట్టిన ప్రకారం యీ నెల 10వ తేదీన విజయవాడ రావటం జరిగితే ప్రస్తుత యుద్ధాత్మ పరిస్థితి వారికి తెలుస్తుందని తెలంగాణా ప్రాంతపు రక్షణలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైతే అమాయకులైన ప్రజలను అనాగరిక చర్యలకు గురి చేయటం న్యాయమా ? అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో చెప్పుకోతగ్గట్టుగా ప్రభుత్వం కాని శాంతి భద్రతలు కాని లేవనే చెప్పాలని ప్రజా ప్రతినిధులైనవారు వారికిచ్చిన నిర్వహణలో విఫలులైనారని అందుపల్లి యీ ప్రాంతాలలోను యువకులైన వారు పరిస్థితులను హస్తగతం చేసుకోటం జరిగిందని వారు స్పష్టం చేశారు.

ప్రస్తుత పరిస్థితులలో మంత్రి వర్గం రాజీనామా చేయటం తప్ప గత్యంతరం కనుపడటం లేదని, ముఖ్యమంత్రి అలా చేసే దోరణిలో లేరు కాబట్టి రాష్ట్ర ప్రతి నిధులు కాని మంత్రి వర్గాన్ని రద్దు చేసి పరిస్థితులు ఇంకా విషమించకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

పట్టణ ప్రజాపార్టీ తీర్మానం

ఆంధ్రప్రదేశ్‌లోని అరాజక స్థితికి కారుకులైన ప్రస్తుత మంత్రులు రాజీనామాలు చేసి రాష్ట్రపతి పాలనలో ఉండటానికి అర్హులవుతారని నిజామాబాదు పట్టణ ప్రజాపార్టీ గా. ప్రకాశ చంద్ర శతపథి అధ్యక్షతన సమావేశమై ఒక తీర్మానం చేసింది.

2 సంవత్సరాలలో ఆహార సమృద్ధి

బీహార్ ఎన్నికల సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటన

గయ, ఫిబ్రవరి 6: భారతదేశం రెండు సంవత్సరాల కాలంలో ఆహారం విషయంలో స్వయం సమృద్ధి సాధించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు

బీహార్‌లోని ఒక ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ శ్రీమతి గాంధీ కాంగ్రెసు పక్షం తరఫున పోటీ చేస్తున్న ప్రజల కాంగ్రెసుతో సహకరించినట్లయితే మరో 10 సం. లలో అన్ని రంగాలలోను దేశం స్వయం సమృద్ధి సంతరించగలదు అన్నారు.

చైనా, పాకిస్తాన్‌ల నుంచివచ్చిన దాడులను మన జవానులు ధైర్య స్థైర్యాలతో ఎదుర్కొని నిరోధించ గలిగారు గాని ప్రభుత్వం దేశంలోపలనే సాంఘిక వ్యతిరేక శక్తులను నియంత్రించ వలసి వచ్చింది. తమ శత్రువులే ముఖ్యంగా జనసంఘం హిందూ మహాసభ, ఎస్. ఎస్. పి., సి. పి. ఐ. లే మరింత ప్రమాదకరమైనవని అంటూ ప్రధాని అశాంతిని సృష్టించే వారిని తీవ్రంగా హెచ్చరించారు.

దక్షిణ బీహార్‌లో ఆమె దేశాన్ని నేడు పరిరక్షించ గలశక్తి ఒక్క కాంగ్రెసుకే గలదని పలు సభలలో వివరించారు. రాష్ట్ర స్థాయి పార్టీలను ఎన్నుకోడంవల్ల ప్రయోజనం శూన్యమని కూడా హెచ్చరించారు.

- - - ః - - -

శ్రీ గ్రాంట్ మేజర్

మద్రాసు, ఫిబ్రవరి 6: అమెరికాసంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం విదేశాంగ శాఖ భారత విషయ విభాగం అధిపతిగా వాషింగ్టన్‌లో పని చేస్తున్న శ్రీ గ్రాంట్‌మేజర్ మద్రాసు వచ్చారు. ఫిబ్రవరి అయిదవ తేదీన ఆంధ్రప్రతిక కార్యాలయాన్ని సందర్శించారు.

——ః—ః——

సైగాన్, ఫిబ్రవరి 6 : సైగాన్‌కు 85 మైళ్ల దూరంలో గల మెకాంగ్ డెల్టాలో గత ఎనిమిది రోజులుగ జరిగిన పోరాటంలో సైగాన్ ప్రభుత్వ దళాలు 98 మంది గెరిల్లాలను కాల్చివేశాయని సైనిక ప్రతినిధి చెప్పారు. సైగాన్ సైనికులు 22 మంది మరణించగా 119 మంది గాయపడ్డారు.

దగ్గు, జలుబులు నీర్సమును కలిగిస్తాయి — యితర వ్యాధులకు దారితీస్తాయి

బలము మరియు ఆరోగ్యమునకు
వాటర్‌బరీస్ కాంపౌండ్
త్రాగండి

దగ్గు, జలుబులతో రోగ నిరోధక శక్తిని కోల్పోతారు. మీరు నీర్సముగా వుంటారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశముంటుంది. గనుక వాటర్‌బరీస్ కాంపౌండ్ క్రమంగా త్రాగండి. దీనిలోగల ఓషధులు ఆకలిని వృద్ధి పరుస్తాయి, కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి. యితర వ్యాధులు కలగకుండా రోగ నిరోధక శక్తిని యిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియోసోట్' మరియు 'గయోకోల్' దగ్గు, జలుబుల నుండి ఉపశమనము కలిగిస్తాయి.

వాటర్‌బరీస్ కాంపౌండ్-
అత్యంత నమ్మకమైన టానిక్

వార్నర్-హిందుస్తాన్ లిమిటెడ్

రాళ్ళూరలో పెద్ద శక్తి!
మాభూములు మీవి సరఫరారాదు

వర్లింగ్టన్-సింప్సన్
మానోబ్లాక్ పంపులను వాడండి!



ఏకరములకు :
నీకింద్రాబాదు
18/184 రాష్ట్రపతి రోడ్
విజయవాడ
27.23.24 గోపాలరెడ్డి రోడ్ గవర్నరుపేట
విశాఖపట్నము
క్రైగ్‌కోట్టు, పోర్టస్ట్రీట్

BEACON
బెప్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు

మరియుస్క్రిరనగే రు.ప్రొపెల్లర్ మరియు
రేవిర్ బ్రాన్ గేర్ బాక్స్, వార్మ్ గేరు మరియు ప్రొపెల్లర్—ఇవి
యియు గ్రీవ్స్ సమూహములో పుట్టతిచేయు బడి, ఉత్కృష్టతకు పేరు పోందిన గ్రీవ్స్
వారి పేరు, లో శేష మంతయు పక్షిపక్ష శేంద్ర ముల సహాయ ముకలిగి నవి.

ఒకే చోట, ఒకే బాధ్యత—ఇంత కన్న ఏమిసౌకర్యము కావలెను?
గ్రీవ్స్ మూడు మరలు ఒకే పేజీలోవచ్చును
మీ పడవకు మరలు బిగించండి!

గ్రీవ్స్

అమ్మకము, సర్వీసు చేయువారు :
గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లిమిటెడ్
బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్, అహమదాబాద్, ఆగ్రా, జయపూర్, కాన్పూర్, బెంగళూరు, కోయంబత్తూరు, హైదరాబాద్, భువనేశ్వర్, గువహాటీ, పాట్నా, గౌహతి
GREAVES
RH-M-68-12-TEL

రు. 500 నుండి రు. 12000వరకు ఋణము పొందండి

వ్యక్తిగతమీదనైన వివాహము, వ్యాపారము, ఇండ్లకు, కార్లు, మ్యాటర్లు, వగైరాలకు 60 నాయిదాలో సులభంగాతెల్పించవచ్చును. ఇంగ్లీషు లేక హిందీలో ఉచిత ప్రాస్పెక్టస్ వ్రాయండి.

Kuber Finance (P) Ltd.
Sestla (K. 26) Amritsar

ఏజెంట్లు కావలెను

నెలకు రు. 500 మీదగాని లేక ఆకర్షణీయ, న్యాయ కమిషన్‌పైనగాని ఆర్టుబెల్కు చీరలు, పెరిలిన్ షర్టులు,పాంట్ గుడ్డలు, స్టెయిన్ లెస్ స్టీలుపాత్రలు వగైరాలకు అర్హుల్ పాయిలకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. మా ఉచిత షరతులు కావలెకు పూర్తి నిడువుగల కాంపిల్సులు వ్రాయండి.

Arvind Agencies (A. P. M. 44)
P. O. Box 1408 Delhi—6.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటనం.27(1968.69)

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్‌నందు సరాసరి రిక్రూట్‌మెంటుద్వారా క్లినికల్ సైకోలాజిస్టులను యిద్దరిని (2) నియమించుటకై తేదీ 6—3—1969 సా॥ 5 గంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు : ఇండియాలోని యే యూనివర్శిటీకుండి గాని పొందిన సైకాలజీ ఎం. ఎ. డిగ్రీ మరియు గుర్తింపబడిన సంస్థనుండి మెడికల్ అండ్ సోషియల్ సైకాలజీలో డిప్లొమా లేక దానికి సమానమైన అర్హతలు కలిగియుండవలెను.

వయస్సు: తేది 1-7-1969 నాటికి 18 సంవత్సరములకు పైన, 30 సంవత్సరములకు మించి వుండరాదు. కమిషన్‌వారు "అభ్యర్థులకు యున్న సలహాలు వగైరాలు యందు యే యే వర్గములు వెనుకబడి వున్నారో ఆ యా వర్గములకు సడలింపులు చూపవలసియున్నచో సడలింపు నిచ్చుటకు సమర్థులు కాగలరు. వివరముగా తెల్పియున్నది. జీతము: రు. 325-20-425-25-600.

పూర్తి వివరములు మరియు దరఖాస్తు ఫారము కమిషనువారు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారిచుండి ఉద్యోగం పేరు తెలుపుతూ, అభ్యర్థన పంపి పొందవచ్చును. ఆ అభ్యర్థనలో పాటు 24-1-69 తేదీన లేక ఆరవ నాడు అసిస్టెంట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదువారికి చెల్లింపబడుతున్నట్లుగా రు. 1/— క్రాస్డ్ అకౌంటెడ్ పోస్టల్ ఆర్డరును మరియు 25 సెం మీ పొడవు స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల 25 cm × 10 cm సైజు కవరును జతపర్చి పంపవలెను. సరిగా పూర్తిచేయని అభ్యర్థనలు పరిశీలింపబడవు.

సంధ్యాల

కొత్తపేటలో హర్తాళ్

అంబాజీపేట, ఫిబ్రవరి 6 : కొత్తపేటలో పూర్తి హర్తాళ్ జరిగింది. వ్యాపార సంస్థ, సినిమా హాలులు, హోటళ్లు మూసివేశారు. తాలూకా కార్యాలయం ముందు బ్రహ్మానంద రెడ్డి ది స్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆర్. టి. సి. బస్సుల ప్రయివేటు బస్సుల రాకపోకలను విద్యార్థులు కొనసాగనీయలేదు.

విద్యార్థుల ఆందోళన ప్రశాంతంగా సాగుతున్నది. (స్వ. వి)

పొబ్బిలిలో హర్తాళ్

పొబ్బిలి, ఫిబ్రవరి 6 : తెలంగాణాలో ఆంధ్రులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా పొబ్బిలిలో పూర్తి హర్తాళ్ జరిగింది. దుకాణాలు, సినిమాలు, కాఫీహోటళ్లు అన్నీ కట్టివేశారు. ప్రశాంతంగా హర్తాళ్ జరిగింది. రెండు వేల మంది పట్టణంలో నిన్న పూలేగింపు జరిపారు.

కందుకూరు న్యాయవాదుల నిరసన

కందుకూరు, ఫిబ్రవరి 6: తెలంగాణాకు సంబంధించిన పెద్ద మనుషుల

ఏజెంట్లు కావలెను

ఈ క్రింద పూర్తి ఆంధ్రపత్రిక దినపత్రిక, పవిత్ర వారపత్రిక పరియు భాగతులకు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
చాగల్లు	పశ్చిమ గోదావరి
నేమ్మాడు	"
తుని	తూర్పు గోదావరి
పిఠంగిపురం	గుంటూరు
రేంటచింతల	"

మేనేజరు, ఆంధ్రపత్రిక

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి.

టెండరు నోటీసు

రాబోవు ఆర్థిక వార్షికమునకు (అనగా తేది 1—4—69 నుండి 31—3—70 వరకు) స్పెషలరీ సామానులు వస్త్రములు చేయుటకై ఈ క్రింది నంతకుమునారునివే నిర్ణీత ఫారములోను, డూప్లికేటులోను, సీల్డు టెండర్లు దాఖలుచేయ గోరడమైనది. టెండర్లు 26—2—69 తేదీకి ముందు లేక ఆ దినము సా॥ 4 గంటలకు అందేట్లు పంపవలెను. వచ్చిన అదేదినము సా॥ 4—30 గంటలకు ఆ సమయములో హాజరైయున్న టెండరర్లు లేక వారి యేజెంట్లు యెదుట తెరువబడును.

టెండరు కవర్లపైన "స్పెషలరీ సామగ్రికి టెండర్లు" అని వ్రాసి పంపవలెను.

టెండరు ఫారములు మరియు షరతులు గల సెట్టు ఒకటికి రు. 2/-- నెల్లించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారినుండి పొందవచ్చును. పై డబ్బును, మనియార్డరు ద్వారా లేక క్రాస్డ్ పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లించవలెను. మనియార్డరుద్వారా పంపిన యెడల సదరు మనియార్డరు రసీదు అభ్యర్థనకు జతపర్చి పంపవలెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు దిగువ సంతకమువారునివే వేరు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి:

వర్క్సు నం.	పని పేరు	పని మనీరు విలువ	ఎత్తివచ్చిన మనీ డిపాజిట్టు
1.	చిత్తూరు వద్ద స్టేషనుపక్క 220 K. V. యార్డు వద్ద స్థలమును సమము చేయుట.	రు. 70,000	రు. 1,750

పూర్తి వివరములు గల స్పెసిఫికేషనులు కావలసినవారు టెండరు డాక్యుమెంటు మీద 1½ రు. 20-10 వంటున మనియార్డరు ద్వారా చెల్లించి (తిరుగు జమ రాదు) కీ. ఆఫీసరింటెండెంట్, ఆఫ్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్, కడప (ఆంధ్ర ప్రదేశ్) వారినుండి పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్లు అమ్మబడు ఆఖరు తేది: 14—2—1969.

టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది: 17—2—1969 సా॥ 3 గంటలు.

టెండర్లు తెరువబడు తేది: 17—2—1969 సా॥ 4 గంటలు.

(సం) షంలో మోహన్‌లాల్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
టి ఎల్ సి సర్కిల్ : కడప.

పిన్ : 221
తంతి : TRALICON

పుత్తూరు గ్రామ పంచాయితీ

వేలము నోటీసు మరియు సీలు టెండరు నోటీసు

R. C. NO. 35/69 A2 Dt 31—1—1969

ఈ క్రింద సుదపరించబడిన అయిటములు పుత్తూరు గ్రామ పంచాయితీ కార్యనిర్వాహణాధికారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని తేది 22- 2- 1969వ తేదీ శనివారము ఉదయం 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. అదేదినము సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల వరకు సీలు టెండర్లు విప్పబడును. ఆయా అయిటములకు ఎదురుగా చూపబడిన ధరావత్తు పట్టి రసీదు జతపరచవలయును. టెండర్లు వేసినవారు దేనికి టెండరు వేయునది తెలుపవలయును. సదరు టెండర్లు లదేరోజు 4½ గంటలకు టెండరుద్వారా సమక్షములో తెరువబడును.

		ధరావత్తు
(1)	1969- 70సంవత్సరములకు దినసరి కూలీగాయలహార్కెట్టు	రూ. 500
	బండ్లమిట్ట	రూ. 100
	బస్సుస్టాండు	రూ. 250
	స్లాటర్ హౌస్ రుసుము వసూలుచేయు హక్కు	రూ. 75
(2)	బస్సుస్టాండు స్టాల్సు రెండు సంవత్సరములకు 1969- 70 నుండి 1970- 71	రు. 150

ఆదే రోజున సాయంత్రము 3 గం. నుండి 4 గం. వరకు ఈ క్రింద తెలుపబడిన వాటికి టెండర్లు తీసుకొనబడును.

వ. నెం	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
1.	1969- 70 సం. నకు రెండు కుప్ప బండ్లకు రెండు పెద్ద ఎద్దుల పట్టాలు చేయుట.	రు.	రు. పై 100- 00
2.	రె. నగరంరోడ్డునుండి యూనాది కాలని వరకు రోడ్డు వేయుటకు.	880	40- 00
3.	దాసరిగుంట వీధినుండి పబ్లిక్ శ్మశానికు పోవు రోడ్డు వేయుట.	1240	62- 00
4.	రె. నగరం రోడ్డు నుండి నెత్తం ఎరక గల రోడ్డునకు గ్రావెల్ వేయుటకు.	700	35- 00
5.	దాసరిగుంట వీధియందు గల పబ్లిక్ బావికి ప్లాట్ ఫారము కట్టుటకు.	650	32- 50
6.	గుండ్ల పుత్తూరు నుండి వేరుపాటికి పోవు రోడ్డు వేయుటకు.	1000	50- 00
7.	గేటు వీధి నుండి గుండ్ల పుత్తూరునకు పోవు రోడ్డు వేయుటకు.	600	30- 00
8.	ఎద్దుల సాన్లాటి కాలనీయందు ఒక పబ్లిక్ బావి త్రవ్వుటకు.	3100	155—00

షరా:— మిగత వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

జి. చిట్టిబాబు.
కార్యనిర్వాహణాధికారి పుత్తూరు గ్రామ పంచాయితీ ఆఫీసు, పుత్తూరు పల్లా (A P)

స్థలము : పుత్తూరు,
తేది : 31—1—69

ఆదిలాబాద్‌లో సహాయ కార్యక్రమాలు

—జిల్లా కలెక్టరు వివరణ

ఆదిలాబాద్ ఫిబ్రవరి 6: జిల్లాలో చేబూనిన అనావృష్టి ప్రాంత సహాయ కార్యక్రమాలను జిల్లా కలెక్టరు శ్రీ అబ్దుల్ ఖాన్ ఆదిలాబాద్ జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో వివరించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. 1968 ఆగస్టులో సహాయ కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వం అయిదు లక్షల రూపాయల గ్రాంటును విడుదల చేసింది. 68 ఆగస్టు ఆఖరుకు రు. 20771 లు ఖర్చుపెట్టడం జరిగింది.

ఆగస్టు సెప్టెంబరులలోగల అనావృష్టి పరిస్థితి దృష్ట్యా దుర్భిక్ష పరిస్థితులను నివారించడానికి సమగ్ర పథకం రూపొందించవలసిందిగా ప్రభుత్వం కోరింది. పంచాయితీ రాజ్య సంస్థల నిర్వహణకింద మైనర్ ఇరిగేషన్ పనులకు 10 లక్షల రూపాయలు విడుదల చేసింది. తక్కావీ ఋణాలకింద అయిదు లక్షలు, విత్తనాల సరఫరాకు 13 వేలు ప్రభుత్వం అదనంగా ఇచ్చింది. చిన్నూరు తాలూకాలో తక్కావీ ఋణాల సహాయానికి 50 వేలు జిల్లా కలెక్టరు అట్టిపెట్టుకున్నారు. మిగతా మొత్తాన్ని ఇచ్చివేశారు. పైన గ్రాంటుగా లభించిన పదిన్నర లక్షలలో 68 డిసెంబర్ ఆఖరుకు రూ. 676104 లు ఖర్చు చేయడం జరిగిందని కలెక్టరు అన్నారు.

అక్టోబరు, నవంబర్‌లలోగల వర్షాల పరిస్థితి దృష్ట్యా అనావృష్టి పరిస్థితులను తిరిగి అంచనావేసి, సహాయ కార్యక్రమాల కింద ప్రతిపాదనలు పంపవలసిందిగా కలెక్టరును కోరడం జరిగింది. ఆ విధంగానే సమగ్ర వివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరగిందని కలెక్టరు అన్నారు. 69 మార్చి ఆఖరువరకు ఖర్చుకు 12 లక్షలు కోరారు. అయితే ప్రభుత్వం జనవరిలో 10 లక్షలు గ్రాంటు విడుదల చేసింది. మార్చి ఆఖరులోగా మొత్తం ఖర్చు కావాలన్నారు.

పెద్ద తరహా నీటిపారుదల పనులకు సంబంధించిన ఖర్చులు ఆ అనావృష్టి నివారణ సహాయ కార్యక్రమాల క్రిందకు రాగూడదని శాసనసభ్యుడు శ్రీ ఎస్.ఎం. షా ప్రభృతులు పేర్కొన్నారు.

—:o:—

సూర్యాపేట వద్ద దుండగుల దౌర్జన్యం

శ్రీకాకుళం సభలో న్యాయవాది వివరణ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 : సూర్యాపేట వద్ద దుండగులు తమపైన, తమలో ఉన్న పని అయిదుగురిపైన జరిపిన కిరాతక చర్యలను ఇక్కడి విద్యార్థి సంఘం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ న్యాయవాది శ్రీ కప్పగంతుల సుబ్బారావు వివరించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ కళ్లముందు కిరాతక చర్య జరుగుతుంటే ఆయన ఏమీ చేయకుండా ఉన్నారన్నారు. ఆయన కూడా ఆంధ్రప్రాంతంవాడు అవడం ఆ నిస్సహాయతకు కారణమవచ్చునన్నారు. విజయవాడ వెళ్లే బాటను తగులబెట్టడం జరిగిందన్నారు.

తమ ఆస్తిపాస్తుల ధ్వంసం కాగా పెట్టెలు, పిన్నులు, స్ట్రీటు విజయవాడవచ్చిన వృత్తాంతాన్ని ఆయన వివరించారు.

ఇలాంటి అమానుష చర్యలను అదుపులో ఉంచలేకపోయిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి రాజీనామా చేయాలని శ్రీ స్వామి నాయుడు శ్రీ అప్పాయినాయుడులు కోరారు.

శాసనసభ్యులు శ్రీ సిమ్మా జగన్నాథం, శ్రీ చౌదరి సత్యనారాయణ శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ బాసూపరాంకుశంలు ప్రసంగించారు. తెలంగాణా అత్యాచారాలకు నిరసనగా ప్రశాంతంగా ఆందోళన జరిపిన శ్రీకాకుళం, ఆంధ్రప్రాంతం విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వం తగిన చర్య కొనసాగించే వరకు ఆందోళనను కొనసాగించవలసిందిగా విద్యార్థులను కోరారు. కొంతమంది విద్యార్థి నాయకులుకూడా ప్రసంగించారు. హైకోర్టు విషయం శ్రీ కప్పగంతులు చెప్పారు. (స్వ.వి.)

జంగారెడ్డిగూడెంలో పూర్తి హర్తాళ్

జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 6 : ఆంధ్రప్రాంతీయ ఉద్యోగులపై తెలంగాణావారు సాగిస్తున్న దౌర్జన్యకాండకు నిరసనగా జంగారెడ్డిగూడెంలో విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. పట్టణంలో సంపూర్ణమైన హర్తాళ్ జరిగింది. తెలంగాణా ప్రాంతానికి చేస్తున్న ఎగుమతులను నిలిపి వేస్తూ విద్యార్థులు ప్రశాంతంగా వూరేగింపు జరిపారు. తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులను ఆంధ్ర ప్రాంతానికి బదిలీ చేయాలనే ఉత్తర్వులను వెంటనే పరిశీలించవలసినదిగాను, ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని లేవనెత్తిన ప్రాంతీయ దురభిమానులను అణచివేసి రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడవలసినదిగాను ముఖ్యమంత్రిని అభ్యర్థించుటకు తీర్మానించారు.

తునిలో పూర్తి హర్తాళ్

తుని, ఫిబ్రవరి 6 : తెలంగాణాలో ఆంధ్రులపై జరుగుచున్న దౌర్జన్యముల దుష్ట్యా తుని శ్రీ రాజావారి ఉన్నత పాఠశాల విద్యార్థులు వారిమ రోజులనుండి ప్రశాంతంగా సమ్మె జరుపుతున్నారు. విద్యార్థులు లారీలపై వూరేగుతూ విశాలాంధ్ర వర్ధిల్లాలి. తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగులకు, ఆంధ్ర కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించాలి అనే నినాదాలు చేశారు. మూడవ తేదీన విద్యార్థుల కోరికపై పట్టణంలో అన్ని దుకాణములు, హోటళ్ళు మూసివేశారు. పూర్తిగా హర్తాళ్ జరిగింది.

—:o:—

కవుతరంలో ఆందోళన విరమణ

కవుతరం, ఫిబ్రవరి 6 : కవుతరంలో ప్రశాంతంగా సమ్మెను, హర్తాళ్లను జరిపినందు కున్న కవుతరం హైస్కూలు విద్యార్థులు ఫిబ్రవరి 1 వ తేదీన శ్రీ తాళ్లూరి మంగపతిరావు అధ్యక్షత క్రింద సమావేశమై సమ్మెను, ఆందోళన చర్యలను నిలిపివేయుటకు తీర్మానించారు. ఆంధ్ర—తెలంగాణములయందు అనువులు బానిన వారి కుటుంబములకు సానుభూతి వెలిబుచ్చారు. ప్రత్యేక తెలంగాణా నినాదమును గర్హించుతూ విశాలాంధ్రలో సమైక్యభావం పుష్కలంగా వ్యక్తీకరించుటకు కృషి చేయవలసిందని విద్యార్థి సంఘములను, వివిధ పార్టీలవారిని కోరినారు. సలుపులు పెద్దలు, విద్యార్థులు ఉపన్యసించారు.

తెలంగాణా ఆందోళన

తిరుపతిలో కాంగ్రెసు అధ్యక్షుని చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : తెలంగాణాలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆందోళన గూర్చి వచ్చే బుధవారంనాడు తిరుపతిలో కొంతమంది రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో చర్చించగలమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

లోకసభ సభాపతి శ్రీ ఎస్. నిజలింగప్ప బుధవారంలో ఒకరి నివాసం తిరుపతిలో జరుగుతుంది. ఆ నివాసానికి హాజరయ్యేందుకు శ్రీ నిజలింగప్ప తిరుపతి వెళ్లుచున్నారు. ఈ సందర్భంలో కాంగ్రెసు అధ్యక్షులు తిరుపతి వస్తారు కనుక ప్రముఖ రాజకీయ పరిస్థితిపై అక్కడ ఇష్టాగోష్ఠి సమావేశాలు జరుగుతాయి.

తెలంగాణ పరిస్థితిని గూర్చి శ్రీ నిజలింగప్పకు ఒక 'బ్రీఫింగ్' ద్వారా సమాచారం అందింది. ఆ పరిస్థితి తాలూకు కొన్ని అంశాలు, దాని విషయంలో గైకొనబడుతున్న చర్యలు అయనకు 'బారు' కలిగించాయి.



శ్రీ. అన్నాదురై

ఆంధ్రుల రక్షణకు ప్రభుత్వ కృషి

మంత్రి రామలింగరాజు హామీ పాలకొల్లులో హర్తాళ్

(స్వకీయ విలేఖరి)

పాలకొల్లు, ఫిబ్రవరి 6 : తెలంగాణాలో ఆంధ్రుల హక్కులు పరిరక్షించాలని కోరుతూ విద్యార్థులు, కార్మికులు మొన్న పూర్తిగేంపు జరిపారు. పూర్తిహర్తాళ్ జరిగింది.

బహిరంగసభకు మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహించారు. ఆందోళన ప్రశాంతంగా జరిపినందుకు విద్యార్థులను శ్రీ పరకాల శేషావతారం అభినందించారు. తెలంగాణాలో ఆంధ్రులపై జరిపిన అత్యాచారాలకు ప్రతిగా ఆంధ్రలో తెలంగాణావారిపై జరుపవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణావారు తమ హక్కులను మరిఅయిదు సంవత్సరాలు పొడిగించమని అడిగేహక్కు లేదన్నారు. ఆంధ్రులకు రక్షణకల్పించడంలో వారు విఫలురయినా దన్నారు.

తెలంగాణకుపోలీసుబలగాన్ని పంపవద్దా, ఆంధ్రప్రాంతంనుంచి మేజిస్ట్రేట్‌లను పంపదంద్వారాను అక్కడ జరుగుతున్న హింసకాండను, గూండాచర్యలను అణచివేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. తెలంగాణా నిధులనుంచి ఆంధ్రబాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. హరిరామజోగయ్య, శాసనసభ్యులు శ్రీ పి. శేషావతారం, శాసనసభ్యుడు శ్రీ దాసరి వెంకుమాళ్ళు, విద్యార్థి ప్రతినిధి శ్రీ కె. వి. సత్యనారాయణ, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పోడిసెట్టి సూర్యారావు, శ్రీ కె. వి. వి. ఎస్. శంభూప్రసాద్ ప్రసంగించారు.

ప్రశాంతంగా ప్రదర్శనలు జరిపినందుకు మంత్రి శ్రీ రామలింగరాజు ప్రశంసించారు. తెలంగాణాలోని ఆంధ్రులపరిరక్షణకు, ఆస్తుల రక్షణకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా పని చేస్తుం దన్నారు. హింసాత్మక చర్యలు దిగవద్దని ఆంధ్రులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి కాంగ్రెసు రాష్ట్ర ఆర్గనైజర్ శ్రీ పి. హెచ్. వెంకటేశ్వరరావు నివేదికను చదివారు. శ్రీ సిహెచ్. రంగరాజు వందన సమర్పణ చేశారు. శ్రీ అన్నాదురై పర్యటన సభవారు సంతాపం వ్యక్తపరచారు.

డి. ఎం. కె. విజ్ఞప్తి

విజయవాడ పట్టణ డి. ఎం. కె. యూత్ ఉపర్యన్యాలు నిరసిస్తూ కొద్ది రోజులుగా తెలంగాణాలోని కొందరు స్వార్థపరులు, అరాచక పరులు, ఉపర్యన్యవాదులు పెచ్చరిల్లి, పవిత్ర పోరాటత్వానికి పాల్పడి 4 కోట్ల ఆంధ్రులు మిక్కిలి సాధించిన సమగ్ర ఆంధ్ర ప్రాంత ఆంధ్రప్రదేశ్‌ను విచ్ఛిన్నం చేసి ముక్కచెక్కలు చేయటానికి సిద్ధ పడ్డారని వారిని ప్రజలు కనిపెట్టి అణచివేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణాలోనే సైన్యం అవసరం : జూపూడి ప్రకటన

—ఆంధ్రలో అవసరంలేదని వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 6 : వివిధ రాజకీయ పక్షాల కృషిఫలితంగా, ఆంధ్రప్రాంతంలో పరిస్థితి ప్రశాంతంగా వున్నందున ఇక్కడ సైన్యం అవసరం లేదని, తెలంగాణాలో పరిస్థితి ఇంకా అదుపులోకి రానందున అక్కడి ఆంధ్రుల ఆస్తి, ప్రాణాలను రక్షించడానికి సైన్యం అవసరమని కావున ఇక్కడి సైన్యాన్ని తెలంగాణకు తరలించాలని రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (ఎం. ఎల్. సీ) నిన్నఇక్కడి ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

వరంగల్—ములుగు, వరంగల్—మహాదేవపురం, ములుగు—మండపేట, వరంగల్—ఖమ్మం, ఖమ్మం—కొత్తగూడెం మీదుగా భద్రాచలంలోకి ప్రాంతంలో సైన్యాన్ని పెట్టాలని శ్రీ యజ్ఞనారాయణ సూచించారు.

గుంటూరులోని తెలంగాణా ప్రజలకు రక్షణ కల్పిస్తామని, వారికి శ్రీ యజ్ఞనారాయణ హామీ ఇచ్చారు. ప్రాంతీయ విభేదాలవల్ల ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా చూడవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

సర్వేశాఖ శిక్షణార్థులు తిరిగి ఉద్యోగాలలో చేరటానికి నల్గొండ పయనం

విజయవాడ, ఫిబ్రవరి 6: నల్గొండజిల్లా సూర్యాపేటలో సర్వే పార్టీ- 6 కు చెందిన ఉద్యోగులు ఇటీవల ఇక్కడికి శిక్షణార్థులుగా వచ్చిన వారిలో 5 గురు మరల ఉద్యోగంలో చేరటానికి నిన్న సాయంత్రం సోలీసు సహాయంతో ప్రత్యేక ఆర్. టి. సి. బస్సులో నల్గొండ బయలుదేరి వెళ్లారు.

శిక్షణార్థులుగావచ్చి కృష్ణాజిల్లానుండి మళ్లీ పాత ఉద్యోగాలలోచేరిన ప్రభుదాసు, ఇదే, వీరు మొదట సూర్యాపేట వెళ్లి అక్కడ జరుగుతున్న సమ్మెను చూచుకొని నల్గొండ పోయి జిల్లా కలెక్టరుకు రిపోర్టు చేయుదుమంటారు.

ఈ 5 గురులో ఒకరు కుటుంబ సమేతంగా వెళ్లారు. వీరిలో అసిస్టెంటు డైరెక్టరు శ్రీ డి. ఎస్. కె. సుబ్రహ్మణ్యం డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. కుమారిరెడ్డిగారలు బాధా వెళ్లారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి నిన్న సాయంత్రం యిక్కడ ప్రభుత్వ లాంఛనగృహంలో వారికి తమ శుభాకాంక్షలు అందచేసి వీడ్కోలు యిచ్చారు.

పశ్చిమకృష్ణా ఎన్.జి.ఓ. సంఘం సానుభూతి

కలుదూరు, ఫిబ్రవరి 6 : నల్గొండలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎస్. వి. రంగారావు హత్య సందర్భంగా నిజమ దహనం చేసిన తీరుకు బలోలంగా ఇక్కడ జరిగిన ఎ. పి. ఎన్. జి. ఓ. పశ్చిమ కృష్ణాశాఖ ప్రత్యేక సమావేశంలో ఆందోళన తెలియచేసారు. వారికుటుంబానికి సానుభూతి తెలియ జేశారు. తెలంగాణాలో జరుగు ఆంధ్ర ఉద్యోగుల అరక్షితపరిస్థితిని ఆందోళన వ్యక్త పరచారు. ప్రభుత్వం అక్కడి ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించడం లేదని వివరం వ్యక్త పరచారు.

తెలంగాణా ఆందోళనకారులు సంఘటనలపై విచారణకు సమావేశం వారు ఖండించారు. స్థిర పట్ల అనుసరిస్తున్న ప్రవర్తిస్తున్న తీరును ఖండించారు. అక్కడ ఆస్తిపాస్తులను ధ్వంసం చేస్తున్నారన్నారు.

తెలంగాణాలో ఉన్న ఆంధ్ర ఉద్యోగులకు వారి కుటుంబాలకు ఆస్తులకు రక్షణ కల్పించవలసిందిగా సమావేశంవారు ప్రభుత్వాన్ని కోరారు. పశ్చిమ కృష్ణా సంఘం అధ్యక్షుడుశ్రీ జి.వి. రమణయ్య తీర్మానాన్ని ప్రతిపాదించారు సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ బి.రామకృష్ణరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎన్. జి. వో. లచే శాంతిసభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : రాష్ట్రంలో యధాపూర్వ స్థితిని, ప్రజలలో సమైక్యతను పెంపొందించడానికి ఫిబ్రవరి 11వ రాష్ట్ర వ్యాప్తంగా శాంతి సభలనిర్వహణకుఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ఉద్యోగుల సంఘం నిర్ణయించింది.

అసమానాలను, వదంతులను నివారించడానికి ఈ సమావేశాలు ఉద్దేశించబడినట్లు సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఉద్యోగులపై జరుగుతున్న అమానుషాలను ఆయన నిరసిస్తూ, ఈ చర్యల వెనుక అదృశ్య హస్తాలున్నట్లు అనుమానంగా ఉన్నదని అన్నారు.

నల్గొండలో ఒక ఉద్యోగిని సజీవ దహనం చేయటం ఉన్మాదమని శ్రీ శ్రీరాములు అభివర్ణిస్తూ, ఉద్యోగులను ఏదో ఒక కారణం చేత అక్కడికి ప్రభుత్వమే బదిలీ చేసిందని ఆయన అన్నారు.

పశ్చిమ గోదావరిలో ట్రాక్టర్లు మరమ్మతు వర్క్‌షాపు

పశ్చిమ గోదావరిలో ఏర్పాటుకు సిఫారసు

ఏలూరు, ఫిబ్రవరి 6 : పశ్చిమ గోదావరి జిల్లాలో నెలకొల్పదలిన గొట్టపుబావులు—నీటి పారుదల సహకార సంఘం తరపున, జిల్లాలోని గొట్టపు బావుల తాలూకు మోటార్లు, పంపు సెట్టు, ట్రాక్టర్లు మొదలైన వానిని మరమ్మతు చేసే నిమిత్తం 2 లక్షల 15 వేలతో ఒక నిర్మాణపు నెలకొల్పటానికి ప్రభుత్వం అంగీకరించి కేంద్రానికి సిఫారసు చేశారు. (స్వ.వి.)

—:o:—

కృష్ణా-గోదావరి జలాల వివాదం

ఒక ట్రిబ్యునల్ ఏర్పడాలని

ఎస్.ఎం. కృష్ణ విజ్ఞప్తి

బెంగుళూరు, ఫిబ్రవరి 6 : కృష్ణా—గోదావరి నదీజలాల వివాదాన్ని పరిష్కరించేందుకు ఒక ట్రిబ్యునల్‌ను నియమించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. కృష్ణ (సి.ఎస్.పి.) ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి విజ్ఞప్తి చేశారు.

రెండు ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. ఇంతకు ముందు ఎప్పుడూ చేయలేదు. కేంద్రంలో ప్రస్తుతం ఉన్న నీటిపారుదల శాఖ మంత్రి నిష్పక్షికతపట్ల మాలో కొందరు రీతిపైన సందేహాలు వెల్లడించారు. దరిమిలా సంభవించిన సంఘటనల, మా అసమానాలను బలపరచాయి. అందువల్ల ఈ విషయాన్ని ఆ మంత్రినుంచి తప్పించి, తక్షణం ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి విజ్ఞప్తి చేశారు.

ప్రత్తిపాడు సమితి బడ్జెట్

ప్రాథమిక విద్యావ్యాప్తికి రూ. 11½ లక్షలు కేటాయింపు

గుంటూరు, ఫిబ్రవరి 6 : గుంటూరు జిల్లా ప్రత్తిపాడు సమితి బడ్జెట్‌లో ప్రాథమిక విద్యాభివృద్ధికి రు. 9,45,760లు కేటాయించారు. 1969—70 బడ్జెట్ అంచనాలను, 68—69 సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌ను సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. సర్వసభ్య సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ గుంటుపల్లి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

బి. డి. ఒ. శ్రీ ఎం. శ్రీనివాసరావు బడ్జెట్ ప్రవేశపెట్టారు. 1968—69 సవరించిన బడ్జెట్‌లో ప్రారంభనిల్వ రు. 2,95,910. మొత్తం ఆదాయం రూ. 22,10,760. ఖర్చులు రు. 21,46,790.

1969—70 బడ్జెట్ ప్రారంభనిల్వ రూ. 63,970. మొత్తం ఆదాయం :— రూ. 21,87,220 లు. ఖర్చు రు.— రూ. 21,67,920 లు.

వైద్య, ప్రజారోగ్యాలకు రూ. 103 వేలు, సాంఘిక సంక్షేమానికి రూ. 64 వేలు, గ్రామీణ నీటిసరఫరాకు రూ. 50 వేలు, వ్యవసాయాభివృద్ధికి రూ. 44 వేలు, పశుపోషణకు రూ. 11,500 లు, రహదారులకు రూ. 30,240 లు కేటాయించారు.

ఎర్రగుంటపల్లి సర్‌పంచ్ హత్య కేసు

ఏలూరులో ప్రిలిమినరీ చార్జిషీటు దాఖలు

ఏలూరు, ఫిబ్రవరి 6: గత నవంబరు 27 వ తేదీన హత్యగావింపబడిన చిలకల పూడి తాలూకా ఎర్రగుంటపల్లి సర్పంచ్ జెగ్గవరపు రామకృష్ణారెడ్డి అనే గోపిరెడ్డి హత్యగావింపబడిన సందర్భంలో ఏలూరు వాస్తవ్యులు 1. వంకినేని ఉమామహేశ్వరరావు, 2. వెన్న సత్యం, 3. పాలిమేరపెద్ది రాజా, 4 బోడా నాగేశ్వరరావులపై హైదరాబాదు క్రైమ్‌బ్రాంచి ఇన్‌స్పెక్టరు, ఏలూరు ఫస్ట్ అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఎం. సత్యానందంగారి ఎదుట ప్రిలిమినరీ ఛార్జిషీటు దాఖలు చేశారు.

ఛార్జిషీటులో ఈ క్రింది విషయాలుదిగా రింపబడ్డాయి: హత్య గావింపబడిన శాపిరెడ్డి ఎర్రగుంటపల్లి సర్పంచ్‌పై. గ్రామ సహకార సంఘ అధ్యక్షుడు యై యుండేవారు. నల్లూరు నిందితులూ ఏలూరు వాస్తవ్యులు. వీరిలో పెద్దిరాజు, ఉమామహేశ్వరరావు యింటి నౌకరు. 2, 4 నిందితులు అతని సహచరులు. ఉమామహేశ్వరరావు, గోపిరెడ్డిని ఒకటికి 3 రెట్లు దొంగ కరెన్సీ నోట్లు యిస్తానని మోసగించి, అతనివద్ద హరికి రు. 30 వేల లోపు తీసివున్నాడు. గోపిరెడ్డి తన సొమ్ము తనకు తిరిగి యివ్వమని ఒత్తిడిచేయడంతో ఉమామహేశ్వరరావుకు అతనిపై క్రోధం ఏర్పడింది. గత నవంబరు 27 వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో ఉమామహేశ్వరరావు గోపిరెడ్డిని, అతని సొమ్ము తిరిగి యివ్వబడుతుందనే నెపంతో ఏలూరు— మారేపల్లి రోడ్డు వద్దకు తన పొలంలో ఉన్న కారు షెడ్డుకు రమ్మని పిలిచికొని పోయినాడు. కాని అలా పిలిచికొనిపోవడం, గోపిరెడ్డిని చంపి వేటుపడేనే ఉద్దేశంతోనే అలా చేశారు. దొడ్డివద్ద నల్లూరు నిందితులూ ఏకోద్దేశంతో అతనిని దౌర్జన్యంగా చంపి, శవాన్ని ఒక గోనె సంచిలో కట్టి, ఆలమూరువద్ద గోదావరి వంతెనవద్ద గోదావరిలో పారవేశారు.

ఈ విధంగా చేయడంవల్ల వారు భారతీయ శిక్షాస్మృతి 302, 201 సెక్షనులు క్రింద నేరం చేశారు. (స్వ వి.)

—:o:—

ప్రత్తిపాడు సమితి బడ్జెట్

ప్రాథమిక విద్యావ్యాప్తికి రూ 11½ లక్షలు కేటాయింపు

గుంటూరు, ఫిబ్రవరి 6 : గుంటూరు జిల్లా ప్రత్తిపాడు సమితి బడ్జెట్‌లో ప్రాథమిక విద్యాభివృద్ధికి రు. 9,45,760లు కేటాయించారు. 1969—70 బడ్జెట్ అంచనాలను, 68—69 సంవత్సరానికి సవరించిన బడ్జెట్‌ను సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. సర్వసభ్య సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ గుంటుపల్లి సూర్యనారాయణ

'మూగనోము'లో ఒక దృశ్యం

రాకుమారితో షమ్మీకపూర్ పెళ్లి

'కథానాయకుడు'లో జయలలిత

హిందీ నటుడు షమ్మీకపూర్ పోయిన నెల 28వ తారీఖున వివాహం చేసుకున్నాడు. భావనగర్ రాజకుమారి నీతాను షమ్మీకపూర్ జనవరి 28వ తేదీనాడు వివాహం చేసుకున్నాడు. షమ్మీకిది ద్వితీయవివాహం. తొలగడ గీతాబాలిని వివాహం చేసుకున్నప్పుడు షమ్మీ ఒక నంచలనాన్ని కలిగించాడు. గీతాబాలి కొన్ని సంవత్సరాలక్రితమే మరణించింది. దరిమిలా షమ్మీతాలా లోజలు అవివాహితజీవితాన్నే గడిపాడు. ఈ వివాహానికి తండ్రిపద్మభూషణుప్రిథ్వీరాజకపూర్ సోదరుడు రాజీకపూర్ మొదలైన వారంతా హాజరైనారు.

హేమమాలినికి తగిన పాత్ర

షరఫత్‌అనే హిందీచిత్రంలో మద్రాసు నాట్యశాస్త్ర హేమమాలినికి 5 భరతనాట్యం మున్నగు నృత్యాలుగల పాత్రలభించింది. ధర్మేంద్ర కథానాయకుడు కలేజీలో కెక్కరు. అతనికి ఆడపిల్లలంటే గిట్టదు. కాని ఊపాటలు పాడుతూ ఆటలు ఆడే నాట్యశాస్త్ర అతని ప్రేమించి వెంటాడుతుంది. చివరికి కథ అడ్డం తిరుగుతుంది. ఆవేశ ప్రేమలో పడతాడు.

ఈ చిత్రంలో అప్పుడే 5 రీళ్ళు పూర్తి అయినాయి. అశోకుమార్‌కూడాయిందులో కథానాయిక తండ్రిపాత్ర ధరిస్తున్నాడు. సెలెక్ట్‌ప్రేక్షకులు దీని రంగుల్లో తీస్తున్నారు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్‌లు సంగీతం.

చిన్నకోడలుగా సయీరా బానో

గ్లామర్‌పాత్రలలో రాణించే సయీరా బానోకు గ్లామర్‌లేని నటనకే ప్రాముఖ్యత గల చిన్నకోడలుపాత్ర లభించింది.

"చోటిబహూ" అన్నదే సినిమాపేరు కూడా. ఫిల్మ్‌ప్రొడక్షన్స్‌వారి యీ చిత్రానికి పురాతన తెలుగు దర్శకుడు సారథ్యం వహించనున్నాడు. కె. బి. లాల్ యీ సారి హిందీ తెరకు దర్శకునిగా పరిచయం కానున్నాడు. అంతేకాదు యీ చిత్రానికి తెలుగులో విజయవంతమైన చిత్రంముద్దబిడ్డ ఆధారం. దాని దర్శకుడు తిలక్ అని వేరేచెప్పనక్కరలేదు.

అయితే అసలు కథకు ఆధారం శరత్‌బాబు నవల "బిందూర్ చేలే" (బిందుగారబ్బాయ్,

ఇంకా యీ చిత్రంలో నిరుపరాయ్, తరుణబోస్, ఎ. ఎస్. జోహార్, శోభ ఖోటే నటిస్తున్నారు. సంగీతం కల్యాణ్‌జీ ఆనంద్‌జీలు.

దారియస్‌గాట్టా సెరూహాల్‌లు నిర్మాతలు.

ఆర్మీ పవర్ ఇన్సాన్

బి. ఆర్. చోప్రా తాజాచిత్రం "ఆర్మీ అవుర్ ఇన్సాన్"కుగాను దర్శకుడు యాష్ చోప్రా యిటీవల ఖడక్‌వాస్లాలోని జాతీయ రక్షణ ఎకాడెమీలో కెడెట్ల విన్యాసాలను చిత్రీకరించారు.

"ఆర్మీ అవుర్ ఇన్సాన్"లో ధర్మేంద్ర సయీరాబానూ, హీరోఖాన్, అజిత్, జానీ వాకర్, అజిత్‌దేవ్, కొత్తవారయిన కమల్, అజిత్‌లు నటిస్తున్నారు.

'ప్రేమ యాత్రలు'లో సగేమ్

అవీ - ఇవీ - అన్నీ

"ఆర్కెస్ట్రా" యంత్రం

[illegible] "కీ బోర్డు" (మోట్లుయంత్రి) పేరు ఒక మహానాట్య సమ్మేళన యంత్రం ఒకటి రూపొందించారు. "ఎలక్ట్రానిక్స్" సహాయంతో నడిచే యీ ఒక వాద్యం కొమ్ము వేసినట్లుంటుంది. ఇది ఒక ఆర్కెస్ట్రా యే. ఇది పియానోలాగా గైటార్‌లాగా, ట్రంపెట్‌లాగా సింథ్సైజర్‌లాగా, యింకా మరో 30 రకాల వాద్యసమ్మేళనంగా మోగుతుంది.

ఈ యంత్రాన్ని అమెరికాలో తయారు చేశారు. దాంతో అల్పుకుంటే 40 మంది వుండే ఆర్కెస్ట్రాను ఒక్కమనిషి నడిపించగలరు.

ఇంటి పేరు "స్వర్గం"

రాజేంద్రకుమార్ ఆగ్లశ్రేణినటులలో [illegible] దాలాభనంచెయ్యించి [illegible] "స్వర్గ" (స్వర్గం)అనిపేరు పెట్టుకున్నాడు.

[illegible] ఆ పేరు మార్చేద్దామనుకుంటు న్నాడు. [illegible] దేవోపమానుకేరు, వాదుకాం [illegible] "స్వర్గవాసి"కి తురగ్గిస్తే వీలుంటుందేమో అనిపిస్తున్నారట. "స్వర్గవాసి"కి తురగ్గిస్తే వీలుంటుందేమో అనిపిస్తున్నారట.

రాజేంద్రకుమార్ యీ పేరుకు మారుగా ఇంటికి "సవేరా" (ఉదయం) అని పేరు పెడదామనుకుని ఆలోచిస్తున్నాడట.

బంగారు పంజరం'లో వాణిశ్రీ, శోభన్‌బాబు

'ఫ్రాంకిస్టీన్' పుష్టికర్త కాలధర్మం

పిల్లలు పిల్లలను ఎలా [illegible] 'ఫ్రాంకిస్టీన్ రాకాసి' కథలను పుష్టించిన [illegible] బోరిస్ కార్లాఫ్ పిబ్రవరి 2వ తేదీనాడు లండన్‌లోని ఒక ఇనుప్రత్రలో మృతిచెందాడు. ఆయన వయసు 81 సంవత్సరాలు. [illegible] అయిన వ్యాధిగ్రస్తుడై వున్నారు.

షగూఫా ఫిల్మ్స్ నెం. 1 చిత్రంలో సయీరా వేషం

నటురాణానోకి జాబరిబాలికివేషం యిచ్చి దర్శకుడు విజయకపూర్ షగూఫా ఫిలిమ్స్‌వారి నెం 1 చిత్రాన్ని బొంబాయి జుహూబీచ్‌లో తీస్తున్నాడు. అయితే అది ప్రేక్షకులకు కేరళ తీరంగా చూపబడవచ్చు ఎందుకంటే కేరళజాలర్ల గ్రామంలో జరిగినట్టుగా కథ చిత్రీకరింపబడుతుంది. జుహూబీచ్‌లో 8 తెప్పలమీద ఈ షూటింగు పిట్ట మధ్యాహ్నం నాడలో తీశారు.

మండుటెండలో వేలాదిజనం యీ వింత చూడటానికి గుమిగూడారు. అయినాసయిదా బాగా చక్కగా నటించిందిట. ఒక పాట చిత్రీకరించారు.

'నర్గిస్' నుంచి సరోజాదేవిదాకా...

1958కి 1961 మధ్య పద్మశ్రీల గౌరవాన్ని పొందిన వెండితెర ప్రముఖవ్యక్తులలో నర్గిస్ దేవికారాణిలు ప్రముఖతారలు. డైరెక్టర్‌లలో యీ గౌరవాన్నితొలుత పొందిన వారు సత్యజిత్‌రాయ్, దేబకీబోస్‌లు అటు తర్వాత 1962లో అశోకుమార్‌కి పద్మశ్రీ వచ్చింది.

1963 లో

మహబూబ్‌ఖాన్, ఆపాంద్రాచౌధురీలకు పద్మశ్రీ లభించింది.

1964లో నాగయ్యకు పద్మశ్రీ లభించింది.

1965 లో

సత్యజిత్‌రాయ్‌కి పద్మశ్రీ నుంచి గౌరవం పెరిగి పద్మభూషణ్ అయినాడ.

1966 లో

తమిళనటుడు శివాజీగణేశన్ తెలుగునటి భానుమతికి పద్మశ్రీలు వచ్చాయి.

1967 లో

పద్మభూషన్‌లు రవిశంకర్, ఉస్తాద్ అలీ అక్బర్‌ఖాన్‌లు. పద్మశ్రీలు సుబ్రహ్మణ్యరఫీ, ఎస్. ఎల్. పురంతర్ మారి, పసంతి దేశాయ్, శశిధర్ ముఖర్జీలు.

1968 లో

బిస్మిల్లాఖాన్‌కు పద్మభూషన్.

పద్మశ్రీలు

శంకర్‌జైకిషన్‌లు, అక్కినేని నాగేశ్వరరావు, ఎన్.టి.రామారావు, దుర్గాఖోటే, వైజయంతిమాల, సునీల్‌దత్, బేగంఅక్తార్‌లు

ఈ యేడాది లతామంగేష్కర్, పృథ్వీరాజ్‌కపూర్, వాసన్‌లకు పద్మభూషణ్‌లు లభించాయి. నవలాకారుడు తారాశంకర్‌బెనర్జీకి కూడా పద్మభూషణ్ లభించింది.

బర్మా8 సంగీతానికి బలరాజసహాని నటనకు డేవిడ్ అబ్రహాంబాలంగ్ కీ, ఇంద్రాని రహమాన్ నృత్యాలకు, కె. ఏ. అబ్బాస్ ప్రతిభకు, సుజదేవ్ భామిరాపనివాడి పనితనానికి, యింకా సరోజాదేవికి పద్మశ్రీలు యివ్వబడ్డాయి.

శ్రీమతి రాజసులోచన అండ్ పార్టీ నాట్యప్రదర్శనం

ఇటీ ల విజయవాడలో ఆంధ్ర సాంస్కృతిక సమితిని ప్రఖ్యాత సినీనటులు శ్రీ ఎన్. వి. రంగారావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ సభకు శ్రీ పాతిన వెంకట్రి అధ్యక్షత వహించారు. డా. టి.వి.ఎస్. చలపతిరావు ప్రసంగించారు. అనంతరం శ్రీమతి రాజసులోచన అండ్ పార్టీవారి భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

శ్రీమతి రాజసులోచన అండ్ పార్టీవారి భరతనాట్య ప్రదర్శనం ఆశేష జనాన్ని ఆకర్షించి ప్రశంసల నందుకున్నది. ముఖ్యంగా శ్రీమతి రాజసులోచన చేసిన 'అర్ధనారీశ్వర' నృత్యం ఒకే ఆహార్యంలో అర్ధభాగం శివుడు మరొక అర్ధభాగం పార్వతిగా తాండవము, లాస్యము వెనువెంటనే అభినయించటం అత్యంత ఆశ్చర్యం కలిగించింది. కూచిపూడి సాంప్రదాయంలో సమకూర్చబడిన ఈ అర్ధనారీశ్వర నాట్యం ఆంధ్రులకు గర్వకారణంగా ప్రదర్శింపబడింది. అలాగే కథాకళి సాంప్రదాయంలో కూర్చబడిన మోహినీ భస్మాసుర జానపద సాంప్రదాయంతో సమకూర్చబడిన రామాయణ కావ్యపుట్టాలు విశిష్ట ప్రశంసల నందుకున్నాయి.

శ్రీ మాన్ జీ

కిశోర్‌కుమార్, ఎ. ఎస్. జోహార్, షహీద్ లతీఫ్, వాస్తి, రాజ్ అవతార్, మధుమతి సుషీమ ముద్దుగువారు నటించిన ముకుల్ ఎంటర్ ప్రయిజెస్‌వారి హాస్యరస ప్రధాన హిందీ చిత్రం. దర్శకుడు ఆర్. దయాల్ కథ, స్క్రీన్‌ప్లే, మాటలు జోహార్ సంగీతం: ఎ. పి. నయ్యార్

తెలుగులో 'మదర్ ఇండియా'

'బొమ్మలు చెప్పిన కథ'లో విజయ నిర్మల

సర్గీస్‌కు పద్మశ్రీకంటే గౌరవాన్ని ప్రముఖ ప్రఖ్యాతిని తెచ్చిన మదర్‌ఇండియా చిత్రాన్ని ఏ. వి. యం. స్టూడియోలో బాబా పిక్చర్సువారు తెలుగులో తీయడానికి నంకర్ గుంటి మాటింగు ప్రారంభించారు. సర్గీస్ పోషించిన పాత్రను జమున ధరించనున్నది. శోభన్‌బాబు కృష్ణంరాజు ఆమె మగపాత్రలుగా నటిస్తారు.

మదర్ ఇండియాకి సంగీతం మహబూబ్ దానికై ఆధారంగా తీస్తున్న యీ చిత్రానికి ఎస్. రాజేశ్వరరావు సంగీతం యివ్వనున్నారు. కె. యస్. సుందరంకామిరాను నిర్వహిస్తాడు. తెప్పగిరిరావు హరిబాబురెడ్డి పర్యవేక్షించే యీ చిత్రానికి లాలీపాట్య వస్త్రాలు

సంతానంకోసం పరితపించిన సినిమా తార

పిల్లలకోసం పరితపిస్తున్న ప్రఖ్యాత హిందీ సినీతార సోనియా లోరేన్‌కు ఎట్టకేలకు గర్భస్రావం కాకుండా గర్భంనిలిచి ఒక కొడుకు పుట్టాడు.

ఆ బిడ్డకు 8 మాసాలు వచ్చేవరకు బయటి ప్రపంచంతో సంబంధం పెట్టుకొనక 8 మాసాలు ఇంటివాళ్ళతో ఒంటరిగా ప్రపంచంతో సంబంధంలేకుండా లనబిడ్డతో గడిపింది.

ఈ బుధవారంనుంచి ఆమె తిరిగి మామూలు ప్రపంచంలోకి అడుగు పెట్టనున్నది. సెప్టెంబర్‌నుంచి ఫిలింషూటింగ్‌లలోపాల్గొంటుంది. ఆమె నటించబోయే తాజాచిత్రం రష్యాలో ప్రారంభమవుతుంది.

నూతన సంస్థ

నూతనచిత్ర సంస్థ చిత్రకల్పనవారి తొలి సాంఘిక చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, విజయనిర్మల కనుపిస్తారు. బాపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గోదావరితీరంలోనూ, హైదరాబాద్ నగర పరిసరప్రాంతాలలోనూ ఎక్కువగా తీస్తున్నారు. ఈ చిత్రంలో వెంకట రత్నం ఛాయాగ్రహణం నిర్వహిస్తాడు.

అరుద్ర రచించిన పాటలకు భారత ప్రభుత్వం నుంచి అభిం భారత ఉత్తమ సంగీత దర్శకునిగా బహుమతినందుకొన్న కె. వి. మహాదేవన్ సంగీతం సమకూర్చుతున్నారు. నటవర్గం:—నాగేశ్వరరావు, నాగభూషణం, రాజబాబు, విజయనిర్మల, సూర్యకాంతం, శాంతకుమారి, రుక్మిణి మొదలగువారు. సాంకేతికవర్గం:— రవన, మాటలు: ముళ్ళపూడి వెంకటరమణ, పాటలు: అరుద్ర, సంగీతం: కె. వి. మహాదేవన్, కూర్పు: ఎ. సంజీవి, ఛాయ: వెంకటరత్నం, నృత్యం: తంగప్పన్ కళ: జి. వి. సుబ్బారావు, దర్శకత్వం: బాపు, నిర్మాత ఎన్. ఎన్. మూర్తి.

'బందిపోటు దొంగలు'లో నాగేశ్వరరావు.

మాడల్ అమ్మాయిలకు జర్మనీలో ఐడులు

పశ్చిమజర్మనీలో కొన్ని ప్రత్యేక శిక్షణనిచ్చి స్కూళ్ళున్నాయి. ఈ స్కూళ్ళలో అందాల ఒయ్యారపు భామలకు మాత్రమే ప్రవేశం. ప్రపంచంలో "మాడల్‌గర్ల్"గా పనిచేసే వారికి యిక్కడ శిక్షణ యిస్తారు. పారిస్ లండన్, న్యూయార్క్ రోమ్ నగరాలలో వీరు "మాడల్"గరల్స్‌గా (నమూనా భామలుగా) పనిచేయుటమేగాక కొందరు సినిమాలలోచేరుతారు. మరి కొందరికి గొప్పసంపన్న కుటుంబాలలోని వరులు లభ్యమవుతారు.మిగతా వారికి హోటళ్ళలోను, దుకాణాలలోను పనులు దొరుకుతాయి. కనీసం యీ స్కూళ్ళలో 6 వేల మంది ఏటాగ్రాడ్యుయేట్‌లు అవుతారు.

ఫిబ్రవరి 25 నుంచి సంగీత నృత్య వారోత్సవాలు

కేంద్ర సంగీతనాటకఅకాడమీ ఫిబ్రవరి25వ తేదీనుంచి, నృత్య, నాటక, సంగీత వారోత్సవాలనిర్వహించుటకు సంకల్పించింది. తొలిరోజు ఫిబ్రవరి 25వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, 1968 సంవత్సరం అత్యుత్తమ కళాకారులుగా ఎన్నుకోబడిన కళాకారులకు అవార్డులను బహూకరించటం కూడా జరుగుతుంది.

భరతనాట్య కళలోను, కథక్ నాట్యకళలోను అవార్డులను పొందిన శ్రీమతి కుంజ, శ్రీమతి దమయంతి భరతనాట్యం, కథక్ ప్రదర్శనలు ఇస్తారు.

1968 సంవత్సరంలో అకాడమీ ఫెలోషిప్ లభించిన శ్రీ కాళీచరణ పట్నాయక్ తాము ఎన్నిక చేసుకునే బృందంతో ఒరిస్సా నృత్య ప్రదర్శనలు ఇస్తారు. శ్రీ చింతా కృష్ణమూర్తి తమ శిష్యులను చేర్చుకొని కూచిపూడి నృత్యప్రదర్శనలు నిర్వహిస్తారు.

శ్రీ పణిభూషణ విద్యావినోద ముఖర్జీ శిష్యబృందంచే సాంప్రదాయకమైన రంగస్థల నృత్యం జాత్ర ప్రదర్శించబడుతుంది. శ్రీముఖర్జీ గత నవంబరులో అవార్డు ప్రకటించబడినమీదట మృతిచెందారు.

హిందుస్థానీ గాత్రసంగీతంలో అవార్డు లభించిన శ్రీ సోహ్నిలాల్ కుల్కర్ణి, హిందుస్థానీ వాద్యసంగీతంలో అవార్డు లభించిన శ్రీ ముష్టాక్‌అలీఖాన్ (సితార్ వాద్యం)కచేరీలు కూడా జరుగుతాయి.

కర్ణాటక వాయిద్యసంగీతంలో అవార్డు పొందిన శ్రీ కె. ఎస్. నారాయణస్వామి వీణ కచేరీ జరుగుతుంది. కర్ణాటక గాత్రసంగీతంలో అవార్డు లభించిన శ్రీ అలత్తూర్ శ్రీనివాస అయ్యర్ గాత్రకచేరీ జరుగుతుంది. పక్కవాయిద్యాలు శ్రీ టి. ఎస్. కృష్ణన్ వయొలిన్, శ్రీ పాల్ఘాట్ టి. ఎస్. మణి అయ్యర్ మృదంగం వాయిస్తారు.

ఈ నాటకాలలో అవార్డు పొందిన నాటకం జ్వాలాముఖి, ఠక్కర్ గుజరాతీ నాటకం ఒకటి, అవార్డు లభించిన నాటక రచయిత శ్రీ మోహన్ రాకేష్ వ్రాసిన హిందీ నాటకం, శ్రీ బదల్ సర్కార్ వ్రాసిన కలకత్తా బహురూపీవారు మార్చింపబడిన బెంగాలీనాటకం ఒకటి, ఈ ఉత్సవంలో ప్రదర్శించబడే నాటకాలు.

అవార్డుల బహూకరణలో ఈ సంవత్సరం ప్రత్యేకత, ఫెలోగా ఎన్నికయిన శ్రీ కాళీచరణ పట్నాయక్‌కు మినహా, ఇతర అవార్డు విజేతలందరికూ రు. 5 వేలు నగదు బహుమతి కూడా అందజేయటం. అకాడమీఅధ్యక్షురాలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పంతకం చేసిన తామ్రపత్రాలను కూడా యీ నగదు బహుమతులతోపాటు ఇవ్వటం జరుగుతుంది. 1968 సంవత్సరం ఫెలోగా ఎన్నిక అయిన శ్రీ కాళీచరణ పట్నాయక్‌కు తామ్రపత్రం, ఒక శాలువ బహూకరిస్తారు.

చలనచిత్రసమీక్షలు

డ్రయివర్ మోహన్

మోహన్ విద్యావంతుడు. చల్కపిపోషించడానికి, తమ్ముడి చదువుకోసం లక్షమ భిధాచలం అనే షావుకారి కారు డ్రయివర్‌గా చేరతాడు. ఆ షావుకారు కుమార్తె యశోదను మోహన్ లుబిపరిలోపోతి ప్రమాదంనుంచి రక్షిస్తాడు. ఆ మోహన్ తన లుంబ్రెల్లా డ్రయివరుగా చేరడంతో యశోద బాధపడుతుంది. అతడి హృదయ సౌర్యాన్నగ్రహించి హృదయమిస్తుంది. తాను భాగ్యవంతురాలనడ్డని చెబుతోతేనే, నిరుపేద యువతి అనుకొంటే వారికీకూడా మోహన్ చెబుతాడు.

మోహన్ కోసం యశోద ఆడ్డాడి, అతని సంపదను గుర్తుకుని విస్తుపోతుంది. యశోద మోహన్‌ల వివాహం జరుగుతుంది. అంతకు ముందు మోహన్‌తల్లి కనిపోయి రెండో కొడుకు జన్మనిస్తుంది. ఆ సంతోషం పెళ్ళి ఏర్పాటులు ఆపు తమ్ముడి కెలో చేస్తాడు. సంపరకోసం ఏ అనాలోచిత్యం చేయడానికయినా ఒడిగట్టే పద్మాలం మోహన్ తమ్ముణ్ణి చేరదీసి తాను అనుభవిస్తున్న సంపద అంతా అతడిదే నని నమ్మించాడు. మనాడు తమబంధాలలో నిమగ్నమైన ఆ కుర్రవాణ్ణి చంపేస్తాడు. పశ్చాత్తాపం మోహన్‌మోకు లోనవేస్తాడు.

చలనచిత్రసమీక్షలు

మోహన్‌ను పోలీసులు అరెస్టు చేస్తారు. తాను నిరపరాధిని, అపరాధి భిధాచలమేనని మోహన్ బుకాయ చేస్తాడు.

సత్యమూర్తివారి "డ్రయివర్ మోహన్" చిత్రంలో లుతిప్పల్లం లేదు. ఆధునికసమాజంలో సామ్యకోణం స్వార్థపులు ఎలాంటి అపాయాలకయినా ఒడిగడతారు. కష్టకూడుకు అమాయకులే బలిపశువులు వారు ఈ రోజుల్లో మనం చూస్తూనే ఉన్నాం. ఈ చిత్రంలో చక్కగా చిత్రించారు. కథలో ఎలాగ నిర్మాణం చాలా ఆదర్శవంతంగా వుంది. లుక్కడే దర్శకుడి, కళాకారుల ప్రతిభ వ్యక్తమవుతుంది. ఆ విధంగా ఆదిలో పాట్రిన్ పోటీలు, మధ్య మధ్యలో ముగ్ధుయిత్రాలు సామాన్యప్రేక్షకులకి బాగా నచ్చుతాయి.

మోహన్‌గా ఎంతో తమదైన పంథాలో నటించాడు. తాను [illegible] తమ్ముణ్ణి తాపి మోహన్ గ్రహం చేసిన పోలీసాయన అలాగ ప్రదర్శించారు. ఆయన నటనకు ఒక [illegible] కళ్ళలో శృంగారస్వభావాలలోనేకాదు దాటుకుత్తపైన నన్నివేశాలలో కూడా బాగా నటించింది.

ఇందులో నాగేష్‌కూడా ఉన్నాడుకాబట్టి హాస్యానికి కొదవలేదు. డాక్టర్ పాత్రను ధరించి డాక్టర్‌లప్రవర్తనపట్ల వ్యంగ్యంగా చూపించడంలో అతడిప్రతిభ రక్తికట్టింది. అతడి పూరకతనేగా పాత్రగుడిపాపుంది.

ఎం. ఎస్. విశ్వనాథం, సంగీత దర్శకులంలో [illegible], [illegible] సాధించి [illegible] చూపించినట్టుంది. అంగీకరించి [illegible] పాటలు చిత్రానికిగాను గాన్నాయి. చిత్రానికి దర్శకుడు సీలంటన్.

ఆంధ్రలో కొలమావారు నిర్మించిన ఈ చిత్రం 1968లో మద్రాసు ప్రభుత్వం ఉత్తమ చిత్రంగా(తమిళంలో) స్వీకరించింది. [illegible] ఆ [illegible] కొత్తవారి [illegible] [illegible]

సబ్ కా ఉస్తాద్

[illegible] ప్రేమ [illegible] పాత్రకి [illegible] ఆకర్షణ వుండేది. [illegible] [illegible] ఉస్తాద్ హార్మ్, పేషంకు సేకు ముక్తార్ వ్యాపారి. [illegible] ఒకడు, శ్యాం మరణించాడు. ఉస్తాద్ హార్మ్, పేషంకు సేకు ముక్తార్ పెట్టిందిపేరు ఆర్. ఎస్. ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి సబ్ కా ఉస్తాద్‌లో అందర్నీ ఆకట్టుకొన్నవారు సేక్ ముక్తార్ చివర మరణించటం జరుగుతుంది. అతనికి సపోర్ట్‌గా కుమార్ సుశీల్‌కుమార్ అన్వర్ హుసైన్ మహబూబ్ మొదలైన వారు నటించారు. రతన్‌మోహన్ ప్రొడ్యూసరు, డైరెక్టరు ఆర్. ఠాకర్ సంగీతం సహా. హెల్ప్ ఇచ్చారు. మనం మన వ్యాయాన్నాం. మారుతి పోస్టర్‌లోపాట్రు రెండు కోణాలూ సువ్వాలు ఈ చిత్రంలోపాట్రు పోషించిన శంకర్ జైకిషన్ మ్యూజిక్ డైరెక్ట్ ప్రత్యేకాకర్షణగా వుంది. శంకర్ స్టీల్ ఫీలింగ్ తప్పకుండా చూడాలి.

—కె టి కె

[illegible] తాజాచిత్రం 'ఆపిరాం [illegible]' బహూకరణ కేటగిరీ [illegible] [illegible] [illegible]

జగపతి పిక్చర్స్

అదృష్టవంతులు

నిర్మాత:వి.మధుసూదనరావు దర్శకత:వి.రాజేంద్రప్రసాద్.B.Sc.

జంధ్ర,సైజాం:లక్ష్మీఫిలింస్ నీడెడ్:శ్రీఫిలింస్ మైసూరు:కే.సి.యన్.మూవీస్ LAKSHMI





ఒక చిత్రములో కత్తరించిన పండ్లు, మరియొక చిత్రములో అసలు పండ్లు వున్నాయి. ఏవి అసలు? ఏవి నకలు

మీరు ఏది అసలైనదో చెప్పగలరా?

ఒక మంచి ఉత్పత్తికి త్వరలోనే నకలీ ఉత్పత్తి చేయబడుతుంది. ఒక్కొక్కప్పుడు నకలీ వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది.

కిర్లోస్కర్ 5 హార్స్ పవర్/ఎవి 1 డీసెల్ ఎంజిన్‌కు రంగు, ఆకారము, నైజు మరియు పై డిజైన్‌కు ఎల్లప్పుడు నకలు తయారుచేయబడుతోంది. అయితే, కిర్లోస్కర్ ఎవి 1కు నాణ్యత, విశ్వాసనీయత, మరియు సమర్థతతో పనిచేయుట, మొదలగు ప్రమాణములు కలవు. అందువలన నకలీదారులు, దానికి సరిసమానంగా ఎప్పుడూ చేయలేరు.

కిర్లోస్కర్ ఎవి 1, వ్యవసాయము మరియు పరిశ్రమ మొదలగు వివిధ ఉపయోగములకు అనువుగా వుండే 'పార్టీ-పర్పస్' డీసెల్ ఎంజిన్.

పృథక్త్వము, ఆధారనీయత, పొదుపుతనము, దీర్ఘకాలం మన్నిక మరియు నిరంతరము తృప్తికరంగా పని చేయుటలో దానికి అదే సాటిమైనది. ఇంతేగాక, అది సత్వరం ఇచ్చే, ఖచ్చితమైన ప్రమాణములు గల, కిర్లోస్కర్‌వారి, సమగ్రం తరువాత సర్వీసు సదుపాయం గలది.



Kirloskar
ఎవి1-5 హార్స్‌పవర్
డీసెల్ ఎంజిన్

అసలైన కిరోస్కర్ ఎవి 1-5 హార్స్ పవర్ ఎంజిన్ కొనండి. ఎప్పుడు దాని నకలు దానంత బాగుండదు!

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

ఉత్తరప్రదేశ్‌లో పోలింగ్

బార్నావా వద్ద పోలీసు కాల్పులు

ఇద్దరికి గాయాలు : వారణాసి సమీపంలో రెండు పార్టీల కార్యకర్తల కొట్లాట

లక్నో, ఫిబ్రవరి 6:

మీరట్, వారణాసి జిల్లాలలో మినహా ఉత్తర ప్రదేశ్‌లోని మిగిలిన ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

మీరట్ జిల్లాలోని బార్నావా పోలింగ్ కేంద్రం సమీపంలో ఆగ్రహించిన పోలీసులు రెండుసార్లు కాల్పులు జరపడంతో యిద్దరు గాయపడ్డారు. బార్నావా ప్రాంతం భారతీయ క్రాంతిదల్‌కు కంచుకోట వంటిది.

వారణాసి జిల్లాలోని చాన్‌పూర్ విధానసభ నియోజకవర్గంలో నిగూఢ పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్, సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యకర్తల మధ్య నిన్న సంఘర్షణ జరిగింది.

కొంతమంది కార్యకర్తలు గాయపడ్డట్లు తెలుస్తున్నారు. వారణాసి హిందూవిశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడు శ్రీ దామోదర్ సింగ్‌ను నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందులకు పోలీసులు అరెస్టుచేశారు. గుళ్లు నింపబడివున్న రివాల్వర్ శ్రీ సింగ్‌దగ్గర దొరికిందని పోలీసులు చెప్పారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతిత్రిపాఠితో పోటీ చేస్తున్న ఎస్.ఎస్.పి. అభ్యర్థి శ్రీ చంద్రశేఖర్‌సింగ్‌కు శ్రీ దామోదరసింగ్ ఎన్నికల ప్రతినిధిగా పని చేస్తున్నారు

పోలింగ్ కేంద్రం లోపల కాంగ్రెస్, ఎస్.ఎస్.పి. ఎన్నికల ప్రతినిధులు కొట్టుకున్నారని పోలీసులు తెలిపారు.

జిల్లా మెజిస్ట్రేటు సీనియర్ పోలీసు సూపరింటెండెంట్, ఒక పోలీసులతో వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితి అదుపులోనికి వచ్చింది.

ఈ సంఘటన మూలంగా పోలింగ్ పది నిముషాలపాటు ఆపుజేయటం జరిగింది.

పాట్ పోలింగ్ కేంద్రంవద్ద ఎస్.ఎస్.పి అభ్యర్థి చిహ్నంగల పతాకం ఒక కారుమీద ఎగురుతుండగా కొందరు ఆ పతాకాన్ని చించివేసి, కారుపై రాళ్లు విసిరారు.

ఈ సంఘటనలో ఎవరూ గాయపడలేదు. ఎస్.ఎస్.పి. అభ్యర్థి మెజిస్ట్రేట్ దగ్గరకు వెళ్లి ప్రత్యర్థి అనుయాయులు తమ పార్టీ కార్యకర్తలను బెదిరిస్తున్నారని, 200 మంది వోటర్లను వోట్లువేయకుండా అటకాయించారని ఫిర్యాదు చేశారు.

సేన్‌వర్మ పర్యవేక్షణ

బి.కె.డి. అధిపతి శ్రీ చరణ్‌సింగ్ పోటీ చేస్తున్న బాగ్‌పూర్ నియోజకవర్గంలో భారత ఎన్నికల విధానాధికారి శ్రీ సేన్‌వర్మ విస్తృతమైన ఏర్పాటులను పర్యవేక్షించారు. ధిరౌజా, సనౌల్ పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. వోటర్లు సేన్‌వర్మ జిందాబాద్ అని నినాదాలు చేశారు.

పుల్వారు పార్లమెంటరీ నియోజక వర్గంలో పోలింగ్ సాఫీగా ప్రశాంతంగా ముగిసింది. వెస్కోట్లు స్త్రీలు అధికంగావచ్చి వోటు చేశారు. ముస్లిం మహిళలు పర్దాలతో వచ్చి వోటింగ్‌లో పాల్గొన్నారు. అంధులు, వికలాంగులుకూడా ముందుకువచ్చి వోటువేశారు.

ఈ పార్లమెంటరీ నియోజక వర్గం, అందులోని అందు శాసనసభ నియోజక వర్గాలలోని వోట్లు లెక్కింపును ఫిబ్రవరి 10న ప్రారంభిస్తారు.

పంజాబ్‌లో సంఘర్షణలు

చండీఘర్, ఫిబ్రవరి 6:

పంజాబ్‌లో రేపు 9న జరిగే మధ్యంతర ఎన్నికలు జరుగుతాయి. ఈ సందర్భంగా విధి నియోజక వర్గాలలో 16 ఎన్నికల సంఘర్షణలు జరిగాయి.

అమృతసర్ నగరంలోని నవ్వరి గ్రామంలో రెండు వర్గాలవారు గారిలోనికి కాల్పులు చేశారు. అంతకు ముందు జరిగిన సంఘర్షణలో పలుగురు గాయపడ్డారు.

అజ్నాలాలో ఒక రాజకీయ పక్షం అనుయాయుల కొందరు, ఇద్దరు పోలీసులపై దాడిచేశారు.

7-2-69 నుండి ఉదయం ఆటతో ప్రారంభం!
నవరంగ్ — విజయవాడ
రోజూ 3 ఆటలు మ. 2-45, సా. 6-30, రాత్రి 10 00 లకు
8 శని, 9 ఆదివారం కూడా ఉదయం ఆటలు కలవు.



ది బైబిల్ (సినీమా స్కోప్ కలర్)

7-2-69 నుండి ఉదయం ఆటతో ప్రారంభం!
శ్రీ లీలామహల్ — విజయవాడ
8 శని, 9 ఆదివారం కూడా ఉదయం ఆటలు కలవు.



అగ్నిగూఢచారి
(సినిమా స్కోప్ కలరు)

టి. యస్. పిక్చర్స్ లిమిటెడ్,



ఫిబ్రవరి 8న ప్రధాని మద్రాసు రాక

శ్రీమతి అన్నాదురైకి స్వయంగా సంతాపం తెలిపే సూచన

మద్రాసు, ఫిబ్రవరి 6 : ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఫిబ్రవరి 8వ తేదీన తిరుపతి వెళ్లడానికి ఇక్కడకు వచ్చినప్పుడు శ్రీమతి రాణీ అన్నాదురైను కలుసుకుని శ్రీ అన్నాదురై మృతిపట్ల స్వయంగా తన సంతాపాన్ని తెలియజేస్తారని ఇక్కడ తెలియవచ్చింది.

తిరుపతి సమీపంలోని తిరుచానూరులో లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి కుమారుని వివాహానికి హాజరై అనంతరం ప్రధాని ఫిబ్రవరి 9న మద్రాసుకు తిరిగి వస్తారు. అర్ధరాత్రి రాజభవన్‌లోనుండి కుర్చ, నటి రోజున ఉదయం ఢిల్లీ బయలుదేరి వెడతారు.

చిదంబరం వద్ద ప్రమాదంలో మృతుల సంఖ్య 32కి పెరుగుదల

మద్రాసు, ఫిబ్రవరి 6 : మొన్న చిదంబరం సమీపంలోనుకొలెరూన్ వంతెనవద్ద జరిగిన ప్రమాదంలో మరణించినవారి సంఖ్య 32కి పెరిగింది.

తమిళనాడు ఆరోగ్యమంత్రి శ్రీ సౌందరపాండ్యన్ పి.టి.ఐ. విలేకరికి ఈ సమాచారం తెలియజేస్తూ, ప్రమాదంలో మరణించినవారి బంధువులకు ఒక్కొక్కరికి 200 రూపాయలు, గాయపడినవారికి ఒక్కొక్కరికి 150 రూపాయలు సాయం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయబడ్డాయి.

అన్నాడిరై ఇరులకాయం పూలేంపుల్ పాల్గొనేందుకు వెళ్తున్నవారి మద్రాసు బస్సు కొలెరూన్ వంతెనపై బస్సు ఇరుకుగా వుండటం వలన 24 మంది అక్కడికక్కడే మరణించారు. మరి 8 మంది ఆస్పత్రిలో మరణించారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad
Phone Vijayawada 5667 5226